Telangana Today
Tuesday
February 3, 2026
HYDERABAD

# National seminar on Indian Knowledge Systems organised



*Themes covered during the seminar include Indian approaches to social harmony and sustainable living, Yoga-Meditation.*

CITY BUREAU
Hyderabad

Hindi Mahavidyalaya & MC Gupta College of Business Management, Nallakunta, conducted a two-day National Seminar on 'Indian Knowledge System- An Inter-Disciplinary framework for Sustainability' at Hindi Mahavidyalaya, Auditorium here.,

**Themes**

The themes covered during the seminar included Indian approaches to social harmony and sustainable living, IKS into Modern Education Challenges & Opportunities, Ayurveda, Yoga-Meditation as a Holistic Health Sciences, Traditional Indian Knowledge in Environmental Sustainability, Integrating Traditional Indian Science with Modern Science and AI and IT digital tools to preserve and expand ancient knowledge in Indian Knowledge Systems (IKS), a press release said.

Prof V Balakista Reddy, Chairman of the Telangana Council of Higher Education (TGCHE), Prof T Mrunalini Talla, Dr D Chakrapani (retired IAS) and others addressed the gathering.

ప్రభాత
వెలుగు
గురువారం | హైదరాబాద్
05.02.2026
www.v6velugu.com

# వర్సిటీల్లో క్వాలిటీ పెరగాల్సిందే..

- వీసీల మీటింగ్‌లో విద్యా శాఖ సెక్రటరీ యోగితా రాణా, మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి




**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో యూనివర్సిటీల రూపురేఖలు మార్చేందుకు, చదువుల క్వాలిటీ పెంచేందుకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఫోకస్ పెట్టింది. దీనికి అనుగుణంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను తెరపైకి తెచ్చింది. బుధవారం హైదరాబాద్‌లో టీజీసీహెచ్ఈ ఆఫీసులో వీసీల సమావేశం జరిగింది. దీనికి కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, విద్యా శాఖ సెక్రటరీ యోగితా రాణా, కళాశాల విద్యా శాఖ సెక్రటరీ శ్రీదేవసేన తదితరులు పాల్గొని, వర్సిటీలకు దిశానిర్దేశం చేశారు. ముందుగా అన్ని యూనివర్సిటీలు తాము చేసే ప్లాన్‌ను ప్రజెంట్ చేశారు. ఈ సందర్భంగా యోగితా రాణా వంద రోజుల ప్లాన్‌పై వివరించారు. స్టూడెంట్లు ప్రపంచ స్థాయి కాంపిటీషన్‌ను తట్టుకునేలా ఉండాలని, అందుకే 'ఫ్యూచర్ రెడీ తెలంగాణ2047'లక్ష్యంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. దీని కోసం అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.కేవలం సిలబస్ పూర్తి చేయడం మాత్రమే కాదని, స్టూడెంట్లలో సబ్జెక్ట్ నాలెడ్జ్ పెరగాలని స్పష్టం చేశారు. ఈ 100 రోజుల ప్లాన్‌ను ఒక మిషన్ మోడ్‌లో అమలు చేయాలని ఆదేశించారు. పాత కాలం పద్ధతులు పక్కనబెట్టి, క్లాసుల్లో లేటెస్ట్ టెక్నాలజీ వాడాలని ఆమె సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్, హైబ్రిడ్ లెర్నింగ్ మెథడ్స్ వాడి పాఠాలు చెప్పాలని తెలిపారు. డిగ్రీ చదివే ప్రతి స్టూడెంట్ కచ్చితంగా ఇంటర్న్‌షిప్ చేసేలా 'యూనిఫైడ్ ఇంటర్న్‌షిప్ గ్రిడ్'ను ఏర్పాటు చేయాలని, దీంతో చదువు అయిపోగానే సలభంగా జాబ్ వస్తుందని వెల్లడించారు..

**అడ్మిషన్లు పెంచాలి: బాలకిష్టారెడ్డి**

వచ్చే విద్యా సంవత్సరం నాటికి వర్సిటీల్లో అడ్మిషన్లు పెంచడం, స్టూడెంట్ల డ్రాపౌట్స్ తగ్గించడం పైనే ప్రధానంగా దృష్టి పెట్టామని టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. రీసెర్చ్ కోసం 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'ఏర్పాటు చేయడంతో పాటు కార్పొరేట్ కంపెనీల సాయం తీసుకునేలా ప్లాన్ చేస్తున్నామని చెప్పారు. అన్ని యూనివర్సిటీల్లో ఒకేసారి అడ్మిషన్లు.. పరీక్షలు ఉండేలా కామన్ క్యాలెండర్ అమలు చేయాలని నిర్ణయించారు.

# ప్రపంచస్థాయిలో పోటీ పడేలా ప్రభుత్వ ప్రోత్సాహం

- విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

విశ్వవిద్యాలయాలు విద్యాపరమైన శ్రేష్టతను, ప్రపంచస్థాయి పోటీతత్వాన్ని సాధించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా తెలిపారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అధ్యక్షతన బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రైజింగ్ తెలంగాణ - 2027, వికసిత్ భారత్ - 2047 లక్ష్యాలకు అనుగుణంగా వీటిని సాధించాలని సూచించారు. కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మాట్లాడుతూ ఉమ్మడి 100 రోజుల ఫ్రేమ్ వర్క్ ను వివరించారు. ఫలితాల ఆధారిత విధానాన్ని అనుసరించాలని కోరారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఉన్నత విద్యను ఆలోచన స్థాయి నుంచి అమలు స్థాయికి తీసుకెళ్లడమే ప్రణాళిక ఉద్దేశమని తెలిపారు. సమావేశంలో ఈ కార్యాచరణ ప్రణాళికను మిషన్ మోడ్‌లో అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్-1 ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం, వైస్ చైర్మెన్-2 ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్‌తో పాటు వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఈసెట్ షెడ్యూల్ విడుదల

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

తెలంగాణ ఈసెట్ (టీజీఈసెట్ 2026)కు షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 9 నుంచి ఏప్రిల్ 18 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగనుంది. ఈసెట్ పరీక్షను రాష్ట్ర వ్యాప్తంగా మే 15న నిర్వహించనున్నారు. ఈసెట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (మ్యాథమేటిక్స్) అభ్యర్థులకు 2026-2027 విద్యా సంవత్సరంలో బీఈ, బీటెక్, బీఫార్మసీ కోర్సుల్లో నేరుగా రెండో ఏడాదిలో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది.

**డీఈఈసెట్ షెడ్యూల్ విడుదల**

డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఈసెట్ - 2026), డిప్లొమా ఇన్ ప్రి స్కూల్ ఎడ్యుకేషన్) లో ప్రవేశాల కోసం డీఈఈసెట్ షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు సెట్ చైర్‌పర్సన్ నవీన్ నికోలస్ బుధవారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. పరీక్షను మే 21, 22 తేదీల్లో నిర్వహిస్తారు. నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి చివరి వారంలో విడుదల చేయనున్నారు.

**6న పరీక్షా పే చర్చ**

ఈ నెల 6న ఉదయం 10 గంటలకు న్యూఢిల్లీ నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరీక్షా పే చర్చ (పీపీసీ) కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారమవుతుందని పాఠశాల విద్యాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆరు నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులను ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ప్రోత్సహించాలనీ, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది.

ఆంధ్రప్రభ
హైదరాబాద్
గురువారం 5 - 2 - 2026

## వర్సిటీల్లో ర్యాంకింగ్ మెరుగుదలకు

# 100 రోజుల ప్రణాళిక


- ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు, నాణ్యత, ర్యాంకింగ్‌ల మెరుగుదలకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను మిషన్ మోడ్‌లో అమలు చేయాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాల కిష్టారెడ్డి (టీజీసీహెచ్ఈ) నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు సమన్వయంతో పనిచేసి, 2026-27 విద్యా సంవత్సరానికి పూర్తి స్థాయి అకడమిక్, పరిపాలనా సన్నద్ధతను సాధించాలని టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నమోదు, విద్యార్థుల నిలకడ, విద్యా నాణ్యత, జాతీయ-అంతర్జాతీయ ర్యాంకింగ్‌ల మెరుగుదలకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రధాన లక్ష్యమన్నారు. ఉన్నత విద్యను ఆలోచన స్థాయి నుంచి అమలు స్థాయికి తీసుకువెళ్లడమే ఈ ప్రణాళిక ఉద్దేశమని స్పష్టం చేశారు.

గురువారం । 5 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# వంద రోజుల కార్యాచరణ

- ఉన్నత విద్యలో ప్రవేశాలు పెంచడంపై సర్కారు దృష్టి
- ర్యాంకుల సాధనకు ప్రతి కాలేజీ చొరవ చూపేలా చేయాలి
- వీసీలకు విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా సూచన




ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సమావేశమైన యోగితా రాణా, బాలకిష్టారెడ్డి, వీసీలు

సాక్షి, హైదరాబాద్: ఉన్నత విద్యలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు కృషి చేయాలని విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అధికారులకు సూచించారు. ఈ దిశగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను ముందుకు తెచ్చారు. ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి నేతృత్వంలో బుధవారం ఉన్నత స్థాయి అధికారుల సమావేశం జరిగింది. పలు యూనివర్సిటీల వీసీలు కూడా పాల్గొన్నారు. డిగ్రీ కోర్సుల్లో తగ్గుతున్న ప్రవేశాలు, మధ్యలో విద్యను మానేస్తున్న విద్యార్థుల పరిస్థితి, నైపుణ్యం కొరత, కోర్సుల్లో కొత్తదనం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ లోపాలను అధిగమించే దిశగా వంద రోజుల్లో బృహత్తర కార్యాచరణకు ఏ విధంగా సిద్ధమవుతారో నివేదిక ఇవ్వాలని యోగితా రాణా కోరారు. నాణ్యత ప్రమాణాలకు గీటురాయిగా చెప్పుకునే జాతీయ ర్యాంకుల సాధనకు ప్రతి కాలేజీ చొరవ చూపేలా చూడాలని వీసీలకు సూచించారు. వంద రోజుల ప్రణాళికలో సమయ పాలన, ఉన్నత విద్యలో మంచి ఫలితాల సాధనకు చర్యలు, సంస్కరణలకు పెద్ద పీట వేయాలని చెప్పారు.

## డిజిటల్ విద్యకు ప్రాధాన్యం: బాలకిష్టారెడ్డి

వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని చోట్ల డిజిటల్ విద్యకు ప్రాధాన్యమివ్వాలని, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సూచించారు. యూనివర్సిటీలు పాలన సామర్థ్యం పెంచుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేట్లు ఉపాధి అవకాశాలు పెంచుకునే దిశగా నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలని కోరారు. సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన ఈ సందర్భంగా వంద రోజుల ఫ్రేమ్‌వర్క్‌ను వివరించారు. పారిశ్రామిక భాగస్వామ్యంతో ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేయాలని, ఏఐ ఆధారిత కేరీర్ ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలో లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఉమ్మడి గ్రాడ్యుయేట్ ప్రమాణాల రూపకల్పన, పరిశోధనా సౌకర్యాల ఏర్పాటు, అధ్యాపక శిక్షణ కార్యక్రమాలు, ఏకీకృత ఇంటర్న్‌షిప్ గ్రిడ్ ఏర్పాటు, పరిశోధన మిషన్ ఏర్పాటును ఇందులో చేర్చారు. కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ఎస్కే మహమూద్, పలు వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

# వర్సిటీలకు వంద రోజుల యాక్షన్ ప్లాన్

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ వర్సిటీల్లో అకాడమిక్, రీసెర్చ్ ప్రమాణాల పెంపునకు సర్కార్ కొత్త దిశను నిర్దేశం చేసింది. అన్ని వర్సిటీలకు వంద రోజుల యాక్షన్‌ప్లాన్‌ను లక్ష్యంగా నిర్దేశించింది. బుధవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించిన వీసీల కాన్ఫరెన్స్‌లో ఈ వంద రోజుల యాక్షన్‌ప్లాన్‌పై చర్చించారు. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, సాంకేతిక, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ దోత్రే తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ ● గురువారం 5 ఫిబ్రవరి 2026

# ఎప్‌సెట్‌లో అమ్మాయిలకు ప్రత్యేక పరీక్షా కేంద్రాలు!

- రవాణా సదుపాయం ఉన్న కాలేజీలో ఎంపిక
- ప్రతీ కేంద్రంలో హెల్త్‌డెస్క్‌ల ఏర్పాటు
- ఎప్‌సెట్ కన్వీనర్ విజయకుమార్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మేలో జరిగే ఎప్‌సెట్‌కు హాజరయ్యే అమ్మాయిల కోసం ప్రత్యేకంగా పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులు భావిస్తున్నారు. అందుకోసం అనువైన కళాశాలలను పరిశీలిస్తున్నారు. ఆయా పరీక్ష కేంద్రాలకు రవాణా సదుపాయం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కచ్చితంగా బస్సులు, ఆటోలు లభ్యమయ్యే ప్రాంతాల్లోని కేంద్రాలకు కేటాయించే అభ్యర్థుల్లో 70 శాతం అమ్మాయిలు, 30 శాతం అబ్బాయిలు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పరీక్షలు రాసేందుకు ఏటా లక్ష మంది అమ్మాయిలు ఉంటుండగా, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షలు రాసే అమ్మాయిలు 30 వేలకు పైగా ఉంటున్నారు. మొత్తంగా 1.30 లక్షల మంది అభ్యర్థినులకు రవాణా సదుపాయం ఉన్న పరీక్ష కేంద్రాలను ఎంపిక చేయడం కష్టసాధ్యమే. అయినప్పటికీ వీలైనంత మందికి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని ఎప్‌సెట్ కన్వీనర్ విజయకుమార్ రెడ్డి పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో హెల్త్ డెస్క్‌లు ఏర్పాటు చేసి, అత్యవసర మందులు, బిస్కట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. అభ్యర్థులు నేరుగా హెల్త్ డెస్క్‌కు వెళ్లి అవసరమైనవి అడిగి తీసుకోవచ్చని, ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.



కె.విజయకుమార్ రెడ్డి, ఎప్‌సెట్ కన్వీనర్

## నేడు టీజీ ఈసెట్-2026 నోటిఫికేషన్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): డిప్లొమా, బీఎస్సీ (మ్యాథ్స్) అర్హత కలిగిన విద్యార్థులకు లాటరల్ ఎంట్రీ ద్వారా బీఈ, బీటెక్, బీఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఈసెట్-2026 నోటిఫికేషన్‌ను గురువారం విడుదల కానుంది. ఈ మేరకు కన్వీనర్ పి.చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 9 నుంచి మే 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ పరీక్షను ఏప్రిల్ 18న ఆన్‌లైన్ విధానంలో ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. రిజిస్ట్రేషన్ ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 500 కాగా, ఇతరులకు 900గా నిర్ణయించామన్నారు.

వార్త, హైదరాబాద్, గురువారం 5, ఫిబ్రవరి 2026

# పరిశ్రమలకు ఉన్నత విద్యారంగం అనుసంధానం

## 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు

## యూనివర్సిటీల విసిల సమావేశంలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** విద్యా వ్యవస్థను పరిశ్రమలకు అనుసంధానించేందుకు విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా 100 రోజుల కార్యచరణ ప్రణాళికను అమలు చేయాలని విశ్వవిద్యాలయాల ఉప కులపతులకు తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వీ. బాలకిష్టారెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర ఉన్నత విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ప్రవేశాలు, నిలకడ, నాణ్యత, ర్యాంకింగ్ మెరుగుదలకు 100 రోజుల కార్యచరణ ప్రణాళిక అవసరం ఎంతో ఉందన్నారు. ఈ మేరకు యూనివర్సిటీల వీసీల సమావేశాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశ్రమలకు అనుసంధానంగా ఉన్నత విద్యను మార్చేందుకు ఉమ్మడి గ్రాడ్యుయేట్ ప్రమాణాల రూపకల్పన, ఉమ్మడి పరిశోధనా సౌకర్యాల ఏర్పాటు, అధ్యాపక శిక్షణా కార్యక్రమాల ప్రారంభం, ఏకీకృత ఇంటర్న్‌షిప్ గ్రిడ్ ఏర్పాటు, ప్రాధాన్యత ఉన్న మిషన్‌ల నిర్వహణ తదితర అంశాలు ఎంతో కీలమన్నారు. ఈ నేపథ్యంలో 100 రోజుల కార్యచరణను యజ్ఞంలా అమలు చేయాలని, ఇందుకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించుకోవాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమలు, పూర్వ విద్యార్థఉల స్మపళనాలతో కూడిన సంబంధాన్ని నిర్మించాలని సమావేశంలో నిర్ణయించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత విధులను అకడమిక్ రెస్పాన్సిబిలిటీ (ఏఎస్ఆర్) కోసం ఖర్చుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ, కాకతీయ, తెలంగాణ, మహాత్మాగాంధీ, శాతవావహన, వీరనారి చాకలి ఐలమ్మ, జేఎన్‌టీయూ, ఆర్‌జీయూకేటీ విశ్వ విద్యాలయాల వీసీలు పాల్గొన్నారు.




# TGCHE rolls out 100-day action plan for state universities

## Focus on enrolment, quality education and global rankings

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education has convened a high-level meeting with Vice-Chancellors to deliberate on an ambitious 100-Day Action Plan. This strategic initiative is designed to bolster student enrolment, retention, and educational quality while improving the global rankings of state universities. TGCHE Chairman Balakista Reddy underscored the urgency of coordinated action to ensure academic and regulatory preparedness for the 2026–27 Academic Year.

He emphasised that the mission seeks to institutionalise strategic planning, reinforce quality assurance, and foster innovation with tangible societal impact. Under the theme of "from intent to implementation," the Chairman urged university leaders to exercise strong academic monitoring and translate governance reforms into measurable outcomes, particularly in research output and graduate employability.

Secretary to Government for Education, Yogita Rana, highlighted the necessity of result-oriented reforms during her opening remarks. She reiterated the commitment of the government to support institutions in achieving global competitiveness, aligning with the broader Rising Telangana 2047 roadmap.

Commissioner for Collegiate and Technical Education, Sri Devasena, presented a common framework to ensure administrative and regulatory readiness across all institutions.

She advocated for a unified, outcome-driven approach to streamline internal processes before the new academic session begins. During the session, Vice-Chancellors presented institutional plans detailing baseline status, proposed reforms, and expected outcomes. Key recommendations included the alignment of curricula with defined learning outcomes and the adoption of AI-enabled teaching tools. Faculty members are encouraged to enhance their capacity through MOOCs and hybrid training modules.

Furthermore, the council suggested that universities join shared laboratory networks and undertake mission-mode research to strengthen industry collaboration through internships. Placement Cells are advised to transition into Career Excellence Centres, leveraging digital tools to enhance global employment opportunities. Governance reforms will feature prominently, focusing on 360-degree performance dashboards and data-driven decision-making.

The meeting affirmed a collective resolve to implement the plan in mission mode, with Corporate Social Responsibility initiatives being channelled into Academic Social Responsibility to support student and community stakeholders effectively.

This collaborative framework ensures that the state's higher education system remains future-ready and capable of driving long-term economic and social growth for the people of Telangana. By strictly adhering to these timelines, the universities aim to transform the state into a premier global education destination. This systematic approach will ensure that every milestone is met with precision and accountability, ultimately benefiting the entire student community and the future of higher education in the region.

ఆంధ్రప్రభ

హైదరాబాద్

శనివారం 7 - 2 - 2026

# టీజీ ఐసెట్-2026 నోటిఫికేషన్ విడుదల

**• 12 నుంచి దరఖాస్తుల స్వీకరణ • మే 13,14 తేదీల్లో ప్రవేశ పరీక్ష**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో**: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఐసెట్ 2026-27 నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రవేశ పరీక్ష(టీజీ ఐసెట్ -2026) వివరాలను మహాత్మ గాంధీ వర్సిటీ ఉపకులపతి, ప్రవేశ పరీక్షచైర్మన్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ అల్వాల రవి శుక్రవారం ప్రకటించారు. కార్యక్రమంలో టీజీ ఐసెట్ కో కన్వీనర్ డాక్టర్ మిర్యాల రమేష్, జక్క సురేష్ రెడ్డి, ఆచార్య సరిత, ఆచార్య శ్రీలక్ష్మి, సబీనా హెరాల్డ్, అనురాధ, లక్ష్మీ ప్రభ, ప్రవళిక, మారం వెంకటరమణారెడ్డి, శ్వేత, జ్యోతి, స్వప్న, రమేష్ నాయక్ పాల్గొన్నారు.ఈ నెల 12 నుంచి మార్చి 16 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. జనరల్ అభ్యర్థులు రూ.750, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.550 ఫీ ఏ చెల్లించాలి. ఈ గడువు దాటితే ఆలస్య రుసుము వసూలు చేస్తారు. పరీక్షలు మే 13, 14న నిర్వహిస్తారు. మొదటి రోజు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు ఫస్ట్ సెషన్, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటలకు వరకు సెకండ్ సెషన్ ఎగ్జామ్స్ ఉంటాయి. అలాగే రెండో రోజు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30వకు మూడో సెషన్ పరీక్షఉంటుంది. అదే నెల 29న ప్రిలిమినరీ కీ విడుదల చేస్తారు. దీనిపై అభ్యంతరాలను మే 30 నుంచి జూన్ 5 వరకు స్వీకరిస్తారు. తుది కీ, ఫలితాలను జూన్ 19న రిలీజ్ చేస్తారు.



నల్లగొండ ఎంజీయూలో టీజీ ఐసెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్, కో కన్వీనర్లు

# టీజీ ఐసెట్ నోటిఫికేషన్ విడుదల

- **ఈ నెల 12 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం**
- **నల్లగొండ ఎంజీయూలో నోటిఫికేషన్ విడుదల చేసిన వీసీ హుస్సేన్, రిజిస్ట్రార్, కన్వీనర్ అల్వాల రవి**

రామగిరి, ఫిబ్రవరి 6: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే 'టీజీ ఐసెట్'- 2026 నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఈ పర్యాయం సెట్ నిర్వహణ నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ (ఎంజీయూ)కు అప్పగించడంతో శుక్రవారం వర్సిటీలోని వీసీ చాంబర్‌లో ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్, ఐసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ అల్వాల రవి నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. అధికారిక వెబ్ సైట్ icet.tgche.ac.inలో పూర్తి సమాచారం అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.. అన్ రిజర్వ్‌డ్ క్యాటగిరీ అభ్యర్థులు దరఖాస్తు రుసుం రూ.750, రిజర్వ్‌డ్ క్యాటగిరీ అభ్యర్థులు రూ.550 చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసెట్ కో కన్వీనర్లు మిర్యాల రమేశ్‌కుమార్, సురేశ్‌రెడ్డి, యూనివర్సిటీ ఎంబీఏ విభాగం ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీలక్ష్మి, సరిత, లక్ష్మిప్రభ, ప్రవళిక, మారం వెంకట రమణారెడ్డి, సబీనా హెరాల్డ్, శ్వేత, పీహెచ్‌డీ స్కాలర్ రమేశ్ నాయక్ పాల్గొన్నారు.

### టీజీ ఐసెట్ - 2026 ముఖ్యమైన తేదీలు

- టీజీ ఐసెట్ రిజిస్ట్రేషన్ ఈ నెల12 నుంచి మార్చి 16 వరకు
- ఆలస్య రుసుము రూ. 250తో మార్చి 30, రూ.500తో ఏప్రిల్ 7, రూ.5 వేలతో మే1, రూ.10 వేలతో మే 3లోగా దరఖాస్తులు సమర్పించవచ్చు
- దరఖాస్తుల సవరణకు ఏప్రిల్ 18 నుంచి 24 వరకు అవకాశం
- మే 4 నుంచి ఐసెట్ హాల్ టికెట్లడౌన్ లోడ్
- పరీక్షలు నిర్వహించే తేదీలు మే 13,14
- పరీక్షల ప్రాథమిక కీ మే 29 కీపై అభ్యంతరాల స్వీకరణ మే 30 నుంచి జూన 5వరకు
- జూన్ 19న ఫైనల్ కీ, ఫలితాలు విడుదల

నవతెలంగాణ
శనివారం 7 ఫిబ్రవరి 2026



# టీజీ ఐసెట్ నోటిఫికేషన్ విడుదల

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి ఉద్దేశించిన టీజీఐసెట్ నోటిఫికేషన్ విడుదలైంది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఐసెట్ నోటిఫికేషన్‌ను శుక్రవారం టీజీఐసెట్ చైర్మెన్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ అలువల రవి శుక్రవారం షెడ్యూల్‌ను ప్రకటించారు. ఫిబ్రవరి 12 నుంచి మార్చి 16 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 13, 14 తేదీల్లో ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహిస్తారు. ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.550 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.750గా నిర్ణయించారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, ఆదివారం 8 ఫిబ్రవరి 2026

## లా కోర్సుల్లో 75% హాజరు ఉండాల్సిందే: బాలకిష్టారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): లా కోర్సుల్లో 75% హాజరు నిబంధన ఉండాల్సిందేనని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ హాజరు నుంచి మినహాయింపు ఇస్తే విద్యార్థులకే తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్లాసులకు రాకపోతే భవిష్యత్తులో న్యాయవాదులుగా ఎలా రాణిస్తారని ప్రశ్నించారు. న్యాయ విద్యలో హాజరు నిబంధనలపై శనివారం జాతీయస్థాయిలో మేధోమధనం జరిగింది. 'స్టూడెంట్ అటెండెన్స్ పాలసీ సవాళ్లు-పరిష్కారాలు' అంశంపై జాతీయ స్థాయిలో వెబినార్ నిర్వహించారు. ఈ వెబ్‌నార్‌కు బాలకిష్టారెడ్డి హాజరై మాట్లాడారు.



## నేడు లాసెట్ నోటిఫికేషన్!

హైదరాబాద్, ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ) : మూడేండ్లు, ఐదేండ్ల ఎల్ఎల్‌బీతోపాటు ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే లాసెట్, పీజీ లాసెట్ నోటిఫికేషన్ ఆదివారం విడుదల కానుండగా, దరఖాస్తుల స్వీకరణ 10 నుంచి మొదలుకానున్నది. లాసెట్‌కు ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులు రూ.600, ఇతర క్యాటగిరీలవారు రూ.900 ఫీజు చెల్లించాల్సి ఉండగా, పీజీ లాసెట్‌కు ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులు రూ.900, మిగతావారు రూ.1,100 చెల్లించాల్సి ఉంటుందని కన్వీనర్ ప్రొఫెసర్ బీ విజయలక్ష్మి తెలిపారు. పూర్తి వివరాల కోసం https://lawcet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

వార్త, హైదరాబాద్, ఆదివారం 8, ఫిబ్రవరి 2026

# అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో కొత్త కోర్సు

## టిసిఎస్ అయాన్ సహకారంతో ప్రత్యేక కోర్సు ప్రారంభం

### వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో కొనసాగుతున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కొత్త కోర్సును ప్రారంభించనున్నారు. డిగ్రీ పూర్తయిన వెంటనే ఉద్యోగం సంపాదించే విద్యార్థి కలను సాకారం చేస్తూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్ అయాన్)తో కలిసి జాబ్ అచీవర్- బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇది విద్యార్థులకు బంగారు బాట వేయనుందని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి తెలిపారు. ఈ ప్రోగ్రాంలో అడ్మిషన్స్ జరుగుతున్నాయని, ఇప్పటికే మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఇందులో చేరడానికి మార్చి 15 చివరి తేదీ తుది గడువుగా పేర్కొన్నారు.

శనివారం క్యాంపస్‌లో టిసిఎస్ ప్రోగ్రాం డైరెక్టర్ లీనా టిప్పే, ప్రతినిధి నరేందర్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ రాబిండ్రనాథ్ సోలమన్, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ పి. వేణుగోపాల్‌రెడ్డితో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఐటీ, సాఫ్ట్‌వేర్, కార్పొరేట్ రంగాల్లో స్థిరపడాలనుకునే విద్యార్థులకు ఇది గొప్ప వరమని విసి తెలిపారు. ఈ ప్రోగ్రామ్ కేవలం శిక్షణకే పరిమితం కాకుండా, టిసిఎస్‌తో అనుసంధానమై ఉన్న 3,000 పైగా కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా శిక్షణను ఇస్తుందని వెల్లడించారు. బిజినెస్ ఆపరేషన్స్, కస్టమర్ సపోర్ట్, సేల్స్, అడ్మిన్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ వంటి విభిన్న రంగాల్లో విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దడమే ఈ కోర్సు ప్రధాన లక్ష్యమన్నారు. జాబ్ అచీవర్ బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లో చేరిన విద్యార్థులకు .. ఎం.ఎస్.ఆఫీస్, సిఆర్ఎం టూల్స్, ప్రాసెస్ మేనేజ్‌మెంట్, ఇంటర్వ్యూ స్కిల్స్ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు.

ప్రత్యేక ఎల్.ఎం.ఎస్. ప్లాట్‌ఫార్మ్‌పై రూపొందించిన మాడ్యుల్స్ ద్వారా విద్యార్థులు సొంతంగా ఆన్‌లైన్‌లో ప్రాక్టీసు చేస్తూ సులభంగా ఈ ప్రత్యేక కోర్సు నేర్చుకోవచ్చని తెలిపారు. సందేహాల నివృత్తి కోసం నిపుణులతో లైవ్ చాట్ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు.

కేవలం థియరీ మాత్రమే కాకుండా, నేరుగా పరిశ్రమలకు సంబంధించిన ప్రాజెక్టులలో పని చేసే అవకాశం కూడా విద్యార్థులకు లభిస్తుందని విసి తెలిపారు.

కోర్సు పూర్తయిన తర్వాత లభించే టిసిఎస్ అయాన్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సర్టిఫికేట్, వేలాది కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలకు బాటలు వేస్తుందన్నారు. విశ్వవిద్యాలయంలో బి.ఎ, బి.కామ్, బి.ఎస్సీ చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులందరూ ఈ ప్రోగ్రామ్‌లో చేరడానికి అర్హులని విసి చక్రపాణి తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విసి ఆచార్య ఘంటా చక్రపాణి, టిసిఎస్ ప్రతినిధులు, ఆచార్యులు.

# నేడు లాసెట్, పిజి లాసెట్-2026 నోటిఫికేషన్ జారీ

## 10 నుంచి దరఖాస్తుల స్వీకరణ

### మే 18న పరీక్ష, జూన్ 5న ఫలితాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు లా కాలేజీల్లో 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే లాసెట్-2026కి సంబంధించిన నోటిఫికేషన్ నేడు(ఆదివారం) వెలువడనుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 10 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఎల్ఎల్ఎంలో చేరడానికి నిర్వహించే పీజీ లాసెట్-2026 దరఖాస్తులను కూడా ఈ నెల 10 నుంచే ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. నేడు నోటిఫికేషన్‌ను జారీ చేయనుండగా.. ఈ నెల 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. మే 13 దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు. మే 3 నుంచి 8 వరకు దరఖాస్తుల్లో ఉన్న తప్పులను సరిచేసుకోవడానికి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మే 12 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 18న ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు, తిరిగి 12.30 గంటల నుంచి 2 గంటల వరకు 3 సంవత్సరాల లా కోర్సుల్లో చేరడానికి పరీక్షను నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు 5 సంవత్సరాల లా కోర్సుతోపాటు, ఎల్ఎల్ఎంలో చేరడానికి పరీక్షను నిర్వహిస్తారు.

మే 23న ప్రాథమిక కీని విడుదల చేసానతరు. మే 25 వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. జూన్ 5న ఫలితలను వెల్లడించనున్నట్టు లాసెట్, పీజీ లాసెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లా సెట్‌కి దరఖాస్తు ఫీజును రూ. 900గా నిర్ణయించగా, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 600గా నిర్ణయించారు. ఇక పీజీ లాసెట్ ఫీజును రూ 1100గా నిర్ణయించగా.. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 900గా నిర్ణయించారు.

వార్త, హైదరాబాద్, ఆదివారం 8, ఫిబ్రవరి 2026

# జెఎన్‌టియులో 82,547 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు

**15 విభాగాల నుండి 87 డాక్టోరల్ డిగ్రీలు, 71 బంగారు పతకాలు**

## ఘనంగా 14వ స్నాతకోత్సవం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7. ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్ టియు) 14వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. కూకట్‌పల్లిలోని యూనివర్సిటీ ఆడిటోరియంలో స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. 82,547 మంది విద్యార్థులకు యుజి, పిజి, పిహెచ్‌డి డిగ్రీలను ప్రదానం చేశారు, వాటిలో 15 విభాగాల నుండి 87 డాక్టోరల్ డిగ్రీలు, 71 బంగారు పతకాలు ఉన్నాయి. యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ టి కిషన్ కుమార్‌రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. స్నాతకోత్సవంలో అరబిందో ఫార్మా లిమిటెడ్, హైదరాబాద్, హోల్‌టైమ్ డైరెక్టర్ మెట్టు మదన్‌మోహన్‌రెడ్డికి గౌరవ డాక్టరేట్ (ఆనరిస్ కాసా) ప్రదానం చేశారు. ఆయన ఆదర్శప్రాయమైన నాయకత్వం, విశిష్ట వృత్తిపరమైన విజయాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు నిరంతర కృషికి గుర్తింపుగా గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. వీసీ విశ్వవిద్యాలయ నివేదికను సమర్పించారు. తన ప్రసంగంలో మొత్తం 82,547 మంది విద్యార్థులలో 72,210 అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు, 9,373 పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు, 729 డాక్టర్ ఆఫ్ ఫార్మసీ డిగ్రీలను ప్రదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 82,547 మంది విద్యార్థులలో 26,501 మంది విద్యార్థులు డిస్టింక్షన్ సాధించారు. వారిలో 68 శాతం మంది మహిళా విద్యా ర్థులున్నారు. బంగారు పతకం పొందిన 71 మందిలో 59 మంది మహిళా విద్యార్థులున్నారు. 65,274 మంది విద్యార్థులు బి.టెక్. విభాగాలకు చెందినవారు. జేఎన్ టియుహెచ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్‌లలో ఉద్భవిస్తున్న డిమాండ్‌లకు అనుగుణంగా ఆర్25 కరికులంను అమలు చేసిందని, తెలంగాణలో ఉన్నత విద్యను మార్చడం విజన్- 2047కు మద్దతు ఇస్తుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్, హెల్త్‌కేర్, అర్బన్ మొబిలిటీలో 23 డీప్‌టెక్ స్టార్టప్‌ల ఇంక్యుబేషన్ గురించి మాట్లాడారు. మైటీ, యుజిసి, ఏఐసిటిఈ, డిఎస్‌టి, సిఎస్ఐఆర్ నిధులు సమకూర్చిన రూ. 10.65 కోట్ల విలువైన పరిశోధన ప్రాజెక్టులు అమలు చేయబడుతున్నాయని తెలిపారు. చాలా కాలం తర్వాత 214 మంది పిహెచ్‌డి స్కాలర్‌లకు ప్రవేశం లభించిందని, ఎనిమిది కొత్త పరిశోధన కేంద్రాలు స్థాపించబడ్డాయని వీసీ పేర్కొన్నారు. జర్మనీ, స్వీడన్, జపాన్‌తోపాటు ఇండియాలోని సంస్థలతో 29 అవగాహన ఒప్పందాలు (8 అంతర్జాతీయ, 21 జాతీయ) కుదుర్చుకున్నట్లు తెలిపారు. దాంతోపాటు బ్లెకింగే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్వీడన్‌తో 20 సంవత్సరాల సహకారాన్ని కొనసాగించడం గురించి వీసీ కిషన్ కుమార్ రెడ్డి వివరించారు. యూనివర్సిటీ పరిధిలో 97 అనుబంధ కళాశాలలకు స్వయంప్రతిపత్తి హోదా మంజూరు చేయబడిందన్నారు. 103 కళాశాలలు న్యాక్ గుర్తింపును సాధించాయని, 64 ఎన్‌బిఏ గుర్తింపును పొందాయని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, అధునాతన ప్రయోగశాలలు, అత్యాధునిక సౌకర్యాలను సృష్టించడానికి కొనసాగుతున్న ప్రాజెక్టులలో అదనంగా రూ. 10.39 కోట్లతోపాటు రూ. 86.48 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయని వీసీ తెలిపారు.



శనివారం జరిగిన స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న మెట్టు మదన్‌మోహన్‌రెడ్డి

ఆదివారం । 8 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com

## విద్యార్థులకు బంగారుబాట

# అంబేడ్కర్ వర్సిటీ

- టాటా కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో 'జాబ్ అచీవర్ బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రాం'



**పోస్టర్‌ను విడుదల చేసిన వీసీ ఘంటా చక్రపాణి, టీసీఎస్ ప్రోగ్రాం డైరెక్టర్ లీనా టిప్రే తదితరులు**

బంజారాహిల్స్ (హైదరాబాద్): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్ అయాన్)తో కలిసి వినూత్నమైన 'జాబ్ అచీవర్-బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్' ప్రోగ్రాంను ప్రారంభించింది. ఇది విద్యార్థులకు బంగారు బాట వేయనున్నదని వైస్ చాన్స్‌లర్ ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాంలో అడ్మిషన్స్ జరుగుతున్నాయని, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఇప్పటికే మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మార్చి 15 చివరి తేదీగా పేర్కొన్నారు. ప్రొఫెసర్ చక్రపాణి శనివారం క్యాంపస్‌లో టీసీఎస్ ప్రోగ్రాం డైరెక్టర్ లీనా టిప్రే, ప్రతినిధి నరేందర్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి, ఓఎస్‌డీ రబీంద్రనాథ్ సోలమన్, ప్లేస్‌మెంట్ అధికారి వేణుగోపాల్‌రెడ్డిలతో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఐటీ, సాఫ్ట్‌వేర్, కార్పొరేట్ రంగాల్లో స్థిరపడాలనుకునే విద్యార్థులకు ఇది గొప్పవరమని ఆయన అభివర్ణించారు. ఈ ప్రోగ్రాం కేవలం శిక్షణకే పరిమితం కాకుండా టీసీఎస్‌తో అనుసంధానమై ఉన్న 3,000లకు పైగా కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా శిక్షణను ఇస్తుందని వెల్లడించారు. ఈ ప్రోగ్రాంలో చేరిన విద్యార్థులకు ఎంఎస్ ఆఫీస్, సీఆర్ఎం టూల్స్, ప్రాసెస్ మేనేజ్‌మెంట్, ఇంటర్వ్యూ స్కిల్స్ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఉంటుంది. వివరాలకు 040 2368 0555, టోల్ ఫ్రీ నంబర్ 180059 90101లో సంప్రదించాలన్నారు.

## మే 18న టీజీ లాసెట్-2026



ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఉస్మానియా యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న టీజీ లాసెట్, పీజీ లాసెట్-2026 షెడ్యూల్‌ను శనివారం విడుదల చేశారు. మే నెల 18న ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు జరిగే ప్రవేశ పరీక్షలకు ఈ నెల 10 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని లాసెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ విజయలక్ష్మి తెలిపారు. డిగ్రీ అర్హత గల అభ్యర్థులు 2026-27 విద్యా సంవత్సరానికి ఎల్ఎల్‌బీ (3, 5 సంవత్సరాలు), ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన అభ్యర్థులు ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చన్నారు. పూర్తి వివరాలకు https://lawcet.tgche.ac.in అనే వెబ్‌సైట్ చూడవచ్చు.



"జాబ్ అచీవర్- బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్" ప్రోగ్రామ్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న అంబేడ్కర్ వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి, టీసీఎస్ ప్రోగ్రామ్ డైరెక్టర్ లీనా టిప్రే

# డిగ్రీ పట్టాతోపాటు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగం

## టీసీఎస్ ఐఓఎన్‌తో కలిసి అంబేడ్కర్ వర్సిటీ కొత్త కోర్సు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : డిగ్రీ పూర్తయిన వెంటనే ఉద్యోగం సంపాదించడం ప్రతి విద్యార్థి కల, దానిని సాకారం చేస్తూ డా.బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్ ఐఓఎన్)తో కలిసి వినూత్నమైన "జాబ్ అచీవర్- బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్" ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇది విద్యార్థులకు బంగారు బాట వేయనుందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అన్నారు. ఈ ప్రోగ్రాంలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఇప్పటికే మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మార్చి 15 చివరి తేదీ అని తెలిపారు. క్యాంపస్‌లో శనివారం ఘంటా చక్రపాణి.. టీసీఎస్ ప్రోగ్రాం డైరెక్టర్ లీనా టిప్రే, ప్రతినిధి నరేందర్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎల్వీకే రెడ్డి, ఓఎస్డీ రబీంద్రనాథ్ సోలమన్, ప్లేస్‌మెంట్ అధికారి డా.పి.వేణుగోపాల్ రెడ్డితో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం టీసీఎస్‌తో అనుసంధానమై ఉన్న 3 వేలకు పైగా కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా శిక్షణను ఇస్తుందని వీసీ వెల్లడించారు. మరింత సమాచారం కోసం వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బ్రౌయూ.ఏసీ.ఇన్, 040-23680555, టోల్ ఫ్రీ -నంబరు 1800-599-0101లో సంప్రదించాలని తెలిపారు.

# రూ.8,500 కోట్ల ఫీజు బకాయిలివ్వాలి

## లేదంటే మంత్రుల ఇళ్లను ముట్టడిస్తాం: ఆర్.కృష్ణయ్య

చంపాపేట, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): 'రాష్ట్రంలోని 14 లక్షల మంది కళాశాలల విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు రూ.8500 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. లేనిపక్షంలో మునిసిపల్ ఎన్నికల అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు బయట తిరగకుండా అడ్డుకుంటాం. వారి ఇళ్లను ముట్టడిస్తాం" అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. శనివారం చంపాపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. దీనికి హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఫీజు బాకాయిల విడుదలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.

# విలువలతో ఉన్నతంగా ఎదగండి

ఈనాడు, హైదరాబాద్: నిరంతర అభ్యసనం, ఉత్సాహం, విలువలతో ఇంజినీరింగ్ పూర్తిచేసుకున్న విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని అరబిందో ఫార్మా లిమిటెడ్ శాశ్వత సంచాలకులు డాక్టర్ మెట్టు మదన్‌మోహన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో శనివారం జరిగిన 14వ స్నాతకోత్సవంలో ఆయన గౌరవ డాక్టరేట్‌ను స్వీకరించారు. అనంతరం స్నాతకోపన్యాసం చేశారు. ఇంజినీరింగ్, ఫార్మా రంగాల్లో కృత్రిమమేధ సహకారంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచామని తెలిపారు. బయోలాజిక్స్, బయోసిమిలర్స్, టీకాల తయారీలో విశ్వవ్యాప్తంగా ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నామని గుర్తుచేశారు. 14వ స్నాతకోత్సంలో 82,547 మందికి డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ డిగ్రీలు ప్రదానం చేశామని జేఎన్‌టీయూ ఉపకులపతి ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్‌రెడ్డి ప్రకటించారు. అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బంగారు పతకాలకు బహూకరించారు.




వీసీ కిషన్‌కుమార్ రెడ్డి నుంచి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న డాక్టర్ మెట్టు మదన్‌మోహన్‌రెడ్డి.

**సైబర్ భద్రత కేంద్రంగా..** రాష్ట్రంలోని తొలి సాంకేతిక వర్సిటీగా పేరొందిన జేఎన్‌టీయూను సైబర్ భద్రత ఎక్సలెన్స్ కేంద్రంగా రూపొందించామని వీసీ తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కేవీ రావు, రెక్టార్ విజయ్ కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్నాతకోత్సవానికి హాజరు కాలేదని వర్సిటీ అధికారులు తెలిపారు.

## క్యాన్సర్‌ను జయించి.. పీహెచ్‌డీ పూర్తిచేసి



కూకట్‌పల్లి: పీహెచ్‌డీ చేయాలన్న పట్టుదల ఆమెను క్యాన్సర్ సైతం జయించేలా చేసింది. వరంగల్ ఖాజీపేట సిద్ధార్థనగర్‌కు చెందిన **ఆర్.నిర్మలాదేవి** 30 ఏళ్లుగా స్థానికంగా కిట్స్ కళాశాలలో ఈసీఐ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. పీహెచ్‌డీ చేయాలన్న ఆలోచన ఉండేది. కాగా 2009లో జేఎన్‌టీయూలో పీహెచ్‌డీలో ప్రవేశం పొందారు. ఈసీఈలో 'వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ సిగ్నల్ ప్రాసెసింగ్' అంశంపై పరిశోధన చేశారు. 2024 ఆగస్టులో బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడ్డారు. క్యాన్సర్ శస్త్రచికిత్స పూర్తిచేసుకొని ఆ మహమ్మారిని జయించి పీహెచ్‌డీ పూర్తిచేశారు. వారం ముందు ఇంట్లో కిందపడ్డారు. నడవలేని స్థితిలో ఉన్నప్పటికీ..చక్రాల కుర్చీలో వచ్చి శనివారం పట్టా తీసుకున్నారు.

# టీసీఎస్‌తో కలిసి అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ 'ప్రోగ్రాం'

## డిగ్రీ పట్టాతోపాటు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు దక్కేలా ప్రత్యేక శిక్షణ

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్క ఓపెన్ యూనివర్సిటీ... ఐటీ దిగ్గజం టాటా కన్సల్టె సర్వీసెస్‌తో కలిసి 'జాబ్ అచీవర్- బిజినెస్ అపరేష ఎగ్జిక్యూటివ్' ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ ప్రోగ్ర మ్‌లో చేరడానికి మార్చి 15 చివరి తేదీ అని వర్సి వీసీ ఘంటా చక్రపాణి తెలిపారు. ప్రోగ్రామ్‌లో చేరి వారికి ఎంఎస్ ఆఫీస్, సీఆర్‌ఎం టూల్స్, ప్రాసెస్ మే జ్‌మెంట్, ఇంటర్వ్యూ స్కిల్స్ వంటి అంశాల్లో ప్రత్యే శిక్షణ ఉంటుందని, టీసీఎస్‌తో అనుసంధానమై ఉన్న మూడు వేలకు పైగా కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగావ కాశాలు దక్కుతాయని వెల్లడించారు. శనివారం ఆయన వర్సిటీ ప్రాంగణంలో టీసీఎస్ ప్రోగ్రాం డైరె క్టర్ లీనాటిప్రే, రిజిస్ట్రార్ డా.ఎల్వీకేరెడ్డి, ఇతర అధికా రులతో కలిసి సంబంధిత గోడపత్రికను ఆవిష్కరిం చారు. తమ వర్సిటీలో బీఏ, బీకామ్, బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులంతా ఈ ప్రోగ్రా మ్‌లో చేరడానికి అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 040-23680555 లేదా టోల్ ఫ్రీ నంబరు 1800-599-0101లో సంప్రదించాలని సూచించారు.

## ఇక విద్యార్థుల ఖాతాల్లోనే

# బోధన ఫీజులు

- తొలుత ఎస్సీ విద్యార్థులకు చెల్లించేందుకు ఏర్పాట్లు
- వచ్చే ఏడాదికి అన్ని సంక్షేమ శాఖలకూ వర్తింపు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో బోధన ఫీజుల చెల్లింపులో కొత్త సంస్కరణ అమలు కానుంది. 2008లో ఈ పథకం ప్రారంభమయ్యాక.. ఉపకార వేతనాలు, బోధన ఫీజులను విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. తొలుత ఎస్సీ విద్యార్థుల కోసం నిధులు విడుదల చేసింది. కేంద్రం తన వాటా విడుదల చేయగానే దాదాపు 1.2 లక్షల మంది ఖాతాల్లో ఫీజులు జమ కానున్నాయి. ఇదేతరహాలో ఎస్టీ సహా సంక్షేమ విద్యార్థులందరికీ నేరుగా ఫీజులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.



● రాష్ట్రంలో బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం ఏటా 12.5 లక్షల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేస్తున్నారు. ఏటా డిమాండ్ రూ.2,400-2,600 కోట్ల వరకు ఉంటోంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్రం కొంత వాటాను భరిస్తున్నా.. బీసీ, మైనార్టీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే నిధులు సమకూర్చుతోంది.

● ఫీజుల మొత్తాలను ప్రభుత్వం ఇప్పటివరకు కళాశాలల బ్యాంకు ఖాతాల్లోనే జమచేస్తూ వచ్చింది. నేరుగా విద్యార్థుల ఖాతాల్లోనే సొమ్ము జమ చేయాలని కేంద్రం 2022లోనే సూచించినా... గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వం.. ఈ సంస్కరణను 2024-25 ఏడాది నుంచి అమలు చేసేందుకు అంగీకరించింది.

● 2024-25లో ఎస్సీ విద్యార్థుల బోధన ఫీజులు, ఉపకార వేతనాల కోసం 1.82 లక్షల మంది దరఖాస్తు చేయగా..1.2 లక్షల అర్జీలు పరిష్కారమయ్యాయి. రాష్ట్రం తన వాటాగా రూ.200 కోట్లు జమ చేసింది. కేంద్రం వాటా కింద రూ.300 కోట్లు ఇచ్చేందుకు ప్రతిపాదనలు పూర్తిచేసింది. ఈ నిధులు రాగానే విద్యార్థుల ఖాతాల్లో ఫీజులు జమవుతాయి.

● ఈ విధానాన్ని 2025-26 నుంచి ఎస్టీ విద్యార్థులకూ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. వారికి వచ్చే ఏడాదిలో ఫీజులు జమవుతాయని గిరిజన సంక్షేమశాఖ వర్గాలు వెల్లడించాయి.

# ప్రవేశ పరీక్షలకు 'టెస్ట్ జోన్'గా సిద్దిపేట

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం (2026-27)లో వివిధ ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్షలకు కొత్తగా సిద్ధిపేటను టెస్ట్ జోన్/రీజినల్ సెంటర్‌గా అందుబాటులోకి తెచ్చారు. ఇప్పటికే అక్కడ ఎప్‌సెట్, లాసెట్‌కు పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. ఐసెట్, ఈసెట్‌లకు లేవు. అందుకే సిద్ధిపేటను టెస్ట్ జోన్‌గా చేయడంతో పాటు.. ఆ పరిధిలో సిద్ధిపేట, గజ్వేల్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి తెలిపారు. లాసెట్‌కు కొత్తగా గజ్వేల్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

### అప్రెంటిస్‌షిప్ కోర్సులకు

# ఈసారి పెద్దపీట

- 2026-27లో 70 డిగ్రీ కళాశాలల్లో ప్రవేశపెట్టాలని నిర్ణయం



ఈనాడు, హైదరాబాద్: డిగ్రీలో చేరితే ఏం కొలువులు వస్తాయి? అని ప్రశ్నించే పరిస్థితులున్నా ఇప్పటికీ రాష్ట్రంలో దాదాపు 2 లక్షల మంది డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్నారు. కేవలం వృత్తి విద్యా కోర్సులు చదివినవారికే కాకుండా డిగ్రీలో చేరినవారికి కూడా ఉద్యోగ నైపుణ్యాలు పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అందుకే వచ్చే విద్యా సంవత్సరం(2026-27)లో రాష్ట్రంలో పెద్ద ఎత్తున అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్(ఏఈడీపీ)లను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. చదువుకుంటూ తమ కోర్సులకు అనుగుణంగా పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగ నైపుణ్యాలు పెంచుకోవడమే ప్రత్యేకత.

## మూడేళ్ల క్రితమే ప్రవేశపెట్టినా అంతంతమాత్రంగానే ప్రవేశాలు

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరం నుంచి అప్రెంటిస్‌షిప్ కోర్సులను ప్రవేశపెట్టారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచాలని ఇటీవల ప్రధాని మోదీ అన్ని రాష్ట్రాల సీఎస్‌లు, విద్యాశాఖ కార్యదర్శులకు ప్రత్యేకంగా చెప్పడంతో రాష్ట్ర విద్యాశాఖ అప్రెంటిస్‌షిప్ కోర్సులపై మరోసారి దృష్టి సారించింది. రాష్ట్రంలో న్యాక్ గ్రేడ్ సాధించిన 97 కళాశాలల్లోని 25 కళాశాలల్లో ఇప్పటికే ఏఈడీ కోర్సులు నడుస్తుండగా..కొత్తగా సుమారు 70 కళాశాలల్లో ఈ కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. ఈ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు స్టైపెండ్‌గా నెలకు రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకు చెల్లిస్తారు.

**కళాశాలల్లో అందుబాటులో ఉన్న కోర్సులు ఇవే...**

- బీఏ: కంటెంట్‌అండ్ క్రియేటివ్ రైటింగ్, పెర్‌ఫార్మింగ్‌ఆర్ట్స్
- బీఎస్సీ: ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ, గేమింగ్, అగ్రికల్చర్, ఫార్మా సేల్స్, క్వాలిటీ కంట్రోల్, ఫార్మాస్యూటికల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్.
- బీకాం: బీఎఫ్ఎస్ఐ, రిటైల్ ఆపరేషన్స్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, ఈ కామర్స్ ఆపరేషన్స్, లాజిస్టిక్స్, హాస్పిటల్ మేనేజ్‌మెంట్-ఫెసిలిటీ ఆపరేషన్స్.

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ • బుధవారం 11 ఫిబ్రవరి 2026

## ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో

# తనిఖీలకు జేఎన్‌టీయూ సిద్ధం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలల్లో తనిఖీలకు జేఎన్‌టీయూ సన్నాహాలు ప్రారంభించింది. ఏప్రిల్ నెలలో ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు షెడ్యూల్ చేయనుండగా, అఫిలియేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయా కళాశాలల యాజమాన్యాలకు వర్సిటీ ఉన్నతాధికారులు లేఖలు రాశారు. అఫిలియేషన్ నిబంధనలపై కళాశాలల సిబ్బందికి అవగాహన కల్పించే నిమిత్తం ఈ నెల 12న ప్రిన్సిపాల్స్‌తో వీసీ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు అకడమిక్ ఆడిట్ విభాగం మంగళవారం సర్క్యులర్ జారీ చేసింది. అటానమస్ కళాశాలల నుంచి ప్రిన్సిపాల్, పరీక్షల కంట్రోలర్, రీసెర్చ్ కో ఆర్డినేటర్, ఒక సీనియర్ ఫ్యాకల్టీ రావాలని, 12న మధ్యాహ్నం 2.45 గంటలకు జేఎన్ ఆడిటోరియంలో సమావేశం జరుగుతుందని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.



# నేడు లా సెట్ పరీక్షపై టిశాట్ స్పెషల్ లైవ్

## 90 రోజులు ప్రత్యేక ప్రసారాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కాలేజీల్లో లా కోర్సుల్లో చేరడం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న లాసెట్‌పై టి-సాట్ ప్రత్యేక లైవ్ షోను నేడు(బుధవారం) నిర్వహించనుంది. లాసెట్‌పై 90 రోజులపాటు ప్రత్యేక ప్రసారాలను టి-సాట్, నిపుణ ఛానళ్లల్లో ప్రసారం చేయనున్నట్టు టి-సాట్, సాఫ్ట్ నెట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లా సెట్ పరీక్షపై నేడు టి-సాట్ ప్రత్యేక అవగాహన లైవ్ కార్యక్రమాన్ని ఉదయం 11 నుండి 12 గంటల వరకు నిపుణ ఛానల్‌లో ప్రసారం చేయనున్నారు. ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో లా సెట్ తెలంగాణ కన్వీనర్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి ౹ సల హాలు, సూచనలు అందిస్తారన్నారని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

లా సెట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ తమ సందేహాలను లైవ్ కార్యక్రమం ద్వార పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ నెల 12 నుంచి ప్రత్యేక ప్రసారాలను ప్రసారం చేయనున్నట్టు తెలిపారు. మే 18న నిర్వహించబడే లా సెట్ పరీక్ష కోసం తెలంగాణ యువతను సిద్ధం చేసేందుకు ప్రత్యేక డిజిటల్ ప్రసారాలను ఈ నెల 12 నుంచి మే 12 వరకు 90 రోజులు పాటు రోజుకు రెండు పాఠ్యాంశ భాగాల చొప్పున 180 ఎపిసోడ్స్‌ను ప్రసారం చేయనున్నామని తెలిపారు. సాయంత్రం ఆరు నుండి ఏడు గంటల వరకు టి-సాట్ నిపుణ ఛానల్, ఉదయం ఆరు నుండి ఏడు గంటల వరకు విద్యలో పునః ప్రసారం కానున్నాయని సీఈవో తెలి పారు. జనరల్ నాలెడ్జ్, మెంటల్ ఎబిలిటి, కరెంట్ అఫైర్స్ అండ్ అప్టిట్యూడ్ ఫర్ ద స్టడీ అఫ్ ద లా సబ్జెక్టులపై ప్రత్యేక ప్రసారాలుంటాయన్నారు. టి-శాట్ ప్రసారం చేసే డిజిటల్ పాఠ్యంశాలను సద్వి నియోగం చేసుకోవాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి తెలంగాణ యువతకి సూచించారు.

సాక్షి
బుధవారం
11-2-2026

# వంద.. ఇదేమైనా బాగుందా?




**విద్యాశాఖ నూరు రోజుల కార్యాచరణపై వైస్ చాన్సలర్ల నిర్వేదం**

**మా అభిప్రాయాలు చెప్పనీయకుండా ఏకపక్షంగా ప్రకటిస్తే ఎలా అంటూ ప్రశ్న**

**ఫ్యాకల్టీ లేదు.. జాతీయ ర్యాంకుల సాధన ఎలా అంటున్న వీసీలు**

**సీఎంకు వాస్తవ పరిస్థితిని వివరించాలని నిర్ణయం**

సాక్షి, హైదరాబాద్: విద్యాశాఖ ఇటీవల ప్రకటించిన వంద రోజుల కార్యాచరణపై విశ్వవిద్యాలయాల ఉప కులపతులు పెదవి విరుస్తున్నారు. వర్సిటీల్లో వాస్తవ పరిస్థితిని నేరుగా ముఖ్యమంత్రి దృష్టికే తీసుకెళ్లే యోచనలో వారున్నారు. వీసీల అభిప్రాయాలు చెప్పనీయకుండానే ఏకపక్షంగా ఉన్న తాధికారులు నిర్ణయాలు తీసుకుంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. వంద రోజుల్లో ఉన్నత విద్యలో సమూల మార్పులు తేవాలని ఇటీవల వీసీలతో జరిగిన సమావేశంలో ఉన్నత విద్యా మండలి, విద్యాశాఖ ఉన్నతాధికారులు కార్యాచరణను వారి ముందుంచారు. జాతీయ ర్యాంకులు పొందేందుకు అనుసరించాల్సిన వ్యూహం, డిగ్రీ, పీజీ కోర్సుల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచడం, నాణ్యమైన విద్యకు చేపట్టాల్సిన చర్య లు ఇందులో అంతర్భాగం. ఆదేశాలు ఇచ్చినప్పటినుంచీ ఉన్నతాధికారులు ప్రతిరోజూ పురోగతిపై నివేదిక కోరుతు న్నారు. ఈ నేపథ్యంలో అన్ని వర్సిటీల వీసీలు ఇటీవల టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫ్యాకల్టీ లేదనే విషయాన్ని పట్టించుకోకుండా తమపై ఒత్తిడి చేస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వారు నిర్ణయించారు.

## జాతీయ ర్యాంకులెలా?

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొన్నేళ్లుగా ఎన్ఐఆర్ఎఫ్ వంటి జాతీయ ర్యాంకులు తగ్గిపోతున్నాయి. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని అధికారులు చెప్పడంపై వీసీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి యూనివర్సిటీలోనూ అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. అన్ని వర్సిటీల్లో కలిపి 219 మంది ప్రొఫెసర్లు, 792 అసోసియేట్ ప్రొఫెసర్లు, 1,114 అసిస్టెంట్ ప్రొఫెసర్లు... మొత్తంగా 2,125 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీనివల్ల బోధన కుంటుపడు తోంది. కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి ప్రాజెక్టులు రావడం లేదు. మార్గదర్శకుల కొరత కారణంగా పరిశోధనలు (పీహెచ్‌డీలు) ముందుకు సాగడం లేదు. నిధుల కొరత నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పనే కష్టంగా ఉంది. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు విషయంలో ఇవన్నీ ప్రామాణికంగా భావిస్తారు. అధ్యాపకుల నియామకాల గురించి అనేక సందర్భాల్లో వీసీలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. తాజాగా జరిగిన వంద రోజుల ప్రణాళిక సమావేశంలోనూ తాము ఇదే విషయాన్ని ప్రస్తావించామని చెబుతున్నారు. వాస్తవ పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించిన తర్వాతే వంద రోజుల ప్రణాళికపై దృష్టి పెడతామని చెబుతున్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి: ఆర్.కృష్ణయ్య

కాచిగూడ: కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ కోసం అసెంబ్లీలో ఫీజుల నియంత్రణ చట్టం ప్రవేశ పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డికి ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని కోరుతూ ఆయన లేఖ రాశారు. ఫీజులకు గరిష్ట పరిమితి విధించేందుకు వెంటనే జీవో జారీ చేయాలని ఆయన కోరారు. నారాయణ, శ్రీగాయత్రి తదితర కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ రోజురోజుకు పెరిగి పోతోందని, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెంచి వారి ఆత్మహత్యలకు యాజమాన్యాలు కారణమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# లాసెట్ పరీక్షపై నేడు టీ-సాట్ స్పెషల్ లైవ్

సాక్షి, హైదరాబాద్: లాసెట్ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం బుధవారం టీ-సాట్ ప్రత్యేక అవగాహన లైవ్ కార్యక్ర మాన్ని నిర్వహించనున్నామని సీఈవో బోదన పల్లి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిపుణ చానల్‌లో ప్రసారమయ్యే ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో లాసెట్ తెలంగాణ కన్వీనర్ బి.విజయలక్ష్మి సలహాలు, సూచనలు అందిస్తారని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 18న జరిగే లా సెట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ సందేహాలను లైవ్ కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈనెల 12 నుంచి మే 18 వరకు ప్రత్యక్ష ప్రసారం చేయనున్నామని, 90 రోజుల పాటు రోజుకు రెండు పాఠ్యాంశ భాగాల చొప్పున 180 ఎపిసోడ్స్ ప్రసారం చేయనున్నామని వివరించారు.



# ప్రవేశ పరీక్షల బహిష్కరణ!

**సొంతంగానే ఎంట్రెన్స్ టెస్ట్‌లు.. సీట్ల భర్తీ!**

**ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాల యోచన**

**ఈ వారంలో భేటీ కానున్న యాజమాన్యాలు**

**భవిష్యత్ కార్యాచరణను ప్రకటించే అవకాశం**

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ) : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు మరోసారి ఉద్యమానికి సిద్ధం అవుతున్నాయి. ఈసారి సరికొత్త అస్త్రంతో యాజమాన్యాలు ముందుకురానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరంలో అన్నిరకాల 6వ పేజీలో

# ప్రవేశ పరీక్షల బహిష్కరణ!

మొదటిపేజీ తరువాయి...

ప్రవేశ పరీక్షలను బహిష్కరించాలని యాజమాన్యాలు నిర్ణయించాయి. కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌ల నుంచి వైదొలగనున్నాయి. తమ కాలేజీల్లోని సీట్లను తామే సొంతంగా నింపుకోవాలన్న ఆలోచనలో ఉన్నాయి. రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, లా, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో సీట్ల భర్తీకి ఎప్‌సెట్, ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్ వంటి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నారు. కౌన్సెలింగ్ ద్వారా సర్కారే ఈ కాలేజీల్లోని సీట్లను భర్తీచేస్తున్నది. అయితే కన్వీనర్ కోటాలో భర్తీచేసిన సీట్లకు సర్కార్ ఫీజు



రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలేదు. బకాయిలు గుట్టల్లా పేరుకుపోతున్నాయి. ఈ బకాయిలు రూ. 10వేల కోట్లు ఉంటాయని యాజమాన్యాలు అంటున్నాయి. రెండుసార్లు యాజమాన్యాలు సమ్మెకు దిగాయి. అయితే బకాయిలు విడుదలకాకపోవడం, సర్కార్ నుంచి ఆశించిన సహకారం అందకపోవడంతో మళ్లీ ఉద్యమానికి సిద్ధమవుతున్నాయి.

**ఇస్తామని చెప్పి మోసం**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం రాష్ట్రంలోని విద్యాసంస్థలన్నీ ఏకతాటిపైకి వచ్చి, ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫతి)గా ఏర్పడ్డాయి. తొలుత సెప్టెంబర్ 15 నుంచి కాలేజీల నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చాయి. వీరితో చర్చలు జరిపిన సర్కార్ రూ. 1,200 కోట్లు ఇస్తామని చెప్పి.. అక్టోబర్ 1న రూ. 200 కోట్లు విడుదల చేసింది. దసరాకు ముందు కాలేజీలు మళ్లీ బంద్‌కు పిలుపునిచ్చాయి. అధ్యాపకులు, విద్యార్థులతో 'చలో హైదరాబాద్' నిర్వహిస్తామన్నాయి. ఈ క్రమంలో సీఎం రంగంలోకి దిగి బెదిరింపులకు దిగారు. కాలేజీలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. దీంతో యాజమాన్యాలు బంద్ సహా ఆందోళనపై వెనక్కి తగ్గాయి. తాజాగా మళ్లీ ఉద్యమానికి సిద్ధం అవుతున్నాయి.

## మూడు, నాలుగు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తాం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదలకాకపోవడంతో యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ప్రముఖ కాలేజీలు సైతం అవస్థలు పడుతున్నాయి. మూడు, నాలుగు రోజుల్లో కాలేజీ యాజమాన్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. ఈ సమావేశంలో అన్ని అంశాలపై చర్చిస్తాం. అందరి అభిప్రాయాలు సేకరించి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం. ఫీజు బకాయిలు విడుదలయ్యే వరకు పోరాటం సాగుతుంది.

ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్స్ ఇన్‌స్టిట్యూషన్స్

# ఎప్‌సెట్ సెంటర్లలో డయాబెటిక్ కిట్లు

**14న ఎప్‌సెట్ నోటిఫికేషన్**

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): ఎప్‌సెట్ పరీక్షరాసే విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష కేంద్రాల్లో డయాబెటిక్ కిట్లు అందుబాటులో ఉంచనున్నట్టు ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. చాక్లెట్లు, బిస్కెట్లు, గ్లూకోజ్ వంటి వాటితో కూడిన కిట్‌ను సెంటర్లలో అందుబాటులో ఉంచుతామని, ఒక టెక్నీషియన్ సైతం ఉంటారని వెల్లడించారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్-2026 నోటిఫికేషన్ ఈ నెల 14న విడుదలకానున్న నేపథ్యంలో ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి మంగళవారం 'నమస్తే తెలంగాణ'కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ నెల 19 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఎప్‌సెట్ కోసం 16 టెస్ట్ జోన్‌లుగా విభజించినట్టు వెల్లడించారు. ఈసారి కొత్తగా సిద్దిపేట, గజ్వేల్‌ను కలిపి జోన్‌గా ఏర్పాటు చేశామని వివరించారు. గజ్వేల్‌లోని కావేరి యూనివర్సిటీలో కొత్తగా పరీక్ష కేంద్రం ఏర్పాటవుతుందని పేర్కొన్నారు. ఇదివరకు నర్సంపేట టెస్ట్ జోన్ ఉండగా దీన్ని వరంగల్ జోన్‌లో విలీనంచేశామని, నర్సంపేటలో పరీక్ష కేంద్రం ఉంటుందని, టెస్ట్ జోన్‌మాత్రమే ఉపసంహరించామని తెలిపారు.

**మొబైల్‌ఫోన్‌లోను దరఖాస్తు..**

ఎప్‌సెట్‌కు దరఖాస్తును సులభతరం చేశామని విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు కంప్యూటర్, ల్యాప్‌టాప్‌ల్లో మాత్రమే దరఖాస్తులు నింపే అవకాశముండగా ఈసారి సెల్‌ఫోన్‌లోనూ దరఖాస్తు నింపే వీలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వెబ్‌సైట్ రూపకల్పన చేస్తున్నామని వివరించారు. ఈసారి నుంచి పరీక్ష ముగిసిన తర్వాత మార్కులు డిస్‌ప్లే చేసే కొత్త విధానానికి శ్రీకారం చుడుతున్నట్టు తెలిపారు. పరీక్ష పూర్తైన తర్వాత గణితం, ఫిజిక్స్, రసాయనశాస్త్రం సబ్జెక్టుల్లో విద్యార్థికి ఎన్ని మార్కులు వచ్చిందన్నది కంప్యూటర్‌పై ప్రత్యక్షమవుతుందని పేర్కొన్నారు. గతంలో ఏ మార్కుకు ఎంత ర్యాంక్ వచ్చిందన్న వివరాలను సైతం వెబ్‌సైట్‌లో పొందుపరిచే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.

గురువారం | హైదరాబాద్
12.02.2026
www.v6velugu.com
ప్రభాత
వెలుగు

# యూనివర్సిటీల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఎన్ని ఉన్నయ్?

## వర్సిటీ రిజిస్ట్రార్లకు విద్యాశాఖ లేఖ

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని యూనివర్సిటీల ఆర్థిక పరిస్థితిలపై విద్యాశాఖ దృష్టి సారించింది. యూనివర్సిటీల ఖాతాల్లో ఉన్న 'ఫిక్స్‌డ్ డిపాజిట్ల' వివరాలు చెప్పాలని ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు ఇటీవలె అన్ని యూనివర్సిటీల రిజిస్ట్రార్లకు విద్యాశాఖ సెక్రెటరీ యోగితా రాణా లేఖ రాశారు. వెంటనే ఎఫ్‌డీల వివరాలు పంపాలని ఆదేశించారు. దీంతో వర్సిటీ వర్గాల్లో గుబులు మొదలైంది. ఇప్పటికే నిధుల కొరతతో సతమతమవుతున్న వర్సిటీల నుంచి.. ఉన్న కాస్తో కూస్తో నిధులను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందా లేక ఎఫ్‌డీలు ఉన్నాయనే సాకుతో బ్లాక్ గ్రాంట్లు ఆపేస్తుందా..? అనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### వడ్డీ నుంచే జీతాలు, అభివృద్ధి పనులు

విద్యార్థుల ఫీజులు, పరీక్షల ఫీజులు, ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయాన్ని వర్సిటీలు ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా మలుచుకుంటాయి. రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లు, అత్యవసర సమయాల్లో జీతాలు, చిన్నచిన్న అభివృద్ధి పనులకు ఈ వడ్డీ నుంచే ఖర్చు చేస్తుంటాయి. అయితే, హఠాత్తుగా ఇప్పుడు విద్యాశాఖ ఈ ఎఫ్‌డీల వివరాలు అడగడం చర్చనీయాంశమైంది. ఒక్కో వర్సిటీలో ఎన్ని కోట్ల డిపాజిట్లు ఉన్నాయి.. అవి ఏ బ్యాంకుల్లో ఉన్నాయి..వాటి కాలపరిమితి ఎంత? అనే వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. దీనిద్వారా నిధులకు కొత పెట్టొద్దని వర్సిటీ వర్గాలు కోరుతున్నాయి.

గురువారం । 12 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# మహిళా వర్సిటీ రిజిస్ట్రార్‌గా విజయలక్ష్మి



ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్): వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ న్యాయకళాశాల ప్రొఫెసర్ విజయలక్ష్మిని వీసీ సూర్యధనుంజయ్ నియమించారు. బుధవారం రిజిస్ట్రార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మికి లాయర్, ఓయూ విద్యార్థి నేత అశోక్ అభినందనలు తెలిపారు. గతంలో వివిధ పదవులను చేపట్టి పాలన అనుభవం గల ఆమె లాసెట్ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు.

ఓయూ క్యాంపస్ న్యాయకళాశాల ప్రిన్సిపల్‌గా, అడిషనల్ కంట్రోలర్‌గా, నాలుగు పర్యాయాలు లాసెట్ కన్వీనర్‌గా పదవులను చేపట్టారు.

# 14న ఈఏపీసెట్ నోటిఫికేషన్

## 19 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ



సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్)కు సంబంధించిన నోటిఫికేషన్ ఈనెల 14న విడుదల కానుంది. ఆన్‌లైన్ దరఖాస్తులను 19 నుంచి స్వీకరిస్తారు. పరీక్ష కేంద్రాలు, సిలబస్‌పై ఇప్పటికే అధికారులు కసరత్తు పూర్తి చేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసే విద్యార్థులు సెట్‌కు దరఖాస్తు చేస్తారు. దీంతో ఇంటర్ హాల్‌టికెట్ల నంబర్ల ద్వారా పూర్తి డేటా తీసుకుంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి బుధవారం ఇంటర్ బోర్డు అధికారులతో మాట్లాడారు. నోటిఫికేషన్‌ను దృష్టిలో ఉంచుకుని హాల్‌టికెట్లు పూర్తి డేటాతో ఆన్‌లైన్‌లో ఉంచాలని కోరారు. ఈసారి బాలికలకు దగ్గర్లోనే పరీక్ష కేంద్రాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు సెట్ అధికారులు తెలిపారు. ముందస్తుగా దరఖాస్తు చేసే వారికి మొదటి ప్రాధాన్యం పరీక్ష కేంద్రాన్ని కేటాయించే వీలుంటుందన్నారు. సెట్ రాసిన విద్యార్థులు కంప్యూటర్ లాగ్ ఔట్ అవ్వగానే ఎన్ని మార్కులు వచ్చాయనేది తెలుసుకునే వెసులుబాటును తొలిసారిగా కల్పిస్తున్నారు. దీంతో ఏ ర్యాంకు వస్తుందనే అంచనాకు వచ్చే వీలుంది. మరోవైపు వివిధ కాలేజీల్లో గతంలో వచ్చిన కటాఫ్‌ను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. కౌన్సెలింగ్‌లో తొలి ప్రాధాన్యం ర్యాంకును బట్టి కాలేజీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది.

# Joint panel gets time till Monsoon Session to report on UGC replacement Bill

**Abhinay Lakshman**
NEW DELHI

The Joint Committee of Parliament, constituted to examine the Viksit Bharat Shiksha Adhishthan Bill, 2025, is expected to submit its report by the end of the Monsoon Session this year. The Bill aims to subsume multiple higher education regulators into a single "umbrella" commission in an overhaul driven by the National Education Policy, 2020.

The 31-member committee was constituted this week by the Speaker after the Union government introduced the legislation last December and immediately moved the Bill to be sent to the committee.

### Objection to the Bill

Opposition MPs objected to the Bill, saying it will lead to "executive overreach" and subject higher education institutes to "pervasive executive control, graded autonomy, intrusive compliance requirements, severe penalties, and closure powers", and went against the principles of federalism.



D. Purandeswari

Soon after moving the Bill to be examined by the committee, officials said the government was expecting the report of the panel by the end of the Budget Session in 2026.

On Thursday, however, the head of the committee, D. Purandeswari (BJP), moved a motion seeking an extension in the time to submit its report. The Lok Sabha passed the motion. Ms. Purandeswari sought time till the first day of the last week of the Monsoon Session to submit the report.

This came two days after the Committee Branch of the Lok Sabha notified the names of the 31 members, with the Speaker appointing Ms. Purandeswari as its Chairperson.

One member of the committee said the Secretariat for the panel was yet to be formed, and work would begin once that was done.

### Panel members

The committee has 20 members from the Lok Sabha and 10 from the Rajya Sabha, with the Bharatiya Janata Party having the largest representation of 12 members. Those part of the committee include BJP MPs Sambit Patra, Tejasvi Surya, Anurag Singh Thakur, and Bansuri Swaraj, Congress members A. Bimol Akoijam and Varsha Gaikwad, and Education Standing Committee Chair Digvijaya Singh.




# Telangana Council of Higher Education organises free health camp

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) organised a free health check-up camp for its staff at Mahaveer Hospital under the leadership of Chairman Prof V Balakista Reddy. The initiative, aimed at ensuring the physical and mental well-being of employees, covered officers, regular staff, contract workers, outsourcing staff, and consultants.

Prof Reddy interacted with employees, enquiring about their health conditions and offering guidance. He emphasised that "healthy employees are the backbone of any efficient institution" and reiterated the Council's commitment to staff welfare and a healthy work environment.

A team of doctors from Mahaveer Hospital conducted medical tests, including blood tests, blood pressure checks, and ECGs, while also providing personalised medical advice. The Chairman announced that similar health initiatives would be held regularly as part of the Council's welfare measures.

Employees expressed gratitude for the Chairman's concern, noting that the programme enhanced health awareness and is expected to improve efficiency and productivity.

# NSDC, TGCHE join hands for skill development drive

HYDERABAD : The National Skill Development Corporation in collaboration with the Department of Employment and Training and the Telangana Council of Higher Education has announced a major initiative to strengthen skill development among students. The highlight of this partnership will be the South Regional Skills Competition scheduled from 21 to 24 February 2026 at Kanha Shanti Vanam in Hyderabad.

During a meeting with TGCHE Chairman V Balakista Reddy on Thursday, NSDC Manager Prashanth Veludandi outlined ongoing schemes including PMKVY 4.0, the National Apprentice Promotion Scheme, and the Skill India International Centre. These programmes aim to provide short-term training opportunities for engineering, polytechnic, and ITI students across the state.

The upcoming exhibition will showcase 42 different skills, offering students exposure to diverse training courses and career pathways. Additionally, the Skill India International Centre in Hyderabad will launch language courses in English, German, and Japanese starting in the first week of March. Both organisations reaffirmed their commitment to advancing collaboration for upskilling and reskilling students and faculty in futuristic and emerging technologies. This effort ensures that the youth of Telangana are prepared for global opportunities through comprehensive technical education and essential linguistic training.

వార్త, హైదరాబాద్, శనివారం 14, ఫిబ్రవరి 2026

# నేడు ఎప్‌సెట్-2026 నోటిఫికేషన్ జారీ

## 19 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఈఏపి(ఎఫ్) సెట్-2026కి సంబంధించిన నోటిఫికేషన్‌ను నేడు(శనివారం) జారీ చేయనున్నట్టు ఎప్ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయ్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు.

ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అగ్రికల్చర్ పరీక్షలను మే 4, 5 తేదిల్లో నిర్వహించనుండగా.. మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్ పూర్తి సిలబస్ నుంచి ఎప్ సెట్‌లో ప్రశ్నలు వస్తాయని స్పష్టం చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. పరీక్ష ముగియగానే ప్రాథమిక కీ మేరకు విద్యార్థులు పొందే మార్కులు సిస్టమ్‌లో అప్‌డేట్ అవుతాయి.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శనివారం 14 ఫిబ్రవరి 2026

## నేడు ఎప్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : ఎప్‌సెట్-26 నోటిఫికేషన్ శనివారం విడుదలకానున్నది. 19 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుంది. https://eapcet. tgche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని టీజీ ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి సూచించారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ ● శనివారం 14 ఫిబ్రవరి 2026

# నేడు టీజీ ఎప్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

## 19 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్-2026 నోటిఫికేషన్‌ను శనివారం విడుదల చేయనున్నట్లు సెట్ కన్వీనర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 19వ తేదీ ఉదయం 11.30 గంటల నుంచి ప్రారంభమవుతుందని, ఏప్రిల్ 4వ తేదీతో ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. కాగా అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షలు మే నెల 4, 5 తేదీల్లో, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలు 9 నుంచి 11 వరకు జరుగుతాయని కన్వీనర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. అర్హులైన అభ్యర్థులు పూర్తిస్థాయి నోటిఫికేషన్, ఇతర వివరాలకు ఈఏపీసెట్.టీజీసీహెచ్ఈ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.

ఈనాడు శనివారం ఫిబ్రవరి 14, 2026

# వీసీఐడబ్ల్యూయూ తొలి రిజిస్ట్రార్‌గా విజయలక్ష్మి



విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతున్న వీసీ సూర్యా ధనుంజయ్

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (వీసీఐడబ్ల్యూయూ) తొలి రిజిస్ట్రార్‌గా ప్రొ. బి. విజయలక్ష్మి నియమితులయ్యారు. 1991-93లో ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) లా కళాశాలలో ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసి 2004లో ఓయూ లా కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2017లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2020లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొంది అక్కడే న్యాయ శాఖ విభాగాధిపతిగా, వైస్ ప్రిన్సిపల్, ప్రిన్సిపల్, బోర్డ్ ఆఫ్ స్టడీ (బీఓఎస్) ఛైర్మన్, డీన్‌తో పాటు ఎన్ఎస్ఎస్, లీగల్ సెల్‌గా డైరక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ ప్రొ. సూర్యా ధనుంజయ్‌తో పాటు ఆయా విభాగాల అధ్యాపకులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

THE NEW INDIAN EXPRESS
HYDERABAD
TELANGANA
SATURDAY 14.02.2026

## EAPCET notification to be released today

Hyderabad: Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH) and the Telangana Council for Higher Education (TGCHE) on Friday announced that the notification for TG EAPCET-2026 will be released on Saturday. According to JNTUH officials, submission of online applications for TG EAPCET-2026 will begin at 11:30 am on February 19.

మన తెలంగాణ
ఆదివారం 15, ఫిబ్రవరి 2026

# 19 నుంచి ఎప్‌సెట్ దరఖాస్తులు ప్రారంభం

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టిజిఎప్‌సెట్(ఎప్‌సెట్) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 19వ తేదీ నుంచి ప్రారంభం కానున్నది. ఈ మేరకు శనివారం ఎప్‌సెట్ నోటిఫికేషన్ వెలువడింది. విద్యార్థులు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఏప్రిల్ 4 వరకు ఫీజు చెల్లించవచ్చు. ఈసారి సెట్‌ల దరఖాస్తు ఫీజుల్లో ఎటువంటి మార్పు లేదు. గతంలో నిర్వహించిన మాదిరిగానే ఈసారి కూడా అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలతో ప్రారంభిస్తున్నారు. ఎప్‌సెట్‌లో భాగంగా తొలి రెండు రోజులు అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను నిర్వహిస్తారు, మే 9 నుంచి వరుసగా మూడు రోజులపాటు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలను నిర్వహించనున్నారు. మే 4,5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు, మే 9 నుంచి 11వ తేదీ వర కు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఎప్‌సెట్‌లో ఈసారి నూతన విధా నం ప్రవేశపెట్టనున్నారు. కంప్యూటర్ బేస్ట్ టెస్ట్(సిబిటి) విధానంలో నిర్వహించే ఈ ప్రవే శ పరీక్షలో పరీక్ష పూర్తయిన వెంటనే విద్యార్థుల మార్కులు తెలుసుకునే విధానం అమలు చేయాలని ఇఎపిసెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పరీక్ష పూర్తయి న వెంటనే అప్పటికప్పుడే తాత్కాలిక ర్యాంకులు వెల్లడికానున్నాయి. ఈ విధానం వల్ల ప్రశ్నలకు ప్రాథమిక కీ ఆధారంగా సబ్జెక్టుల వారీగా విద్యార్థులు తమ మార్కులు తెలుసుకుని తమ ర్యాంకుపై ఓ అంచనాకు వస్తారు. తర్వాత ప్రాథమిక కీ పై అభ్యంతరాలు స్వీకరించి తుది కీ ఖరారు చేసిన అనంతరం వాస్తవ మార్కులు ఇస్తారు. అలాగే రూ.10 వేల ఆలస్య రుసుంతో పరీక్షకు రెండు రోజుల ముందు వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

## షుగర్ ఉన్న విద్యార్థులకు సెంటర్‌లో తినుబండారాలు

ఎప్‌సెట్ పరీక్షలో ఈసారి షుగర్ ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నా రు. మధుమేహం(షుగర్) ఉన్నవారు పరీక్షా కేంద్రాల్లో ఇబ్బంది పడకుండా ముందుగా =నే తాము షుగర్ బాధితులం తెలియజేయాల్సి ఉంటుంది. హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత విద్యార్థులు హెల్ప్‌లైన్‌కు తమకు షుగర్ ఉన్నట్లు సమాచారం అందజేయాలి.

వార్త, ఆదివారం 15, ఫిబ్రవరి 2026

# ఎప్ సెట్-2026 నోటిఫికేషన్ జారీ

## 19 నుంచి దరఖాస్తుల స్వీకరణ

### మే 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, 9 నుంచి 11వరకు ఇంజనీరింగ్ పరీక్షలు: ఎప్ సెట్ కన్వీనర్ విజయ్‌కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఈఏపి(ఎప్) సెట్-2026కి సంబంధించిన నోటిఫికేషన్‌ను శనివారం జారీ చేసినట్టు ఎప్ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 19 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను ఎటువంటి అపరాధ రుసుం లేకుండా స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 10వేలతో పరీక్షకు రెండు రోజుల ముందు వరకు అనగా.. మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.500కాగా.. ఇతరులకు రూ. 900గా నిర్ణయించారు. రెండు

>>2

# నోటిఫికేషన్ జారీ

>> పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 1000 కాగా, ఇతరులకు రూ. 1800గా నిర్ణయించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. రూ. 250 అపరాధ రుసుంతో ఏప్రిల్ 10 వరకు, రూ. 500తో ఏప్రిల్ 15 వరకు, రూ. 2500తో ఏప్రిల్ 20 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో ఏప్రిల్ 24 వరకు స్వీకరించనుండగా.. అపరాధ రుసుం రూ. 10వేలతో మే 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అగ్రికల్చర్ పరీక్షలను మే 4, 5 తేదిల్లో నిర్వహించనుండగా.. మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్ పూర్తి సిలబస్ నుంచి ఎప్ సెట్‌లో ప్రశ్నలు వస్తాయని స్పష్టం చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. పరీక్ష ముగియగానే ప్రాథమిక కీ మేరకు విద్యార్థులు పొందే మార్కులు సిస్టమ్‌లో అప్‌డేట్ అవుతాయి. గతంలో రూ. 10వేల అపరాధ రుసుంతో పరీక్ష ఫీజును స్వీకరించే విధానం ఉండగా.. దానిని గత రెండు, మూడేళ్లుగా అమలు చేయడం లేదు. ఈ ఏడాది ఈ విధానం కూడా అమలు చేసి.. రూ. 10వేల అపరాధ రుసుంతో పరీక్షకు వారం రోజుల ముందు వరకు ఫీజు స్వీకరించాలని నిర్ణయించారు. ఎప్ సెట్ పరీక్షకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన విద్యార్థులు కూడా భారీగానే దరఖాస్తు చేసుకుంటారు. ఎప్ సెట్‌కి సుమారు 2.50 లక్షల వరకు దరఖాస్తులు వస్తున్న సందర్భాలున్నాయి.

# ప్రపంచంతో పోటీపడే విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**-ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

మనచుట్టూ ఉన్నవారితో కాకుండా ప్రపంచంతో పోటీపడే విజ్ఞానాన్ని సంపాదించాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బి. బాలకిష్టారెడ్డి అన్నారు. అవంతి విద్యా సంస్థల చైర్మన్, ఏపీ మాజీ మంత్రి ఎం.శ్రీనివాస్‌రావు అధ్యక్షతన శనివారం కాచిగూడలోని మ్యాడం అంజయ్య హాల్లో అవంతి డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో జరిగిన హెచ్‌ఎర్ కాంక్లేవ్ 2028 సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మనచుట్టూ ఉన్నవారితో కాకుండా ప్రపంచంతో పోటీపడే విజ్ఞానాన్ని సంపాదించాలని, అప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాదిస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా కాకుండా అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని, 2047 సంవత్సరం వరకు 30 ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించాలని ప్రధాని మోదీ చెప్పారని, ఆ దిశగా నేటి యువత కృషి చేయాలని సూచించారు. మనల్ని టెక్నాలజీ కంట్రోల్ చేయకుండా మనమే టెక్నాలజీని కంట్రోల్ చేసే స్థాయిలో ఉండాలని సూచించారు. ప్రతిభా



అవంతి విద్యాసంస్థ నిర్వహించిన హెచ్‌ఆర్ కాంక్లేవ్ సదస్సు ప్రారంభిస్తున్న సంస్థ చైర్మన్, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తదితరులు

వంతులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో అవంతి కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ యం.ప్రియాంక, టెక్ మహేంద్ర ఇండియా గ్రోత్ హెడ్ చల్లా వివేకానంద, ఇన్ఫోసిస్ టెక్నికల్ స్పీకర్ డాక్టర్ సర్వేపల్లి కళ్యాణ్, హెచ్డిఎఫిసి రీజినల్ మేనేజర్ రామ్ కిషోర్, విప్రో టాలెంట్ ఆక్వజేషన్ అసోసియేట్ డైరెక్టర్ సేపురి నరేష్ అంతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. అప్పారావు, హెచ్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ వై. జయప్రద, వైస్ ప్రెసిడెంట్ ఎంవిఎస్ఎస్. నందేష్, డాక్టర్ రాకేష్, హెచ్‌ఎర్ అలీమొద్దీన్, తదితరులు పాల్గొన్నారు

# ఎప్‌సెట్‌లో మళ్లీ పదివేల ఫీజు

- కొత్తగా ప్రతి విద్యార్థికీ రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయింపు
- నోటిఫికేషన్ విడుదల చేసిన జేఎన్టీయూహెచ్

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, నర్సింగ్ వంటి కోర్సుల్లో 2026-27 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ -26 నోటిఫికేషన్ విడుదలైంది. జేఎన్టీయూహెచ్ శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇక ఎప్‌సెట్-26 వెబ్‌సైట్‌ను సైతం అందుబాటులోకి తీసుకొచ్చింది.ఈ సంవత్సరం కొత్తగా రూ. 10వేల ఫీజుతో ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేసే అవకాశం కల్పించారు. 2025లో రూ. 5వేల ఫీజు వరకే పరిమితం చేశారు. ఇప్పుడు మాత్రం రూ. 10వేలతో దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చారు. కరోనా కం టే ముందు రూ. 10వేల ఫీజు ఉండేది. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరోనా సమయంలో రూ. 5వేలు, రూ. 10వేల ఫీజులను రద్దుచేశారు. రూ. 2,500 మాత్రమే చివరి ఫీజుగా ఖరారు చేశారు. నిరుటి వరకు రూ. 5వేల ఫీజు ఉండగా, ఈ సంవత్సరం పది వేల ఫీజుతో దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించారు. రూ. 2,500, ఐదువేలు, పది వేలతో ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేసిన వారికి హైదరాబాద్‌లోనే సెంటర్లు నిర్వహిస్తామని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సారి నుంచి ఎప్‌సెట్ పరీక్షకు దరఖాస్తుచేసే ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఒక రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయిస్తారు. ఇది వరకు ఇలాంటిది ఉండేది కాదు. ఈ సారి నుంచే ప్రవేశపెడుతున్నారు. విద్యార్థి ఫీజు చెల్లింపు రసీదు నంబర్ (ట్రాన్సాక్షన్ ఐడీ), పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ నంబర్ జనరేట్ అవుతుంది. ఈ నంబర్ ఆధారంగా దరఖాస్తు స్టేటస్ తెలుసుకోవచ్చు. ఈ రిజిస్ట్రేషన్ నంబర్‌ను జాగ్రత్తగా ఉంచుకోవాలని విజయ్‌కుమార్‌రెడ్డి సూచించారు.

**దరఖాస్తు షెడ్యూల్**

| | |
|---|---|
| దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం | 19-02-26 |
| దరఖాస్తుకు గడువు | 04-04-26 |
| రూ. 250 ఆలస్య రుసుముతో | 10-04-26 |
| రూ.500 ఆలస్య రుసుముతో | 15-04-26 |
| రూ.2,500 ఆలస్య రుసుముతో | 20-04-26 |
| రూ. 5వేల ఆలస్య రుసుముతో | 24-04-26 |
| రూ. 10వేల ఆలస్య రుసుముతో | 02-05-26 |

# అ'న్యాయం'గా అటెండెన్స్ ఫీజు

- రెండువేలు కడితేనే హాల్‌టికెట్
- రసీదులు ఇవ్వకుండా లక్షలు పోగేసుకుంటున్న ఓ లాకాలేజీ

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): 'హాల్‌టికెట్లు వచ్చాయి.. తీసుకెళ్లండి అంటూ విద్యార్థులకు వాట్సాప్ సందేశం. తీరా కాలేజీకి వెళితే అటెండెన్స్ తక్కువవుంది. రూ. 2వేలు కట్టండి అంటున్నారు. ఏ నిబంధనల ప్రకారం తీసుకొంటున్నారని విద్యార్థులు ప్రశ్నిస్తే.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి. ఏంచే సుకుంటారో చేసుకోండి..' అంటూ బెదిరింపులు. ఇది హైదరాబాద్ ఓల్డ్ సిటీలోని ఓ లా కాలేజీ వ్యవహారం. ఇలా అ'న్యాయం'గా ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీపై చర్యలేవీ అంటూ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. మూడేండ్ల ఎల్ఎల్‌బీ మొదటి సెమిస్టర్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభంకానున్నాయి. విద్యార్థులు పరీక్ష ఫీజులు కూడా చెల్లించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీరికి హాల్‌టికెట్లు కూడా జారీచేసింది. ఈ కాలేజీలో 360 మంది విద్యార్థులున్నారు. వీరిలో మెజారిటీ విద్యార్థుల నుంచి కాలేజీ యాజమాన్యం తలా రూ. 2వేల చొప్పున వసూలు చేసింది. మొత్తంగా అటెండెన్స్ ఫీజుల రూపంలోనే ఈ కాలేజీ లక్షలు పోగేసుకుంది. తీసుకున్న ఫీజులకు రసీదులు కూడా ఇవ్వడంలేదు. అటెండెన్స్ లేకపోతే యూనివర్సిటీల్లోనే రూ. 200-300 వసూలు చేస్తుండగా, వేలకు వేలు వసూలు చేయడంపై ప్రశ్నిస్తే చాలా దురుసుగా వ్యవహరించినట్టు విద్యార్థులు వాపోయారు. ఇటీవలే ఢిల్లీ హైకోర్టు 75% హాజరు నిబంధనను సడలించాలని తీర్పు ఇచ్చింది. అయినా వే లకు వేలు వసూలు చేయడాన్ని విద్యార్థి సంఘాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఎవరైనా తమకు ఫిర్యాదు చర్యలు తీసుకుంటామని ఓయూ లా విభాగం డీన్ ప్రొఫెసర్ ఎన్ వెంకటేశ్వర్లు 'నమస్తే తెలంగాణ'కు చెప్పారు.

# జూన్ 2న స్కిల్స్ వర్సిటీ భవనాల ప్రారంభం

- 4 బ్లాకులుగా 3.95 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం
- ప్రస్తుతం అద్దె భవనంలో వర్సిటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. వర్సిటీ భవనాన్ని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ప్రారంభించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఆలోపు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో (నెట్ జీరో వ్యాలీ) మీర్‌ఖాన్ పేట దగ్గర దాదాపు 50 ఎకరాల స్థలం వర్సిటీకి కేటాయించగా అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలు, ల్యాబ్‌లు, హాస్టల్ బ్లాక్‌లను దాదాపు 3.95 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. అకడమిక్ బ్లాక్ 89,373 చదరపు అడుగులు, ల్యాబ్‌లు 96,671 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. 43 తరగతి గదులు, 60 పడకల సామర్థ్యంతో హాస్టల్‌తో పాటు హెల్త్ సెంటర్, షాపింగ్ సెంటర్, సెంట్రలైజ్డ్ కిచెన్, భోజనశాల ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం అద్దె భవనంలోనే పలు కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. సొంత భవనాన్ని మేఘా ఇంజనీరింగ్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.200 కోట్లతో నిర్మిస్తోంది. నిర్మాణ పనులతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. యువతకు పలు రంగాల్లో నైపుణ్యం కల్పించి ఉపాధి కల్పించే లక్ష్యంతో స్కిల్స్ వర్సిటీని స్థాపించి.. సొంత భవనానికి 2024 ఆగస్టులో సీఎం శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. వర్సిటీ గత ఏడాది డిసెంబరు నాటికే 1,000 మందికి పైగా విద్యార్థులకు వివిధ విభాగాల్లో శిక్షణ ఇచ్చింది. పలు రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు వారికి అవసరమైన విభాగాల్లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా ఇప్పటికే ప్రణాళిక రచించారు. కొన్ని సంస్థలతో అవగాహన ఒప్పందాలు కూడా కుదిరినట్లు సమాచారం. మహీంద్రా కంపెనీ ఆటోమొబైల్ రంగంలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఈ కంపెనీ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాయే వర్సిటీ గవర్నింగ్ బోర్డు అధ్యక్షునిగా ఉన్న సంగతి తెలిసిందే. వైద్య రంగంలో ఉన్న మరో ప్రముఖ సంస్థ పలు విభాగాల్లో శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చినట్లు తెలిసింది. ఆ సిలబస్‌ను కూడా ప్రత్యేకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాలకు సంబంధించి తరగతులు నిర్వహించేందుకు పలు పెద్ద కంపెనీలు ముందుకొస్తున్నాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో సినిమా పరిశ్రమను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో ఆ రంగానికి అవసరమైన అత్యాధునిక టెక్నాలజీ, ఇతర విభాగాల్లో ప్రముఖ సంస్థల సహకారంతో తరగతులు నిర్వహించనున్నారు.

# గొలుసుకట్టులా ప్రశ్నపత్రాల లీకేజీ..!

- జిరాక్స్ తీసే సమయంలో ఫొటోలు తీసిన ఉద్యోగి
- అతని ద్వారా ఓ విద్యార్థినికి.. ఆమె ద్వారా పలువురికి..
- వ్యవసాయ వర్సిటీ పరీక్షల్లో అక్రమాలపై కీలకాధారాలు లభ్యం

ఈనాడు, హైదరాబాద్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఏయూ)లో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై వర్సిటీ అంతర్గత విచారణ, సీఐడీ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వర్సిటీ పరిధిలోని మూడో సంవత్సరం విద్యార్థుల మొదటి సెమిస్టర్(2025-26) పరీక్షలకు సంబంధించిన లీకేజీ వ్యవహారంలో ఇంటిదొంగల నిర్వాకంపై కీలక సమాచారం లభ్యమైనట్లు తెలిసింది. ఇందులో వరంగల్ వ్యవసాయ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ కార్తిక్ కీలకపాత్ర వహించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ప్రశ్నపత్రాలను జిరాక్స్ తీసే సమయంలో అతను సెల్‌ఫోన్‌తో ఫొటోలు తీసి..ఇన్‌సర్వీస్ విద్యార్థుల(ఏఈవోలు)కు పంపినట్లు విచారణాధికారులు నిర్ధారణకు వచ్చారు. కార్తిక్ బ్యాంకు ఖాతాలలో పెద్దఎత్తున నగదు లావాదేవీలున్నట్లు గుర్తించారు. దర్యాప్తు క్రమంలో మరికొన్ని ప్రశ్నపత్రాల లీకేజీకి సంబంధించిన వివరాలు బహిర్గతమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## అనుమానంతో మొదలై..

క్లిష్టతరంగా భావించే ఓ పరీక్షలో ఇన్‌సర్వీస్ స్టూడెంట్లు అసాధారణ రీతిలో మార్కులు సాధించడం అనుమానాలకు తావిచ్చింది. దీంతో వైస్‌ఛాన్సలర్ ప్రొ. అల్దాస్ జానయ్య, డీన్ ఝాన్సీరాణి గతేడు డిసెంబరు 24న జగిత్యాలలోని వ్యవసాయ కళాశాలలో తనిఖీలు నిర్వహించారు. నవంబరు 17న ఆ పరీక్ష జరిగిన రోజు సీసీ కెమెరాలను పరిశీలించి..రమేశ్ అనే విద్యార్థి కదలికలు అనుమానాస్పదంగా ఉన్నట్లు కనిపెట్టారు. ఈ నేపథ్యంలోనే ఎంటమాలజీ హెచ్‌వోడీ డా.నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.అంజయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.ఎన్.పి.రవికుమార్, డా.సంపత్‌లతో కూడిన అంతర్గత విచారణ బృందాన్ని వర్సిటీ నియమించింది. ప్రాధాన్యం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కేసును సీఐడీకి అప్పగించింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం..దర్యాప్తులో వెలుగుచూసిన అంశాలిలా..

## ఒకర్నుంచి..మరొకరికి చేరిందిలా..

- వర్సిటీ విచారణ బృందం తొలుత జనవరి 5న జగిత్యాలకు వెళ్లి విద్యార్థి రమేశ్‌ను విచారించింది. అదే కళాశాలకు చెందిన ఇన్‌సర్వీస్ విద్యార్థి శ్రీనివాస్ తనకు ప్రశ్నాపత్రాల్ని వాట్సప్‌లో పంపించినట్లు రమేశ్ వెల్లడించాడు.
- అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థి దుర్గారావు ద్వారా తనకు ప్రశ్నపత్రాలు అందినట్లు విచారణలో శ్రీనివాస్ వెల్లడించగా, అశ్వారావుపేట కళాశాలకే చెందిన ఓ విద్యార్థిని నుంచి తనకు వాట్సప్‌లో ప్రశ్నాపత్రాలు అందినట్లు దుర్గారావు వెల్లడించాడు.
- వరంగల్ వ్యవసాయ కళాశాలకు చెందిన ఓ విద్యార్థిని వాట్సప్‌లో తనకు ప్రశ్నపత్రాలు పంపినట్లు, ప్రశ్నపత్రాల కోసం అశ్వారావుపేట కళాశాలలోని పలువురు విద్యార్థుల నుంచి వసూలు చేసిన రూ.1.40 లక్షల్లో.



.రూ.80 వేలు ఆ విద్యార్థినికి బదిలీ చేసినట్లు అశ్వారావుపేట కళాశాల విద్యార్థినిని అంగీకరించింది.

- వరంగల్ విద్యార్థినిని విచారించినప్పుడు వరంగల్ వ్యవసాయ కళాశాల జూనియర్ అసిస్టెంట్ కార్తిక్ నిర్వాకం బహిర్గతమైంది. జిరాక్స్ తీసే సమయంలో కార్తిక్ ప్రశ్నపత్రాలను ఫొటో తీసి, వాట్సప్‌లో విద్యార్థినికి పంపగా..ఆ విద్యార్థిని ద్వారా వరంగల్, జగిత్యాల, పాలెం, ఆదిలాబాద్, రాజేంద్రనగర్, సిరిసిల్ల, అశ్వారావుపేట కళాశాలల్లోని ఇన్‌సర్వీస్ విద్యార్థులకు చేరినట్లు విచారణ బృందాలు తేల్చినట్టు సమాచారం.

## మిడ్ ఎగ్జామ్స్ సహా..మరిన్ని ప్రశ్నపత్రాలు బయటికి

మూడో సంవత్సరం మొదటి సెమిస్టర్ మిడ్ ఎగ్జామ్స్ ప్రశ్నాపత్రాలు కూడా లీకైనట్లు, సిరిసిల్ల బీజేఆర్ వ్యవసాయ కళాశాలలో పొరుగు సేవల సిబ్బంది అజయ్ వాటిని లీక్ చేసినట్లు అంతర్గత విచారణ బృందం గుర్తించింది. అతని సెల్‌ఫోన్‌ను తనిఖీ చేసే క్రమంలో గతంలో జరిగిన మరికొన్ని సెమిస్టర్ల ప్రశ్నాపత్రాలు అందులో ఉన్నట్లు గుర్తించి విస్తుపోయింది. దీన్నిబట్టి కొన్నేళ్లుగా ఇన్‌సర్వీస్ విద్యార్థులకు సంబంధించిన పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీ కొనసాగి ఉంటుందనే అనుమానాలు బయటపడ్డాయి. సీఐడీ దర్యాప్తులో మరికొందరి పాత్ర బహిర్గతమయ్యే అవకాశాలున్నాయని వర్సిటీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రభాత వెలుగు
సోమవారం | హైదరాబాద్
16.02.2026
www.v6velugu.com

# యూనివర్సిటీల్లో ఖాళీలు నింపాల్సిందే

## 4 నెలల్లో పోస్టులన్నీ భర్తీ చేయాలి

- సుప్రీంకోర్టు డెడ్‌లైన్ నేపథ్యంలో రాష్ట్రాలకు కేంద్రం లేఖ
- స్టేట్‌లో 2,125 టీచింగ్ పోస్టులు ఖాళీ
- కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ లెక్చరర్లతోనే నెట్టుకొస్తున్న ఓయూ సహా అన్ని వర్సిటీలు
- స్టేట్ వర్సిటీల బాధ్యత రాష్ట్రాలదేనని తేల్చిచెప్పిన కేంద్రం



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని సర్కారు యూనివర్సిటీల్లో టీచింగ్ పోస్టుల భర్తీపై మళ్లీ కదలిక వచ్చింది. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో.. ఏండ్ల తరబడి వర్సిటీల్లోని ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం లేఖ రాసింది. సర్కారుతోపాటు ప్రైవేటు వర్సిటీల్లోనూ ఫ్యాకల్టీ ఖాళీలను కేవలం 4 నెలల్లోగా భర్తీ చేయాల్సిందేనని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో వర్సిటీల్లో ఖాళీల భర్తీపై చర్చ మొదలైంది. తెలంగాణలోని 11 గవర్నమెంట్ వర్సిటీల్లో 2,878 పోస్టులకుగానూ 753 మంది మాత్రమే పనిచేస్తున్నారు. చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో 2013లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేశారు.

మిగతా 4లో

### 7 వర్సిటీల్లో ప్రొఫెసర్లే కరువు..

తెలంగాణలోని యూనివర్సిటీల్లో 13 ఏండ్లుగా రిక్రూట్‌మెంట్ లేకపోవడంతో భారీగా ప్రొఫెసర్ల కొరత ఏర్పడింది. కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలుగు వర్సిటీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ, ఆర్జీయూకేటీల్లో ఒక్క రెగ్యులర్ ప్రొఫెసర్ కూడా లేరు. కరీంనగర్ జిల్లాలోని శాతవాహన, నిర్మల్ జిల్లాలోని ఆర్జీయూకేటీలో ప్రొఫెసర్లే కాదు.. చివరికి అసోసియేట్ ప్రొఫెసర్ కూడా ఒక్కరూ లేరు. రెగ్యులర్ ఫ్యాకల్టీ తెలుగు యూనివర్సిటీ, పాలమూరు, జేఎన్ఏఎఫ్ఏయూలో 20లోపే ఉండటం ఆందోళన కలిగించే అంశం. అయితే, పోస్టుల భర్తీకి కాంగ్రెస్ సర్కారు కొంత ప్రయత్నం చేసినా.. నోటిఫికేషన్లు మాత్రం రిలీజ్ కాలేదు.

# యూనివర్సిటీల్లో ఖాళీలు నింపాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో పోస్టులను నింపుతామంటూ కొంత హడావుడి చేసినా.. వివిధ కారణాలతో పెండింగ్‌లో పెట్టారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత కూడా అదే పరిస్థితి. వర్సిటీల్లో ప్రొఫెసర్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే దేశంలోని వర్సిటీలు, ఉన్నత విద్యా సంస్థల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. అన్ని ఉన్నత విద్యా సంస్థల్లోని ఖాళీలను కేవలం 4 నెలల్లోగా భర్తీ చేయాలని ఆర్టికల్ 142 కింద ఆదేశాలు జారీ చేసింది. జనవరి 15న వెలువడిన సుప్రీంకోర్టు తీర్పు కాపీలను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, ఉన్నత విద్యా సంస్థలకు, రెగ్యులేటరీ బాడీలకు పంపామని కేంద్ర విద్యాశాఖ వారం క్రితం లోక్‌సభలో వెల్లడించింది. దీంతో తెలంగాణలోని యూనివర్సిటీల్లో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న రిక్రూట్‌మెంట్‌పై ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### సెంట్రల్ వర్సిటీల్లో 'సీయూ చయాన్'తో..

కేంద్రం తన పరిధిలోని సంస్థల్లో 'మిషన్ మోడ్' పెట్టి వేల పోస్టులు భర్తీ చేస్తున్నది. 2025 అక్టోబర్ నాటికి సెంట్రల్ వర్సిటీలు, ఐఐటీలు, ఎన్ఐటీల్లో మొత్తం 29,979 పోస్టులు భర్తీ చేశామని, ఇందులో 17,494 ఫ్యాకల్టీ పోస్టులే ఉన్నాయని ప్రకటించింది. నియామకాల్లో పారదర్శకత కోసం 'సీయూ చయన్' పోర్టల్ తెచ్చామని తెలిపింది. అయితే, రాష్ట్ర యూనివర్సిటీల భర్తీ ప్రక్రియ తమ పరిధిలోకి రాదని, అక్కడ ఖాళీలను ఆయా స్టేట్ గవర్నమెంట్లదేనని కేంద్రం వెల్లడించింది. మిగిలిన ఖాళీలనూ భర్తీ చేస్తామని పేర్కొన్నది. దీంతో తెలంగాణలోని హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ, మౌలానా ఆజాద్ నేషనల్ వర్సిటీ, ఇఫ్లూ, సమ్మక్క సారక్క గిరిజన వర్సిటీ, ఐఐటీహెచ్‌లోనూ ఖాళీలను భర్తీ చేసే అవకాశాలున్నాయి.

### రిక్రూట్‌మెంట్ ఫైల్ ఎక్కడ?

వర్సిటీల్లో నియామకాల ఫైల్ ప్రస్తుతం ఎక్కడుందనే దానిపై విద్యాశాఖ వర్గాల్లో పెద్ద చర్చే నడుస్తున్నది. వర్సిటీల నుంచి ఖాళీల డేటా విద్యాశాఖకు చేరి చాలా రోజులయింది. వర్సిటీల పాలకమండలి సమావేశాల్లోనూ ఆమోదం లభించింది. ఆఖరికి ఆర్థిక శాఖ నుంచి కూడా క్లియరెన్స్ వచ్చిందని ఉన్నతాధికారులు గతంలోనే ప్రకటించారు. కానీ, ఇంతవరకు నోటిఫికేషన్‌కు మాత్రం మోక్షం కలగలేదు. పోస్టుల భర్తీ ఎప్పుడని వీసీలు అడిగినప్పుడల్లా 'ఫైల్ ప్రస్తుతం సీఎం పేషీలో ఉంది.. సంతకం కాగానే వచ్చేస్తుంది' అని విద్యాశాఖ ఉన్నతాధికారి ప్రతీ మీటింగ్‌లోనూ చెప్తూ వస్తున్నారు. అయితే, వాస్తవానికి ఆ ఫైల్ సీఎంవోకు చేరిందా? లేదా ఇంకా విద్యాశాఖలోనే ఉందా? అనే విషయంలో మాత్రం స్పష్టత కరువైంది.

హైదరాబాద్
బుధవారం 18 -2-2026
ఆంధ్రప్రభ

# ఈ-ఏపీ సెట్‌కు మొబైల్ ఫోన్‌లో దరఖాస్తు

- రేపటినుంచే దరఖాస్తుల స్వీకరణ
- పరీక్ష రాసిన మరుక్షణమే మార్కుల ప్రకటన
- వాటి ద్వారా ర్యాంక్ తెలుసుకునే చాన్స్
- మే 4 నుంచి 11 వరకు ప్రవేశ పరీక్షలు
- ఉదయం, మధ్యాహ్న వేళల్లో కంప్యూటర్ ఆధారిత టెస్ట్
- ఏపీ లో పరీక్షా కేంద్రాల ఎత్తివేత
- ఉన్నత విద్యామండలి చీఫ్ బాలకిష్టారెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్ ,ఆంధ్రప్రభ ముఖ్య ప్రతినిధి:** ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష(ఈఏపీ సెట్ -2026)లో కీలక మార్పులు తీసుకు రానున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి చెప్పారు. గురువారం నుంచి ఈఏపీ సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభవుతున్న సందర్భంగా ఇక్కడి జేఎన్‌టీయూలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంట్లో కూర్చునే ఈఏపీ సెట్ కు దరఖాస్తు చేసుకునేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ సేవా, మీ సేవా కేంద్రాలకు వెళ్ళి అక్కడ డబ్బు, సమయం వృథా చేసుకోకుండా మొబైల్ ఫోన్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా నూతన విధానం ఈ ఏడాది నుంచి అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఈ దఫా పరీక్ష పూర్తయిన వెంటనే కంప్యూటర్ స్క్రీన్‌పై ఎన్ని మార్కులు వస్తాయన్నది తెలిసిపోతుందనీ, ఆ మార్కుల ఆధారంగా ఏ ర్యాంక్ వస్తుందో, ఏ కళాశాలలో, ఏ బ్రాంచ్‌లో ప్రవేశం లభిస్తుందో స్పష్టత వచ్చే అవకాశముంటుందని వారు తెలిపారు.

## రెండు పూటలా పరీక్ష

ఈఏపీ సెట్ లో తొలుత అగ్రికల్చర్,ఫార్మసీ ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మే నెల 4, 5 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటలవరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఇంజనీరింగ్ పరీక్ష మూడు రోజులపాటు జరుగుతుందని మే 9 న ప్రారంభమై 11 వ తేదీతో ముగుస్తుందని ఉదయం, మధ్యాహ్నం వేళల్లో ఆరు సెషన్లలో పరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష రిజిస్ట్రేషన్ ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ విద్యార్థులకు రూ ఐదు వందలుగా నిర్ణయించామని, ఇతర కేటగిరీ వారు రూ తొమ్మిది వందల ఫీజు చెల్లించాలని చెప్పారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ అన్నీ కలిపి దరఖాస్తు చేసుకుంటే రిజర్వ్ కేటగిరీ విద్యార్థులు వెయ్యి రూపాయలు, జనరల్ విద్యార్థులు రూ 1,800 చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 4వ తేదీ వరకు, రూ. 250తో ఏప్రిల్ 10వ తేదీ వరకు, రూ 500తో 15వ తేదీ వరకు, రూ 2,500తో 20వ తేదీ వరకు, రూ 5 వేలతో 24వ తేదీ వరకు, రూ.10 వేలతో మే 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. బాలికలకు తాము నివాసముంటున్న ప్రాంతానికి చేరువలో ఉన్న పరీక్ష కేంద్రాన్ని కేటాయిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని ఒక వేళ ఆ రాష్ట్ర విద్యార్థులు తెలంగాణ ఈఏపీ సెట్‌కు హాజరు కావాలంటే ఈ రాష్ట్రంలోనే పరీక్ష రాయాల్సి ఉంటుందని వివరించారు. ఈఏపీ సెట్‌కు దరఖాస్తు పెట్టుకున్న విద్యార్థులు తాము చేసుకున్న దరఖాస్తు స్టాటస్ తెలుసుకోవాలనుకుంటే రిజిస్ట్రేషన్ నెంబర్,ఇంటర్ హాల్ టికెట్ నెంబర్ నమోదు చేస్తే మొత్తం వివరాలు వస్తాయని చెప్పారు.విద్యార్థులకు ఇంకేమైనా అనుమానాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి నివృత్తి చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్టు చెప్పారు. దరఖాస్తు గడువు తేదీ ముగిశాక అపరాధ రుసుంతో దరఖాస్తు చేసిన విద్యార్థులకు హైదరాబాద్ జోన్‌లో పరీక్ష కేంద్రం కేటాయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జేఎన్టీయూ ఉపకులపతి కిషన్ కుమార్ రెడ్డి, ఈఏపీ సెట్ కన్వీనర్ విజయకుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

THE HINDU
Hyderabad
Wednesday, February 18, 2026
HYDERABAD

# TG EAPCET registration begins tomorrow

The Hindu Bureau
HYDERABAD

Online applications for the Telangana Engineering, Agriculture and Pharmacy Common Entrance Test (TG EAPCET) 2026 will begin on Feb. 19, and continue till April 4, without a late fee.

The test for Agriculture & Pharmacy streams will be held on May 4 and 5, 9 a.m. to 12 noon, and the test for Engineering stream students will be held from May 9 to 11, 3 p.m. to 6 p.m.



Officials of Jawaharlal Nehru Technological University Hyderabad and the Telangana Council of Higher Education address the media at JNTUH, in Hyderabad on Tuesday. SIDDHANT THAKUR

Telangana Engineering, Agriculture and Pharmacy Common Entrance Test 2026 convenor K. Vijaya Kumar Reddy said the registrations via https://eapcet.tgche.ac.in/ was made smartphone compatible.

Further, for provision with a late fee, applications can be submitted by May 2 by paying a fee of ₹10,000.

The application fee for Engineering and Agriculture & Pharmacy stream is ₹500 for students from SC/ST & physically handicapped categories, and ₹900 for all others. For candidates applying both streams, the fee is ₹1,000 and ₹1,800 respectively.

వార్త, హైదరాబాద్, బుధవారం 18, ఫిబ్రవరి 2026

# 2028 ఎప్‌సెట్‌లో సిలబస్ మార్పు

**ఈ యేడాది ఇంటర్ సిలబస్ మారుతున్నందున.. రెండేళ్ల తరువాత ఎప్ సెట్ సిలబస్‌లో మార్పు**

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:** తెలంగాణలో ఎప్‌సెట్‌కి సంబంధించి సిలబస్‌ను 2028లో మార్పు చేయనున్నట్టు ఎప్ సెట్ - 2026 కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరంలో ఇంటర్ మొదటిసంవత్సరంలో సిలబస్‌మార్చుతున్నందు 2027-28 విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సిలబస్‌లో మార్పు చేయనున్నారు. 2028 ఎప్‌సెట్‌లోమారినఇంటర్‌సిలబస్‌తోఎప్‌సెట్‌నునిర్వహించనున్నారు.

బుధవారం । 18 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com



# ఎప్ సెట్ రాసిన వెంటనే ర్యాంకు

**లాగవుట్ అవ్వగానే మార్కుల లెక్క**

- ఈ ఏడాది నుంచే అమలు
- దరఖాస్తులో తప్పులుంటే పట్టేసే సాఫ్ట్‌వేర్
- మొబైల్ నుంచీ అప్లై చేసే అవకాశం.. పరీక్షకు 11 పట్టణాల ఎంపిక
- రేపట్నుంచే ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ
- వెల్లడించిన సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కె.విజయకుమార్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: సాంకేతికతను జోడించి ఈసారి మరింత మెరుగైన రీతిలో ఎప్‌సెట్‌ను నిర్వహిస్తున్నామని సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కె.విజయకుమార్ రెడ్డి తెలిపారు. కంప్యూటర్ లాగవుట్ అయిన వెంటనే మార్కులు డిస్‌ప్లే అవుతాయని తెలిపారు.ఈ మార్కుల ఆధారంగా ఎంత ర్యాంకు వస్తుందో సెట్ పూర్తయిన మరుక్షణమే తెలుసుకోవచ్చని చెప్పారు. దీన్ని ఈ ఏడాది నుంచే ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు. మే నెలలో జరిగే ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష మిగతా 17వ పేజీలో ▶

# ఎప్ సెట్ రాసిన వెంటనే ర్యాంకు

▶ మొదటి పేజీ తరువాయి

(ఎప్‌సెట్)కు ఈ నెల19వ తేదీ నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ నేపథ్యంలో జేఎన్‌టీయూహెచ్‌లో మంగళ వారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్కే మహ మ్మూద్, జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టీకేకే రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, సెట్ ఉప కన్వీనర్ ప్రొఫెసర్ బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు. సెట్‌కు ఏప్రిల్ 4 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తామని, ఇదే నెల 23న హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. రూ. 10 వేల ఫైన్‌తో పరీక్ష మొదలయ్యే రెండు రోజుల ముందు (ఏప్రిల్ 2 వరకూ) దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఆయన ఇంకా ఏం చెప్పారంటే...

**తప్పు చేశారో... ఇట్టే పట్టేస్తుంది!**

ఇంటర్ బైపీసీ విద్యార్థులు అగ్రికల్చర్, ఫార్మసీ సెట్‌కు, ఎంపీసీ విద్యార్థులు ఇంజనీరింగ్ సెట్‌కు మాత్రమే దరఖాస్తు చేయాలి. కానీ ఆన్‌లైన్‌లో ఇందుకు విరుద్ధంగా దరఖాస్తు చేస్తున్నారు. దీనివల్ల ఆఖరి నిమిషంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ఏడాది నుంచి ఈ సమస్య ఉండదు. ఇంటర్ బోర్డ్‌తో సమన్వయం చేసుకుని ఇంటర్ హాల్ టికెట్‌ను ఆన్‌లైన్ ద్వారా సెట్‌కు అనుసంధానం చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థి తప్పు చేస్తే సాఫ్ట్‌వేర్ గుర్తిస్తుంది. ఈ విషయాన్ని విద్యార్థికి చెప్పేందుకు హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. హెల్ప్‌లైన్ నుంచి వెంటనే విద్యార్థి రిజిస్టర్ మొబైల్‌కు ఫోన్ వెళ్తుంది. సెట్‌కు హాజరైన విద్యార్థులు ప్రాథమిక కీ విడుదలవ్వగానే తప్పులుంటే తెలియజేయవచ్చు. అయితే గత ఏడాది మాదిరిగానే ఈసారి ప్రతీ సందేహానికి రూ. 500 చెల్లించాలి. లేవనెత్తిన తప్పు నిజమని తేలితే సొమ్ము వాపస్ ఇస్తారు. విద్యార్థి తన మొబైల్ నుంచే ఏప్‌సెట్ దరఖాస్తు చేసుకునే అవకాశం ఈసారి కొత్తగా కల్పించారు. ఇందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. ఇప్పటి వరకూ విద్యార్థి మీ సేవ కేంద్రం నుంచి దరఖాస్తు చేసేవాళ్ళు. దీనివల్ల కేంద్రం నిర్వాహకుడు దరఖాస్తులు తప్పుగా నింపుతున్నారు. ఇది చివరి నిమిషంలో సమస్యలకు తావిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే మొబైల్ కంపాటబులిటీ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ వీసీగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా తన హయాంలో జరిగిన పురోగతిని వీసీ ప్రొఫెసర్ టీకేకే రెడ్డి వివరించారు.

**ఈ పట్టణాల్లో పరీక్ష**

రాష్ట్రవ్యాప్తంగా 16 పట్టణాల్లో ఏప్‌సెట్ జరుగుతుంది. వీటి పరిధిలో 57 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పరిధిలో నాలుగు జోన్లు ఉంటాయి. ఈ జోన్లల్లో 32 పరీక్ష కేంద్రాలు ఉంటాయి. హైదరాబాద్ (4 జోన్లు), నల్గొండ, కోదాడ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సత్తుపల్లి, కరీంనగర్, సిద్దిపేట, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ పట్టణాల్లో పరీక్ష కేంద్రాలుంటాయి. బాలికలకు ఈసారి సమీపంలోనే పరీక్ష కేంద్రం ఉండేలా జాగ్రత్తలు తీసుకోనున్నారు. ఫైన్‌తో దరఖాస్తు చేసే విద్యార్థులకు హైదరాబాద్‌లో మాత్రమే పరీక్ష కేంద్రాలు ఉంటాయి.

**ఎన్ని మార్కులొస్తే ఏ ర్యాంకు (2025వ సంవత్సరం ప్రామాణికం)**

| మార్కులు (పైన) | ఇంజనీరింగ్ (లోపు) ర్యాంకు | అగ్రి, ఫార్మా (లోపు) ర్యాంకు |
|---|---|---|
| 80 | 2613 | 2726 |
| 75 | 2614-3995 | 2727-4628 |
| 70 | 3996-6104 | 4629-7182 |
| 65 | 6105-9226 | 7183-10536 |
| 60 | 9227-14418 | 10537-15011 |
| 55 | 14419-24028 | 15012-21744 |
| 50 | 24029-44121 | 21745-32151 |
| 45 | 44122-82343 | 32152-46572 |
| 40 | 82344-135452 | 46573-61764 |

బుధవారం । 18 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com



# మనోడు.. పగోడు ఇదో ఫీజుల గోడు!

**వివాదాస్పదమవుతున్న ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులు**

**అధికార పార్టీకి చెందినవారివి పెంచి.. విపక్ష పార్టీలకు చెందినవారివి తగ్గించారంటూ ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల ఆరోపణ**

**న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్న వైనం**

సాక్షి, హైదరాబాద్: ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల ఫీజుల వ్యవహారం వివాదాస్పదమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. కొన్ని కాలేజీలకు ఫీజులు తగ్గిస్తూ, మరికొన్ని కాలేజీలకు పెంచుతూ రూపొందించిన ప్రతిపాదనలు పలు ఆరోపణలకు దారి తీస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారం తెలంగాణ ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ (ఎఫ్ఆర్సీ) నిర్ణయాలకు విరుద్ధంగా ఉన్నాయని కాలేజీల యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. ఫీజులను రాజకీయ కోణంలో చూశారని, స్వతంత్ర ప్రతిపత్తి గల

మిగతా 2వ పేజీలో ▶

# ..ఇదో ఫీజుల గోడు

▶ మొదటి పేజీ తరువాయి

ఎఫ్ఆర్సీని లెక్కజేయలేదని అంటున్నాయి. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాయి. ప్రతీ మూడేళ్లకోసారి కాలేజీల ఫీజులను ఎఫ్ఆర్సీ సమీక్షిస్తుంది. 2025–28 సంవత్సరానికి సంబంధించి అన్ని కాలేజీల ఆడిట్ నివేదికలను ఎఫ్ఆర్సీ పరిశీలించి ఫీజుల ప్రతిపాదనలను ప్రభుత్వానికి గత ఏడాది పంపింది. దీనిపై సంతృప్తి చెందని ప్రభుత్వం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి నేతృత్వంలో కమిటీని వేసింది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు మార్గదర్శకాలు రూపొందించింది. దీని ఆధారంగా మరోసారి కాలేజీ యాజమాన్యాలతో ఎఫ్ఆర్సీ చర్చించి గత డిసెంబర్‌లో కొత్త ఫీజుల ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది. 2025–26 నుంచే కొత్త ఫీజులు అమలు కావా ల్సి ఉంది. ఇది జరగకపోవడంతో కాలేజీలు కోర్టును ఆశ్రయించాయి. తాజాగా ఫీజులు నిర్ధారణ చేస్తూ ప్రభుత్వం కోర్టుకు నివేదిక సమర్పించింది.

**70 కాలేజీల్లో పాతవే...:** రాష్ట్రంలో 157 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. వీటిల్లో 70 కాలేజీల్లో పాత ఫీజులే ఉంచారు. 63 కాలేజీల్లో ఫీజులు పెంచారు. 19 కాలేజీల్లో ఫీజులకు కోత పెట్టారు. ఐదు కాలేజీలు ఫీజుల ప్రతిపాదనలను ఎఫ్ఆర్సీ ముందు పెట్టలేదు. ఇవి మూత పడినట్టుగా భావిస్తున్నారు. అయితే, అధికార పార్టీకి చెందినవారి కాలేజీల ఫీజులను పెంచి.. విపక్ష పార్టీకి చెందినవారి ఫీజులు తగ్గించారని సంఘాల నాయకులు చెబుతున్నారు.

**ఫీజులు తగ్గిన కాలేజీలు ఇలా...**

| కళాశాల | తగ్గించిన ఫీజు |
|---|---|
| నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ | 45,000 |
| గురునానక్ | 43,000 |
| అనురాగ్ గ్రూప్ | 35,100 |
| సీఎమ్మార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 31,900 |
| సీఎమ్మార్ టెక్నికల్ క్యాంపస్ | 25,300 |
| మహవీర్ | 25,000 |
| సీఎమ్మార్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ | 23, 800 |
| మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఫర్ విమెన్ | 22,700 |
| అర్జున్ కాలేజీ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ | 22,000 |
| విద్యాజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 19,800 |
| ఎంఎల్ఆర్ఐటీ | 19,800 |
| ఏఆర్ మహవీర్ కాలేజీ | 15,000 |
| మర్రి లక్ష్మణరెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ | 11,500 |
| మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ | 10,200 |
| సెయింట్ మార్టిన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ | 9,200 |
| సీఎమ్మార్ ఇంజనీరింగ్ కాలేజీ | 5,000 |

# 'ఫీజు బకాయిలపై గణాంకాలివ్వండి'

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలకు చెల్లించాల్సిన బకాయిలపై పూర్తి గణాంకాలను సమర్పించాలని సర్కార్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ మార్చి 10కి వాయిదా వేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీతో పాటు మైనారిటీ విద్యార్థుల ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద తమకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కేశవ్ మెమోరియల్ సహా పలు కళాశాలలు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఈవీ వేణుగోపాల్ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ వాదనలు వినిపిస్తూ.. ఇంజనీరింగ్ కళాశాలలకు సుమారు రూ.1,500 కోట్ల ట్యూషన్ ఫీజు బకాయిలను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఒక ప్రైవేట్ వ్యక్తి నుంచి ఇంత పెద్ద మొత్తాలు రావాల్సి ఉంటే కోర్టులు అతన్ని డిఫాల్టర్‌గా పేర్కొని, శిక్షించేవన్నారు. చెల్లింపులపై టోకెన్లు జారీ చేసిన తర్వాత కూడా ఐదేళ్లయినా విడుదల చేయడం లేదన్నారు. ఒక్క కేశవ్ మెమోరియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకే రూ.56 కోట్లు బకాయి చెల్లించాల్సి ఉందని తెలిపారు. 2024లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులకు బడ్జెట్ ఆమోదం ఉందని, అనుమతి పొందిన తర్వాత చెల్లించకపోవడం సబబు కాదన్నారు. పిటిషనర్లు సమర్పించిన గణాంకాలు సరైనవి కావని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. వాస్తవ గణాంకాలను అందజేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణ వాయిదా వేశారు.

ఈనాడు
బుధవారం ఫిబ్రవరి 18, 2026

## ఎప్‌సెట్ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చు

- తేడా ఉంటే హెల్ప్ డెస్క్ నుంచి ఫోన్ చేస్తాం
- కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ దరఖాస్తు స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా, రిజిస్ట్రేషన్ సంఖ్యను పోగొట్టుకున్నప్పటికీ మళ్లీ పొందేలా కొత్త సదుపాయాలను అందుబాటులోకి తెచ్చినట్లు కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి వెల్లడించారు. దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల 19 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వీసీ టీకేకే రెడ్డి తదితరులతో కలిసి మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 'ఈసారి ఫోన్ ద్వారానూ ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేసుకునే వీలు కల్పిస్తున్నాం. హెల్ప్‌డెస్క్ నుంచి విద్యార్థులకు ఫోన్‌చేసి ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దే ఏర్పాట్లు చేశాం. హైదరాబాద్‌లో పరీక్ష రాసే అమ్మాయిలకు వారి చిరునామాకు వీలైనంత దగ్గరలో పరీక్ష కేంద్రాలు కేటాయిస్తాం. ఈసారి పరీక్ష రాసిన వెంటనే ప్రాథమిక 'కీ' ఆధారంగా మార్కులు స్క్రీన్‌పై కన్పించే ఏర్పాట్లుచేశాం' అని కె.విజయకుమార్‌రెడ్డి వివరించారు. టీకేకే రెడ్డి మాట్లాడుతూ, త్వరలోనే 45 మంది బోధన సిబ్బందికి పదోన్నతులు వస్తాయని తెలిపారు. వర్సిటీకి చెందిన పాలేరు, సిరిసిల్ల, వనపర్తి, మహబూబాబాద్ కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వాన్ని రూ.వెయ్యి కోట్లు అడిగామన్నారు. సమావేశంలో విద్యామండలి ఉపాధ్యక్షులు పురుషోత్తం, మహమూద్ అలీ, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఎప్‌సెట్ కోకన్వీనర్ బాలూనాయక్ పాల్గొన్నారు.

## ఫీజు బకాయిల వివరాలివ్వండి: హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు బకాయిల వివరాలు సమర్పించాలంటూ ప్రభుత్వానికి మంగళవారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఇవ్వాల్సిన మొత్తాన్ని చెల్లించకపోవడంతో పలు కాలేజీలు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్ మంగళవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.1,500 కోట్లు కేటాయించినా ఇప్పటివరకు విడుదల చేయలేదన్నారు. దీంతో న్యాయమూర్తి పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను మార్చి 10కి వాయిదా వేశారు.

## 70 ఇంజినీరింగ్ కళాశాలల్లో పాత ఫీజులే

- మొత్తం 152 కళాశాలల ఫీజు ఖరారు.. త్వరలో విద్యాశాఖ జీఓ జారీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) షాక్ ఇవ్వనుంది. 70 కళాశాలల్లో పాత ఫీజులను కొనసాగించడంతోపాటు..19 కళాశాలల్లో ఇప్పుడున్న ట్యూషన్ ఫీజుల్లో కోత విధించనుంది. అదే సమయంలో 63 కళాశాలలు ఫీజులు పెంచుకునేందుకు అనుమతి దక్కనుంది. అందులో నారాయణమ్మ కళాశాలకు గరిష్ఠంగా రూ.62 వేలు పెంచుకునేందుకు, మిగిలిన కళాశాలలు స్వల్పంగా పెంచుకునేందుకు అనుమతి లభించనుంది. మొత్తంగా 152 కళాశాలల ఫీజులను ఖరారు చేస్తూ..సంబంధిత జాబితాను టీఏఎఫ్ఆర్‌సీ కొన్నాళ్ల క్రితం ప్రభుత్వానికి సమర్పించింది. ఆ వివరాలు తాజాగా బహిర్గతమయ్యాయి. విద్యాశాఖ జీఓ జారీచేస్తే ప్రస్తుత విద్యా సంవత్సరం(2025-26) నుంచి కొత్త ఫీజులు అమల్లోకి రానున్నాయి. అవి 2025-28 వరకు(బ్లాక్ పీరియడ్‌కు) వర్తించనున్నాయి.

పూర్తి వివరాలు www.eenadu.net లో

www.manatelangana.news

మన తెలంగాణ

బుధవారం 18, ఫిబ్రవరి 2026

# రేపటి నుంచి ఎప్‌సెట్ దరఖాస్తులు ప్రారంభం

- మొబైల్ ద్వారా దరఖాస్తు చేసుకునే సౌకర్యం
- తప్పులు దొర్లితే సరిచేసుకోవడానికి ఎడిట్ ఆప్షన్
- ఎప్‌సెట్ కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టిజిఎప్‌సెట్(ఎప్‌సెట్) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం(ఫిబ్రవరి 19) నుంచి ప్రారంభమవుతుందని కన్వీనర్, జెఎన్‌టియుహెచ్ రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది విద్యార్థుల సౌకర్యార్థం మొట్టమొదటిసారిగా మొబైల్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జెఎన్‌టియుహెచ్‌లో మంగళవారం ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, విసి కిషన్ కుమార్, రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఎప్‌సెట్ ప్రవేశ పరీక్షలకు సంబంధించి పలు కీలక మార్పులను కన్వీనర్ వివరించారు. మే 4 నుంచి 11 వరకు ఎప్‌సెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు.. మే 9 నుంచి 11 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో పరీక్షలు ఉంటాయని అన్నారు. ఎప్‌సెట్ దరఖాస్తులు సహా పరీక్షల వరకు ఎలాంటి తప్పులు దొర్లకుండా పూర్తి స్థాయి లో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రిజిస్ట్రేషన్ స మయంలో తప్పులు దొర్లితే విద్యార్థులు ఎడిట్ ఆప్షన్ ఉంటుందని వెల్లడించారు. ఇంటర్ బోర్డు నుంచి తాము వివరాలు తీసుకున్నామని విద్యార్థులు స్ట్రీమ్ తప్పుగా పెడితే హెల్ప్ డెస్క్ నుంచి సమాచారం ఇస్తామన్నారు. ఈసారి సెట్‌ల దరఖాస్తు ఫీజుల్లో ఎటువంటి మార్పు లేదని చెప్పారు.



## పరీక్ష పూర్తయిన వెంటనే మార్కులు డిస్‌ప్లే

ఎప్‌సెట్‌లో ఈసారి పరీక్ష ముగిసిన వెంటనే విద్యార్థి సాధించిన ప్రిలిమినరీ మార్కులు కంప్యూటర్ స్క్రీన్‌పై కనిపించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనివల్ల ఫలితాల వరకు వేచి చూడకుండానే విద్యార్థులు తమ సుమారు ర్యాంకును అంచనా వేసుకోవచ్చని పేర్కొన్నారు. దీని ద్వారా విద్యార్థులు గతేడాది ర్యాంక్‌లతో పోల్చి తమకి సుమారు ఏ ర్యాంక్ రావచ్చన్న విషయాన్ని అంచనా వేసుకోవచ్చు. తద్వారా విద్యార్థుల్లో కొంతవరకు ఆందోళన తగ్గుతుంది.

## అవసరమైన వైద్య సహాయం

ఎప్‌సెట్ పరీక్షా కేంద్రాల్లో డయాబెటిస్, జ్వరం వంటి ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు అవసరమైన వైద్య సాయం అందించేలా స్టూడెంట్ ఫ్రెండ్లీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి తమ ఆరోగ్య సమస్యల సమాచారం అందజేయాలని తెలిపారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, బుధవారం 18 ఫిబ్రవరి 2026

## 2028లో ఎప్‌సెట్ సిలబస్ మార్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ సిలబస్ 2028లో మారనున్నది. ఇంటర్ సిలబస్ మారనుండగా, ఆయా సిలబస్ ఆధారంగా ఎప్‌సెట్ సిలబస్‌ను సైతం మార్చనున్నారు. 2026-27లో ఇంటర్ ఫస్టియర్ సిలబస్ మారనున్నది. 2027-28లో సెకండియర్ సిలబస్‌ను మార్చనున్నారు. ఈ నేపథ్యంలో 2028లో ఎప్‌సెట్ సిలబస్ మారుతుందని ఎప్‌సెట్ -26 కన్వీనర్ ప్రొఫెసర్ కే విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ సిలబస్‌ను గరిష్ఠంగా 30% మార్చేందుకు ఇంటర్‌బోర్డు ఇప్పటికే రంగం సిద్ధం చేసింది. మారిన సిలబస్ ఎప్‌సెట్ పరీక్షలోనూ ఉంటుంది.

# బీటెక్ ఫీజుల్లో భారీగా కోత

- బీఆర్‌ఎస్ నేతల కాలేజీలే టార్గెట్
- పాత ఫీజులను కూడా తగ్గించిన సర్కార్
- 19 కాలేజీల్లోనే ఫీజుల తగ్గింపు
- మరో 63 కాలేజీల్లో ఫీజుల పెంపు
- 70 కాలేజీల్లో పాత ఫీజులే ఖరారు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తున్నది. బీటెక్ కోర్సుల ఫీజులను భారీగా తగ్గించనున్నది. ఏకంగా ఇదివరకు అమలైన పాత ఫీజులకు కోతపెట్టింది. ఫీజులు తగ్గించిన కాలేజీల్లో అత్యధికం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల కాలేజీలే ఉన్నాయి. బీఆర్‌ఎస్ నేతల కాలేజీలను టార్గెట్ చేసుకుని మరీ ఫీజులు తగ్గించారు. మొత్తం 19 కాలేజీల్లో ఫీజులు తగ్గించగా 15 వరకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల కాలేజీలే ఉన్నాయి. ఇందులో మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన విద్యాసంస్థలున్నాయి. అనురాగ్ విద్యాసంస్థల కాలేజీలకు రూ. 35,100 వరకు తగ్గించారు. ఇవేకాక నల్ల మల్లారెడ్డి కాలేజీ ట్యూషన్ ఫీజును ఏకంగా రూ. 45వేలు తగ్గించారు. గురునానక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫీజును రూ. 43వేలకు కోతపెట్టారు. ఈ విషయం చివరికి హైకోర్టుకు చేరింది. విద్యాసంవత్సరం ముగింపునకు చేరుకున్నా ప్రభుత్వం ఫీజులను ఖరారుచేయకపోవడంతో కొన్ని యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఇదే విషయం కోర్టు విచారణలో ఉంది. రాష్ట్రంలో మొత్తం 157 ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయి. 2025 - 28 విద్యాసంవత్సరానికి ఫీజుల సవరణకు తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్‌ఆర్సీ) ఓ నివేదికను సిద్ధం చేసి సర్కార్‌కు సమర్పించింది. ఓ ఐదు కాలేజీల ఫీజుల సవరణకు ప్రతిపాదనలు సమర్పించలేదు. అంటే ఇవి మూతపడ్డట్టే లెక్క. కాగా 63 కాలేజీల్లో ఫీజులను పెంచారు. మరో 70 కాలేజీల్లో పాత ఫీజులే కొనసాగించారు.

### ఫీజులు తగ్గిన కాలేజీలు

| కాలేజీ | తగ్గించిన ఫీజులు |
|---|---|
| నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ | 45,000 |
| గురునానక్ | 43,000 |
| అనురాగ్ గ్రూప్ | 35,100 |
| సీవీఎమ్మార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 31,900 |
| సీఎమ్మార్ టెక్నికల్ క్యాంపస్ | 25,300 |
| మహావీర్ | 25,000 |
| సీఎమ్మార్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ | 23, 800 |
| మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ ఫర్ విమెన్ | 22,700 |
| అర్జున్ కాలేజీ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ | 22,000 |
| విద్యాజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 19,800 |
| ఎంఎల్‌ఆర్‌ఐటీ | 19,800 |
| ఏఏఆర్ మహావీర్ కాలేజీ | 15,000 |
| మర్రి లక్ష్మణరెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ | 11,500 |
| మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ | 10,200 |
| సెయింట్ మార్టిన్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ | 9,200 |
| సీఎమ్మార్ ఇంజినీరింగ్ కాలేజీ | 5,000 |

### కాంగ్రెస్ నేతల కాలేజీల్లో పెంపు

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలకు చెందిన కాలేజీల్లో భారీగా ఫీజులు పెంచబోతున్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి చెందిన బ్రిలియంట్ కాలేజీలో ఫీజును రూ. 9,200కు పెంచారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కాలేజీలో, జనగామ నుంచి పోటీచేసిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాలేజీలో రూపాయి కూడా తగ్గించలేదు. ఈ కాలేజీల్లో పాత ఫీజులనే సిఫారసు చేశారు. తీగల కృష్ణారెడ్డి కాలేజీలో రూ. 14,500 పెంచేందుకు ప్రతిపాదించారు. ఇక కొన్ని కాలేజీల్లో అయితే భారీగా ఫీజులు పెంచారు. 10 కాలేజీల్లో గరిష్ఠంగా రూ. 62వేలు, కనిష్ఠంగా రూ.21,200 పెంచారు. జీ నారాయణమ్మ కాలేజీ ఫీజును ఒకేసారి రూ.62వేలు పెంచాలని నిర్ణయించారు. వాసవీ కాలేజీ ఫీజును రూ.35వేలు, గోకరాజు రంగరాజు కాలేజీలో రూ. 30,500, శ్రీదేవి మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో రూ. 27వేలు, కేశవ్ మెమోరియల్ కాలేజీలో రూ.26,200, వీఎన్నార్ విజ్ఞానజ్యోతిలో రూ, 24,600 పెంచేందుకు టీఏఎఫ్‌ఆర్సీ సిఫారసు చేసింది.

# రేపటి నుంచి టీజీఎప్‌సెట్ రిజిస్ట్రేషన్లు

**మొబైల్ ఫోన్ నుంచి దరఖాస్తు చేసుకునే సౌకర్యం**

**ఏప్రిల్ 4 వరకు లేట్ ఫీజు లేకుండా దరఖాస్తులు**

**మే లో పరీక్షలు : ఈఏపీసీఈటీ 2026 కన్వీనర్ డా. విజయ్ కుమార్ రెడ్డి**



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీఈఏపీసీఈటీ)-2026 రిజిస్ట్రేషన్లు ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్నట్టు ఈఏపీసీఈటీ 2026 కన్వీనర్ డా. విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. లేట్ ఫీజు లేకుండా దరఖాస్తులను ఏప్రిల్ 4 వరకు అధికారిక వెబ్‌సైట్ https://eapcet.tgche.ac.in ద్వారా సమర్పించవచ్చన్నారు. మంగళవారం కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూహెచ్‌లో ఆడిటోరియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఈసారి వెబ్‌సైట్‌ను స్మార్ట్‌ఫోన్‌కు అనుకూలంగా రూపొందించినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఇంటర్నెట్ సెంటర్లకు వెళ్లాల్సిన ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మొబైల్ ఫోన్ ద్వారానే దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఇంజినీరింగ్ లేదా అగ్రికల్చర్/ఫార్మసీ స్ట్రీమ్‌లకు విడిగా దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు రూ.900 (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.500) చెల్లించాలని, రెండు స్ట్రీమ్‌లకు కలిపి దరఖాస్తు చేయాలనుకుంటే రూ.1,800 (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.1,000) చెల్లించాలని తెలిపారు. రూ.250 లేట్ ఫీజుతో ఏప్రిల్ 10 వరకు, రూ.500 లేట్ ఫీజుతో ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే రూ.2,500 లేట్ ఫీజుతో ఏప్రిల్ 20 వరకు, రూ.5,000 లేట్ ఫీజుతో ఏప్రిల్ 24 వరకు అవకాశం ఉంటుందన్నారు. అదనంగా రూ.10,000 లేట్ ఫీజుతో మే 2 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఈసారి కల్పించినట్టు తెలిపారు. ఇక ఏప్రిల్ 23 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌ల పరీక్షలు మే 4, 5 తేదీల్లో, ఇంజినీరింగ్ పరీక్షలు మే 9, 10, 11 తేదీల్లో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం 3 నుంచి సా.6 వరకు రెండో షిఫ్ట్ నిర్వహిస్తామన్నారు. పరీక్ష ముగిసిన వెంటనే అభ్యర్థులు సాధించిన మార్కులను ప్రాథమిక కీ ఆధారంగా వారి స్క్రీన్‌లపై ప్రదర్శిస్తారన్నారు. అయితే తుది కీ ప్రకారం సాధించిన నార్మలైజ్డ్ మార్కుల ఆధారంగా ర్యాంకులు కేటాయించనున్నట్టు కన్వీనర్ స్పష్టం చేశారు.

## కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష

పరీక్షలను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్టు తెలిపారు. పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీటీ)లో నిర్వహించనున్నామని, అభ్యర్థులు ముందస్తు ప్రణాళికతో సిద్ధమవ్వాలని సూచించారు. హాల్ టికెట్‌తో పాటు ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరి అని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబోమని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నాలుగు జోన్లు సహా నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి, కరీంనగర్, సిద్ధిపేట, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నిజామాబాద్, వరంగల్ తదితర ప్రాంతాల్లో మొత్తం 16 జోన్లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీజీసీహెచ్‌ఈ) చైర్మెన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వీసీ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మెన్-క్ష్మ ప్రొఫెసర్ ఇ. పురుషోత్తం, వైస్ చైర్మెన్-క్ష్మక్ష్మ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్, జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, టీజీసీహెచ్‌ఈ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, ఈఏపీసీఈటీ-2026 కో-కన్వీనర్ డాక్టర్ బి. బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బుధవారం | హైదరాబాద్
18.02.2026
www.v6velugu.com
ప్రభాత వెలుగు



70 కాలేజీల్లో
పాత ఫీజులే!
- ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులు ఫిక్స్
- ప్రభుత్వానికి టీఏఎఫ్ఆర్‌సీ నివేదిక.. త్వరలోనే జీవో
- ఓ కాలేజీలో అత్యధికంగా 62వేలు.. అత్యల్పంగా రూ.50 పెరిగిన ఫీజు
- సీబీఐటీలో అత్యధికం రూ. 1.83 లక్షలు ఫీజు

# 70 కాలేజీల్లో పాత ఫీజులే!

## ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులు ఫిక్స్

- 2025–2028 అకాడమిక్ ఇయర్లకు ఫీజులు ఖరారు
- ప్రభుత్వానికి టీఏఎఫ్ఆర్‌సీ నివేదిక.. త్వరలోనే జీవో
- ఓ కాలేజీలో అత్యధికంగా 62వేలు.. అత్యల్పంగా రూ.50 పెరిగిన ఫీజు
- సీబీఐటీలో అత్యధికం.. రూ. 1.83 లక్షలు ఫీజు



**హైదరాబాద్, వెలుగు:** ప్రైవేటు ఇంజినీరింగ్ ఫీజుల పంచాయితీ తేలింది. రాబోయే మూడేండ్ల 2025-2028 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజులను తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) ఫైనల్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక అందజేయగా.. త్వరలోనే అధికారిక జీవో విడుదల కానుంది. అయితే ఈసారి ఫీజుల పెంపులో సర్కారు కఠినంగా వ్యవహరించింది. ప్రైవేటు కాలేజీల్లో ఫీజుల పెంపును సాధ్యమైనంత వరకూ కట్టడి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 70 కాలేజీల్లో పాత ఫీజులనే యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించగా, 63 కాలేజీల్లో ఫీజులను పెంచారు. మరో 19 కాలేజీల్లో మాత్రం గతంలో కంటే ఫీజులు తగ్గించారు.

రాష్ట్రవ్యాప్తంగా 157 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. ఈ ఏడాది ఇంజినీరింగ్ కాలేజీల్లో 2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాలకుగానూ కొత్త ఫీజులను టీఏఎఫ్ఆర్సీ ఖరారు చేయాల్సి ఉంది. ప్రైవేటు కాలేజీల ఆదాయ, వ్యయాలకు అనుగుణంగా ఆయా కాలేజీల్లో ఫీజులను గతంలోనే ప్రిలిమినరీగా ఫైనల్ చేసింది. దీనిలో దాదాపు అన్ని కాలేజీల్లోనూ పదిశాతం నుంచి 30శాతం మేర పెంచినట్టు తెలిసింది. దీనిపై సర్కారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే ఈ విద్యాసంవత్సరం పాత ఫీజులే ఉంటాయని ఏకంగా ప్రభుత్వం జీవో రిలీజ్ చేసింది. దీనిపై కొందరు కోర్టుకు పోవడంతో ఫీజులను ఖరారు చేయాలని ప్రభుత్వానికి న్యాయస్థానం సూచించింది. ఈ క్రమంలోనే కాలేజీల ఆదాయ వ్యయాలతో పాటు అకడమిక్ అంశాలను పరిగణనలోకి తీసుకొని ఫీజులను ఫైనల్ చేసి ప్రభుత్వానికి పంపింది. దీనిపై అధికారికంగా జీవో రావాల్సి ఉంది.

**19 కాలేజీల్లో తగ్గిన ఫీజులు**

దాదాపు సగం ఇంజినీరింగ్ కాలేజీల్లో గత బ్లాక్ పీరియడ్ 2022లో నిర్ణయించిన ఫీజులే... మరో మూడేండ్లు కంటిన్యూ కానున్నాయి. టీఏఎఫ్ఆర్సీ ఫీజుల నిర్ణయంతో ఆడిట్ లెక్కలతో పాటు అకాడమిక్ అంశాలనూ పరిగణలోకి తీసుకోవడంతో ఏకంగా 70 కాలేజీల్లో పాత ఫీజులే కొనసాగిస్తున్నారు. దీంతో ఆయా కాలేజీల్లో చదివే విద్యార్థులపై ఎలాంటి అదనపు భారం పడబోదు. ప్రధానంగా వర్ధమాన్ కాలేజీ (1.40లక్షలు), ఎంజే కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ (1.25లక్షలు), ఏసీఈ ఇంజినీరింగ్ కాలేజీ(1.10లక్షలు), శ్రీఇందు కాలేజీ (1.15 లక్షలు), జేబీఐటీ (1.10 లక్షలు), శ్రేయాస్ ఇనిస్టిట్యూట్ (1.06లక్షలు), వాగ్దేవి కాలేజీ వరంగల్ (1.05లక్షలు), మాతృశ్రీ ఇంజినీరింగ్ కాలేజీ (లక్ష), భారత్ ఇనిస్టిట్యూట్, అనురాగ్ ఇంజినీరింగ్ కాలేజీ, ఏవీఎన్ ఇనిస్టిట్యూట్, స్టాన్లీ ఉమెన్స్ కాలేజీ తదితర వాటిలో 2022లో ఉన్న ఫీజులే కంటిన్యూ కానున్నాయి. మరోపక్క, 19 కాలేజీల్లో గతం కంటే ఫీజులు తగ్గడం గమనార్హం. నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో ఏకంగా 45వేల ఫీజు, గురునానక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో 43వేలు, అనురాగ్ వర్సిటీలో రూ.35వేల ఫీజు, సీఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో రూ.31,900 తగ్గింది.

**63 కాలేజీల్లో పెరిగినయ్..**

ఈ సారి కేవలం 63 కాలేజీల్లో ఫీజులు పెంపునకు సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అత్యధికంగా నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉమెన్స్ కాలేజీలో గత బ్లాక్ పీరియడ్‌లో (2022) రూ. లక్ష ఉన్న ఫీజును.. ఇప్పుడు ఏకంగా రూ.1.62 లక్షలకు పెంచారు. అంటే ఒక్కో విద్యార్థిపై రూ. 62 వేల అదనపు భారం పడింది. అయితే, 2019 బ్లాక్ పీరియడ్‌లో 1.22 లక్షల ఫీజున్న కాలేజీని 2022లో లక్షకు తగ్గించారనీ, ప్రస్తుతం దాన్ని పెంచినట్టు అధికారులు చెప్తున్నారు. అయితే, ఒకేసారి 62 శాతం ఫీజు పెంచడం గమనార్హం. వాసవి కాలేజీలో రూ.35వేలు, గోకరాజు గంగరాజు కాలేజీలో రూ.30,500, శ్రీదేవి ఉమెన్స్ కాలేజీలో రూ.27వేలు, కేశవ్ మెమోరియల్ కాలేజీ( నారాయణగూడ)లోరూ.26,200 ఫీజు పెరిగింది. అత్యల్పంగా స్వామి వివేకానంద ఇనిస్టిట్యూట్ లో కేవలం రూ.50 పెరగ్గా, మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో రూ.200, గీతాంజలి కాలేజీలో రూ.వెయ్యి ఫీజు పెరిగింది. అయితే, 35 కాలేజీల్లో పదివేల కంటే తక్కువ ఫీజు పెరిగింది.

**కొన్ని కాలేజీల్లో(2025–28) ఫీజులు ఇలా..**

| కాలేజీ | ఫీజు |
|---|---|
| సీబీఐటీ (గండిపేట) | రూ. 1,83,000 |
| వాసవి (హైదరాబాద్) | రూ. 1,75,000 |
| ఎంజీఐటీ (గండిపేట) | రూ. 1,67,000 |
| సీవీఆర్ (ఇబ్రహీంపట్నం) | రూ.1,63,000 |
| జి. నారాయణమ్మ (షేక్‌పేట) | రూ. 1,62,000 |
| గోకరాజు గంగరాజు | రూ.1,60,500 |
| వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి | రూ.1,59,600 |
| కిట్స్ –(వరంగల్) | రూ.1,46,200 |
| బీవీరాజు ఇనిస్టిట్యూట్ | రూ.1,46,600 |

# ఫీజు బకాయిల వివరాలివ్వండి

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీలకు చెల్లించాల్సిన ఫీజు బకాయిల వివరాలను సమర్పించాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద బకాయిలను చెల్లించకపోవడంతో కేశవ్ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో పాటు ఇతర కాలేజీలు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ వేణుగోపాల్ మంగళవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదిస్తూ..ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు కేటాయించినా, కాలేజీలకు విడుదల చేయలేదన్నారు.

ఆంధ్రజ్యోతి

# పరీక్ష ముగిసిన వెంటనే స్క్రీన్‌పై మార్కులు

**గత రెండేళ్ల సరళి ఆధారంగా ర్యాంకుల జాబితా కూడా..**

ఎప్‌సెట్-2026 దరఖాస్తు, పరీక్ష నిర్వహణలో మార్పులు

మొబైల్ ఫోన్ ద్వారా అప్లై చేసుకునే అవకాశం

దరఖాస్తులో తప్పులుంటే హెల్ప్‌లైన్ కేంద్రం నుంచి సమాచారం

రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



ఎప్‌సెట్-2026 కన్వీనర్ విజయకుమార్ రెడ్డి

## ఇంజనీరింగ్ ఫీజు బకాయిలపై వివరాలు ఇవ్వండి

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఇంజినీరింగ్ కాలేజీలకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలపై వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. తమకు రావాల్సిన బకాయిలకు సంబంధించి టోకెన్లు జారీ అయినప్పటికీ ఇప్పటికీ నిధులు విడుదల కావడం లేదంటూ కేశవ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ ఈవీ వేణుగోపాల్ ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం.. మొత్తం బకాయిల వివరాలు తెలియజేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేస్తూ విచారణను రెండువారాలకు వాయిదా వేసింది.

# పరీక్ష పూర్తవ్వగానే స్క్రీన్‌పై మార్కులు

**గత రెండేళ్ల సరళి ఆధారంగా ర్యాంకుల జాబితా కూడా.. ఎప్‌సెట్-2026లో నూతన విధానం**

- మొబైల్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం
- దరఖాస్తు, పరీక్ష నిర్వహణలో వినూత్న మార్పులు
- ఎప్‌సెట్ కన్వీనర్ విజయకుమార్ రెడ్డి వెల్లడి
- గురువారం నుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎప్‌సెట్-2026 దరఖాస్తు ప్రక్రియతోపాటు పరీక్షల నిర్వహణలో వినూత్న మార్పులకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఎప్‌సెట్ పరీక్షకు హాజరైన విద్యార్థులు తమకు ఎన్ని మార్కులు వస్తాయనే దాని కోసం ఇకపై ఫలితాల ప్రకటన వరకు వేచి ఉండాల్సిన పని లేదు. పరీక్ష సమయం ముగిసిన వెంటనే విద్యార్థుల కంప్యూటర్ స్క్రీన్‌పై వారికి వచ్చే మార్కులు కనిపిస్తాయి. ప్రాథమిక కీ ఆధారంగా మార్కులు కనిపిస్తాయి. అంతేకాక, ఆ మార్కులకు ఎంత ర్యాంకు రావొచ్చు అనే విషయాన్ని కూడా విద్యార్థులు తెలుసుకోవచ్చు. ఇందుకోసం ఎప్‌సెట్ వెబ్‌సైట్‌లో గత రెండేళ్ల ఫలితాల ఆధారంగా ర్యాంకుల అంచనా జాబితాను అందుబాటులో ఉంచనున్నారు. ఇక, దరఖాస్తు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ మొబైల్ ఫోన్‌లోనే విద్యార్థులు తమ దరఖాస్తులను పూర్తి చేసి సమర్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ నూతన మార్పులకు సంబంధించిన వివరాలను ఎప్‌సెట్-2026 కన్వీనర్ విజయకుమార్ రెడ్డి.. జేఎన్‌టీయూలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి, జేఎన్‌టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఎప్‌సెట్ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ మొబైల్ ఫోన్ ద్వారానే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసేందుకు వీలుగా ఎప్‌సెట్ అధికారులు ఈసారి మొబైల్ అడాప్టివ్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఈ టెక్నాలజీ వల్ల అభ్యర్థులు తమ మొబైల్ ఫోన్ లేదా ట్యాబ్‌ల వంటి పరికరాల్లోనూ ఎలాంటి ఇబ్బంది లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు ఈ సాంకేతికత ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. అలాగే, ఆన్‌లైన్ ప్రక్రియలో అభ్యర్థుల దరఖాస్తు, పేమెంట్ స్టేటస్. ఏదశలో ఉన్నాయో తెలుసుకునే వీలు కూడా ఈసారి కల్పించారు.

**మార్కులు/ర్యాంకుల అంచనా ఇలా..**

| మార్కులు | ర్యాంకుల అంచనా | |
|---|---|---|
| | ఇంజనీరింగ్ | అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ |
| 80 పైన | 2613లోపు | 2726లోపు |
| 75-79 | 2614-3995 | 2727-4628 |
| 70-74 | 3996-6104 | 4629-7182 |
| 65-69 | 6105-9226 | 7183-10536 |
| 60-64 | 9227-14418 | 10537-15011 |
| 55-59 | 14419-24028 | 15012-21744 |
| 50-54 | 24029-44121 | 21745-32151 |
| 45-49 | 44122-82343 | 32152-46572 |
| 40-44 | 82344-135462 | 46573-61764 |

### తప్పు దొర్లితే ఫోన్ చేసి మరీ చెబుతారు

ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ చదివిన అభ్యర్థులు ఇంజనీరింగ్ పరీక్షకు, బైపీసీ విద్యార్థులు అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు ఎప్‌సెట్‌లో దరఖాస్తు చేసుకుంటారు. అయితే, దరఖాస్తు పూర్తి చేసే సమయంలో ఎవరైనా విద్యార్థి ఎంపీసీకి బదులు బైపీసీ అని ఎంపిక చేసుకున్నా, బైపీసీకి బదులు ఎంపీసీ అని ఎంపిక చేసుకున్నా .. మీరు తప్పు చేశారంటూ వెంటనే ఎప్‌సెట్ నిర్వాహకుల నుంచి ఫోన్ కాల్ రానుంది. ఈ కొత్త విధానాన్ని కూడా ఎప్‌సెట్-2026లో అందుబాటులోకి తెచ్చారు. ఇంటర్మీడియట్ బోర్డు నుంచి తీసుకున్న సమాచారం ఆధారంగా ఈ పర్యవేక్షణ ఉంటుంది. ఎవరైనా అభ్యర్థి ఏదైనా పొరపాటు చేస్తే ఎప్‌సెట్ హెల్ప్‌లైన్ సెంటర్ నుంచి కాల్ చేసి సదరు అభ్యర్థిని అప్రమత్తం చేస్తారు. దీంతో దరఖాస్తు ప్రక్రియలో తప్పుల నివారణకు అవకాశం ఏర్పడనుంది. ఇక, ఎప్‌సెట్-2026 దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఏదేని కారణంతో సకాలంలో ఎప్‌సెట్ దరఖాస్తు చేయని వారికి, పరీక్షకు రెండ్రోజుల ముందు వరకు రూ.10వేల జరిమానాతో ఈ ఏడాది నుంచి అనుమతించాలని నిర్ణయించారు. అలాగే, ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో ఎస్1, 2, 3 కేటగిరీ రిజర్వేషన్ విధానాన్ని ఈ ఏడాది నుంచే ఆన్‌లైన్ అప్లికేషన్‌లో పొందుపరుస్తున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు మే నెల 4, 5 తేదీల్లో, ఇంజనీరింగ్ పరీక్షలు 9, 10, 11తేదీల్లో జరగనున్నాయి.

ప్రభాత వెలుగు
గురువారం | హైదరాబాద్
19.02.2026
www.v6velugu.com

# ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులతోనే నిధులు, గుర్తింపు

- సర్కారు కాలేజీలు రీసెర్చ్‌పై ఫోకస్ పెట్టాలి
- టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి



**హైదరాబాద్, వెలుగు:** సర్కారు డిగ్రీ కాలేజీలకు ర్యాంకులు, అక్రెడిటేషన్లు ఎంతో కీలకమని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ) చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. భవిష్యత్‌లో కాలేజీలకు నిధులు రావాలన్నా, జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కాలన్నా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్సే ప్రామాణికమని గుర్తుచేశారు. అందుకే కాలేజీలు ఇకపై పాత పద్ధతుల్లో కాకుండా.. రీసెర్చ్, ఇన్నోవేషన్, పేటెంట్లపై సీరియస్‌గా ఫోకస్ పెట్టాలని సూచించారు. హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంకులో సర్కారు డిగ్రీ కాలేజీల కోసం టీజీసీహెచ్ఈ ఆధ్వర్యంలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ పై వర్క్ షాప్ నిర్వహించారు. దీన్ని ప్రారంభించిన అనంతరం చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. సర్కారు కాలేజీలకు హ్యాండ్ హోల్డింగ్ ఇచ్చేందుకు, మెంటరింగ్ చేసేందుకు కౌన్సిల్ సిద్ధంగా ఉందన్నారు. నాణ్యమైన డేటా మేనేజ్‌మెంట్, రీసెర్చ్ అవుట్‌పుట్ పెంచుకోవడం ద్వారానే జాతీయ స్థాయి విద్యా సంస్థలతో పోటీ పడగలమని చెప్పారు. కాగా, ఎన్ఐఆర్ఎఫ్ మెథడాలజీ, స్కోర్ వెయిటేజీ ఎలా ఉంటుందో ఎస్‌కేఎల్‌టీఎస్‌యూ కన్సల్టెంట్ అడ్వైజర్ కె.వీరాంజనేయులు వివరించారు. అలాగే టీఎల్ఆర్, రీసెర్చ్ స్కోర్‌ను పెంచుకునేందుకు అనుసరించాల్సిన బెస్ట్ ప్రాక్టీసెస్‌పై ఓయూ అసోసియేట్ ప్రొ.ఫెసర్ డాక్టర్ జె.ఉపేందర్ అవగాహన కల్పించారు. డేటాను వెబ్‌సైట్‌లో ఎలా అప్‌లోడ్ చేయాలి.. తప్పులు లేకుండా ఎలా చూసుకోవాలి? అనే అంశాలపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అకడమిక్ ఎక్సలెన్స్ డైరెక్టర్ శ్రీ కె.వెంకటేష్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో టీజీసీహెచ్ఈ వైస్ చైర్మన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, సెక్రెటరీ శ్రీరామ్ వెంకటేశ్, కళాశాల విద్యాశాఖ జేడీ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్, సర్కారు డిగ్రీ కాలేజీల ఐక్యూఏసీ కోఆర్డినేటర్లు, నోడల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

గురువారం । 19 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# పుట్టెడు సమస్యలతో ర్యాంకులెలా?

- ప్రభుత్వ డిగ్రీ కాలేజీల ఫ్యాకల్టీ ప్రశ్న
- 100 రోజుల కార్యాచరణపై అవగాహన కార్యక్రమంలో నిలదీత

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఓవైపు పుట్టెడు సమస్యలతో సతమతమవుతుంటే జాతీయ ర్యాంకులు ఎలా తెచ్చిపెట్టాలని ఆయా కాలేజీల అధ్యాపకులు ప్రశ్నించారు. క్షేత్రస్థాయి ఇబ్బందులను గుర్తించకుండా 100 రోజుల కార్యాచరణ పేరుతో తమను పరుగులు పెట్టించడం ఏమిటని నిలదీశారు. జాతీయ ర్యాంకుల సాధన కోసం ఈ నెల 5న విద్యాశాఖ ప్రకటించిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియంలో అధ్యాపకులకు వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కాలేజీల అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)పై ప్రైవేటు కన్సల్టెంట్‌తో అవగాహన కల్పించారు. అయితే అధ్యాపకులు చెప్పేది ఆలకించకుండానే కన్సల్టెంట్ కేవలం ఉపన్యాసానికే పరిమితమవడం.. ర్యాంకు అంటే ఏమిటి? ఎవరిస్తారు? ఎలా ఇస్తారు? వంటి చవకబారు ప్రశ్నలు వేయడంతో అధ్యాపకులు తలలు పట్టుకున్నారు. తాము చెప్పేది వినాలని వేడుకున్నా ఆయన పట్టించుకోకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు.

**సమస్యలు పట్టవా?**

డిగ్రీ కాలేజీల్లో సరిపడా ఫ్యాకల్టీ లేక పరిశోధనలు పూర్తిగా కుంటుపడ్డాయని పలువురు అధ్యాపకులు సదస్సులో ప్రస్తావించారు. ఒక్కో లెక్చరర్‌కు రెట్టింపు విద్యార్థులున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లోని కాలేజీలకు విద్యార్థులు నెలకు వారం రోజులు రావడం కూడా కష్టంగా మారిందని చెప్పారు. గ్రామీణ కాలేజీలను పట్టణ కాలేజీలతో కలిపి ర్యాంకులు సాధించేలా చేయడం సాధ్యం కాదన్నారు. కాలేజీలో 500 సీట్లు ఉంటే 200 మందే చేరుతున్నారని.. కానీ 240 మంది విద్యార్థులు పాసయితేనే ర్యాంకు ఇస్తామని ఎన్ఐఆర్ఎఫ్ చెబుతోందని.. ఇదెలా సాధ్యమని ప్రశ్నించారు. మౌలిక వసతులే లేనప్పుడు పరిశోధనలు, నాణ్యమైన విద్య అందించడం ఎలా వీలవుతుందని అడిగారు. ఈ సమస్యలను ప్రస్తావిస్తున్న నేపథ్యంలో కన్సల్టెంట్ వారిని వారించి కూర్చోవాలని హెచ్చరించడంతో అధ్యాపకులు నివ్వెరపోయారు. స్వేచ్ఛగా మనోభావాలు చెప్పనివ్వనప్పుడు వంద రోజుల కార్యక్రమం ఎలా విజయవంతమవుతుందని ప్రశ్నించారు.

### రూరల్ కాలేజీలకు విడిగా ర్యాంకింగ్ ఇవ్వాలి



ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో గ్రామీణ డిగ్రీ కాలేజీలను ప్రత్యేకంగా చూడాలి. విడిగా ర్యాంకింగ్ ఇవ్వాలి. అర్బన్ కాలేజీలతో పోటీ పడటం కష్టం. గ్రామీణ డిగ్రీ కాలేజీల్లో నెలకొన్న సమస్యలను పరిగణనలోకి తీసుకోవాలి.

– డాక్టర్ కపిల భారతి (భద్రాచలం డిగ్రీ కాలేజీ లెక్చరర్)

### ర్యాంకులే కొలమానం



ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులతోనే నాణ్యతా ప్రమాణాలు గుర్తింపునకు నోచుకుంటాయి. వాటి ఆధారంగానే నిధులు అందుతాయి. దీనిపై డిగ్రీ కాలేజీల ఫ్యాకల్టీకి అవగాహన కల్పిస్తున్నాం. అందుకే వర్క్‌షాపు నిర్వహిస్తున్నాం.

– ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి (ఉన్నత విద్యామండలి చైర్మన్)

### ఇది రోడ్ మ్యాప్



ర్యాంకు కేవలం మూల్యాంకన సాధనమే కాదు... వ్యూహాత్మక వృద్ధికి రోడ్ మ్యాప్. అంతర్ విభాగ పరిశోధనలకు ఇది బీజం వేస్తుంది. వంద రోజుల కార్యక్రమంలో అవగాహనతోపాటు కార్యాచరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

– ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ (ఉన్నత విద్యామండలి కార్యదర్శి)

## వర్సిటీలతో జట్టు: ఓపెన్ఏఐ

కృత్రిమ మేధ విస్తృతిని రెండు చేతులతోనూ అందిపుచ్చుకునేందుకు భారత్‌కు చెందిన ప్రఖ్యాత విద్యా సంస్థలతో కలిసి పని చేస్తామని ఏఐ దిగ్గజం ఓపెన్ఏఐ ప్రకటించింది. ''మేనేజ్‌మెంట్, ఆరోగ్యం, ఇంజనీరింగ్ వంటి పలు రంగాల్లో యువతలో, విద్యార్థుల్లో ఏఐ సామర్థ్యాలను విస్తృతంగా పెంపొందించడమే మా లక్ష్యం. ఇందుకోసం ఆయా ఉన్నత విద్యా సంస్థలతో భాగస్వామ్యం అవుతాం''అని ఓపెన్ఏఐ విద్యా విభాగం సారథి రాఘవ్ గుప్తా వెల్లడించారు. తొలి దశలో ఐఐటీ ఢిల్లీ, ఐఐఎం అహ్మదాబాద్, ఎయిమ్స్–న్యూఢిల్లీ, మనిపాల్ అకాడెమీ, యూపీఈఎస్, పెరల్ అకాడెమీతో జట్టు కట్టనున్నట్టు తెలిపారు. తద్వారా వచ్చే ఏడాది కాలంలో లక్ష మందికి పైగా విద్యార్థులు, బోధన సిబ్బందిని ఏఐ, సంబంధిత టూల్స్ వాడకంల నిష్ణాతులుగా తీర్చిదిద్దాలన్నది తమ ఉద్దేశమని చెప్పారు. ''ప్రస్తుతం మానవ వనరులపై ఆధారపడుతున్న కోర్ స్కిల్స్‌లో కనీసం 40 శాతం 2030 నాటికి ఏఐ ఆధారితంగా మారిపోతాయని పలు అధ్యయనాలు నొక్కిచెబుతున్నాయి. కనుక అందుకు తగ్గట్టుగా మన భావి తరాలను ఏఐ నైపుణ్యాలతో తీర్చిదిద్దుకోవడం తప్పనిసరి. ఇందులో విద్యా సంస్థలదే కీలక పాత్ర''అని గుప్తా అభిప్రాయపడ్డారు. తమతో భాగస్వామ్యానికి ఓపెన్ఏఐ ముందుకు రావడం పట్ల ఐఐటీ ఢిల్లీ, ఐఐఎం అహ్మదాబాద్, ఎయిమ్స్ ఢిల్లీ హర్షం వెలిబుచ్చాయి. ఎడ్‌టెక్ వేదికల రూపకల్పన నిమిత్తం ఫిజిక్స్‌వాలా, అప్‌గ్రేడ్ వంటి విద్యా సంస్థలతో కూడా ఓపెన్ఏఐ జట్టు కట్టనుందని గుప్తా తెలిపారు.

## ఓయూలో వీసీల సదస్సు షురూ

ఉస్మానియా యూనివర్సిటీ: ద అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో ఓయూ క్యాంపస్‌లో నేడు, రేపు సెంట్రల్ జోన్ వర్సిటీల వీసీల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. బుధవారం ఓయూ పాలన భవనంలోని సెనెట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐయూ అధ్యక్షులు ప్రొ.వినయ్ కుమార్ పాటక్ వివరాలు వెల్లడించారు. ఏఐ విద్య వ్యవస్థ రూపకల్పనకు వీసీల సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఐ విద్యతో ఉద్యోగాలు పోవని కొత్త ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందించాలనే లక్ష్యంతో వీసీల సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొ.కుమార్, ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొ.చంద్రశేఖర్, ప్రొ.సుజాత పాల్గొన్నారు.

ఈనాడు

గురువారం ఫిబ్రవరి 19, 2026

# 2027 నుంచి డీఈఈసెట్ నిర్వహణ విద్యామండలికి!

- ఈసారికి పాఠశాల విద్యాశాఖ అధ్వర్యంలోనే

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో రెండేళ్ల డీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి డీఈఈసెట్ నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ఉన్నత విద్యామండలికి అప్పగించాలని పాఠశాల విద్యాశాఖ యోచిస్తోంది. ఎన్నో ఏళ్లుగా ఆ ప్రవేశ పరీక్షను పాఠశాల విద్యాశాఖనే నిర్వహిస్తోంది. తాజాగా విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డిని విద్యాశాఖ ఉన్నతాధికారులు సంప్రదించారు. డీఈఈసెట్‌ను నిర్వహించేందుకు తమకు ఎటువంటి ఇబ్బంది లేదని ఛైర్మన్ తెలిపారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపి.. అనుమతిస్తే విద్యామండలికి అప్పగించనున్నారు. కాకపోతే ఈ నెలాఖరుకు డీఈఈసెట్ నోటిఫికేషన్ జారీ చేస్తామని ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఈసారికి రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎస్‌సీఈఆర్‌టీ) విభాగమే నిర్వహించి.. 2027లో విద్యామండలికి ఇవ్వనున్నారు.

# ప్రమాణాల్లేవు.. ర్యాంకులు రావు!

- జాతీయ స్థాయి ర్యాంకింగ్‌లో సర్కారు డిగ్రీ కళాశాలల వెనుకబాటు
- రెండేళ్లుగా ఒక్క దానికీ దక్కని 100లోపు స్థానం
- ఈసారి పోటీ పడేందుకు విద్యామండలి యత్నాలు




ఈనాడు, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ఏటా విద్యాసంస్థలకు ఇచ్చే జాతీయ ర్యాంకింగ్(ఎన్‌ఐఆర్‌ఎఫ్)లో రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలు వెనకబడుతున్నాయి. గత పదేళ్ల కాలంలో హైదరాబాద్‌లోని సెయింట్ ఫ్రాన్స్ మహిళా కళాశాల మాత్రమే నాలుగు సార్లు (2019, 2020, 2021, 2023) 100లోపు ర్యాంకు సాధించగా.. రెండేళ్ల నుంచి అదీ దూరమైంది.

## న్యాక్ గుర్తింపు..స్వయం ప్రతిపత్తి ఉన్నా..

రాష్ట్రంలో 149 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. వాటిల్లో 97కి న్యాక్ గుర్తింపు ఉంది. వాటిలో 34 కళాశాలలు యూజీసీ స్వయం ప్రతిపత్తి హోదా సాధించాయి. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో మాత్రం చోటు దక్కించుకోలేకపోతున్నాయి. అధ్యాపకులు తగిన నిష్పత్తిలో లేకపోవడం, పూర్తిస్థాయిలో సీట్లు నిండకపోవడం, ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉండటం, అధిక శాతం బోధన సిబ్బందికి పీహెచ్‌డీ లేమి తదితర ఎన్నో కారణాలున్నాయి. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించే దిశగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రమాణాలు పెంపొందించేందుకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి కృషి చేస్తోంది. అందులో భాగంగా 100 ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులతో బుధవారం సమావేశం ఏర్పాటుచేసింది. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌పై వారికి అవగాహన కల్పించింది. 'ఇప్పటికి కేవలం 40 కళాశాలలు ర్యాంకింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. అందులో ప్రభుత్వ కళాశాలలు వేళ్లపై లెక్కించే సంఖ్యలో ఉన్నాయి. కనీసం దరఖాస్తు చేసుకుంటే ర్యాంకుల్లో తామెక్కడున్నామో తెలుస్తుంది. ఆ ప్రకారం ప్రమాణాలు పెంచుకుంటే భవిష్యత్తులో కనీసం 300 లోపు ర్యాంకుల జాబితాలో చోటుదక్కించుకునే అవకాశం ఉంటుంది' అని విద్యామండలి అధికారులు మార్గనిర్దేశం చేశారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్-2026కు దరఖాస్తు గడువు ఈనెల 27వ తేదీకి ముగియనుందని, ఎక్కువ కళాశాలలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. 'లక్ష్యాలు నిర్దేశించుకుని.. ప్రమాణాలు పెంచుకుంటూ పోతే ఒకట్రెండేళ్లలో ఓయూ పరిధిలోని నిజాం కళాశాల(వర్సిటీ కళాశాల)తోపాటు కళాశాల విద్యాశాఖ పరిధిలోని సిటీ కళాశాల లాంటి వాటిని 100లోపు ర్యాంకుల జాబితాలో నిలవచ్చు' అని అభిప్రాయపడ్డారు. నిజాం కళాశాల కొద్ది సంవత్సరాలుగా 151-200 లోపు ర్యాంకుల జాబితాలో నిలవడాన్ని ఆయన గుర్తుచేశారు.

**కళాశాలల విభాగంలో జాతీయ ర్యాంకింగ్‌లో రాష్ట్ర డిగ్రీ కళాశాలల పరిస్థితి ఇదీ**

| సం.రం. | 100లోపు | 101-150 | 151-200 | 201-300 |
|---|---|---|---|---|
| 2020 | 1 | 0 | 2 | 0 |
| 2021 | 1 | 0 | 2 | 0 |
| 2022 | 0 | 2 | 3 | 0 |
| 2023 | 1 | 0 | 1 | 0 |
| 2024 | 0 | 2 | 2 | 2 |
| 2025 | 0 | 1 | 3 | 2 |

ఆంధ్రప్రభ

హైదరాబాద్

గురువారం 19 - 2 - 2026

# డిగ్రీ కళాశాలల అభివృద్ధికి నిర్ఫ్ దిక్సూచి

- ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్
- వర్స్ షాప్‌ను ప్రారంభించిన టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ర్యాంకింగ్‌లు, అక్రిడిటేషన్లను మెరుగుపరచడానికి ఉన్నత విద్యా మండలి ప్రత్యేకంగా మెంటరింగ్ ప్రక్రియను చేపట్టిందని జీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి తెలిపారు. ర్యాంకింగ్‌లు పెరగడం వల్ల కళాశాలలకు నిధుల లభ్యత పెరగడమే కాకుండా, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మండలి రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, ప్రభుత్వ కళాశాలల ప్రయోజనం కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ( ఎన్ఐఆర్ఎఫ్)పై బుధవారం హైదరాబాద్ లో ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించింది. దీనిని టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కేవలం బోధనకే పరిమితం కాకుం డా.. పరిశోధన ఫలితాలు, సైటేషన్లు, పేటెంట్లు, నిధులు పొందే ప్రాజెక్టుల విషయంలో కళాశాలలు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. నిర్ఫ్ ర్యాంకింగ్‌ను కేవలం ఒక మూల్యాంకన సాధనంగా చూడకుండా, సంస్థాగత వృద్ధికి ఒక రోడ్ మ్యాప్‌లా భావించాలని సూచించారు. వర్క్‌షాప్‌లో భాగంగా నిర్వహిం చిన వివిధ సెషన్లలో నిపుణులు లోతైన అవగాహన కల్పించారు. డాక్టర్ కె. వీరాంజనేయులు నిర్ఫ్ మెథడాలజీ, స్కోర్ వెయిటేజీ గురించి వివరించగా, ఉస్మానియా యూనివర్సిటీ స్టాటిస్టికల్ సెల్ నోడల్ ఆఫీసర్ జె. ఉపేందర్ టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్ , రీసెర్చ్ స్కోర్‌ను పెంచుకునే వ్యూహాలపై అవగాహన కల్పించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అకాడెమిక్ ఎక్సలెన్స్ డైరెక్టర్ కె. వెంకటేష్ డేటా మేనేజ్‌మెంట్‌పై పవర్‌పాయింట్ ప్రదర్శన చేస్తూ, నిబంధనల ప్రకారం డేటా అప్‌లోడ్ చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీసీహెచ్ఈ వైస్ చైర్మన్లు ప్రొ. ఇటికాల పురుషోత్తం, ప్రొ, ఎస్. కె. మహమూద్, సెక్రటరీ ప్రొ. శ్రీరామ్ వెంకటేష్, సీసీఈ జాయింట్ డైరెక్టర్ ప్రొ. డి.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ పాల్గొని ప్రసంగించారు. ఉన్నత విద్యా సంస్థల పనితీరును ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోల్చుకోవడానికి నిర్ఫ్ ఎంతో దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ వర్క్‌షాప్‌లో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుండి సుమారు 100 మంది ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్లు, నోడల్ ఆఫీసర్లు సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

వార్త, హైదరాబాద్, గురువారం 19, ఫిబ్రవరి 2026

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్య నాణ్యతపై ప్రత్యేక దృష్టి

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళా శాలల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లు, అక్రిడిటేషన్‌లను మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి తెలిపారు. ర్యాంకింగ్‌లు, అక్రిడిటేషన్ పెరగడం వల్ల కళాశాలలకు నిధుల లభ్యత పెరుగుతుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కళాశాలల నాణ్యత పెంపొందుతుందని పేర్కొన్నారు. ఇందుకు పరిశోధన ఫలితాల, సైటేషన్లు, పేటెంట్లు, నిధులు పొందిన ప్రాజెక్టులు, విద్యాపరమైన అవగాహనను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, నైతిక డేటా నిర్వహణ పద్ధతులపై సామర్థ్య పెంపు వర్క్‌షాప్‌ల ద్వారా ఉన్నత విద్యామండలి అవసరమైన మద్దతు ఇస్తోందని ఆయన తెలిపారు. ఈ మేరకు వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నేషనల్ ఇనిస్ట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)పై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు ఉన్నత విద్యామండలి బుధవారం వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆచార్య బాల కిష్టారెడ్డి మాట్లాడుతూ... ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లను కేవలం ఒక మూల్యాంకన సాధనంగా మాత్రమే కాకుం డా, అంతర్‌విభాగ పరిశోధన, ఆవిష్కరణలు, సంస్థాగత సహకారాల ద్వారా తెలంగాణ ఉన్నత విద్య యొక్క వ్యూహాత్మక వృద్ధికి ఒక రోడ్‌మ్యాప్‌గా చూడాలని పిలుపు నిచ్చారు. కాగా... ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్. కె. మహమూద్, ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ తదితరులు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌ల ప్రాముఖ్యత, డిగ్రీకళాశాలల సంస్థాగత అభివృద్ధిపై వాటి ప్రభావం గురించి వివరించారు.

ఈ వర్క్‌షాప్‌లో తెలంగాణ వ్యా ప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుండి సుమారు 100 మంది కో ఆర్డినేటర్లు, నోడల్ ఆఫీసర్లు, సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, గురువారం 19 ఫిబ్రవరి 2026

www.ntnews.com

# ర్యాంకింగ్‌లో డీలా.. మెరుగుపడేదెలా..?

- **ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో డిగ్రీ కళాశాలల వెనుకంజ**
- **ఫ్యాకల్టీకి అవగాహన కల్పిస్తున్న ఉన్నత విద్యామండలి**

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ ) : నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీలు ఏటేటా డీలా పడుతున్నాయి. మొత్తం 1,099 డిగ్రీ కాలేజీలు ఉండగా ఎన్ఐఆర్ఎఫ్‌కు పోటీ పడేవి తక్కువగా ఉండటం గమనార్హం. వీటి సంఖ్య కేవలం సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతున్నది. ఈ నేపథ్యంలో బుధవారం ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో మాసబ్‌ట్యాంక్‌లోని ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో వర్క్‌షాప్ నిర్వహించారు. మండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొని ర్యాకింగ్ మెరుగుపర్చడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు పలు సమస్యలు లేవనెత్తారు.

**ప్రధాన సమస్యలు ఇవే..**

- గ్రామీణ ప్రాంతాల్లోని కాలేజీలు నగరాల్లోని కాలేజీలతో ఎలా పోటీ పడగలవు. రూరల్ కాలేజీలకు ప్రత్యేక ర్యాంకింగ్ ఇవ్వాలి.
- కాలేజీల్లో ప్రాక్టికల్స్ నిర్వహించేందుకు బడ్జెట్ ఇవ్వట్లేదు. ఈ పరిస్థితుల్లో రిసెర్చ్ ఎలా మెరుగుపడుతుంది?
- ప్రభుత్వ కాలేజీల్లోని అధ్యాపకులకు గైడ్‌షిప్ ఇవ్వకుండా ప్రైవేట్ వారికే ఇస్తున్నారు. ఈ వ్యత్యాసమెందుకు?
- సిలబస్ పూర్తి, ఇంటర్నల్స్, పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటనకే సమయం ఉండట్లే. ర్యాకింగ్ కోసం పోటీపడే సమయమేది?
- సంప్రదాయ కోర్సుల్లో సీట్లు నిండటం లేదు. విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారు. క్లాసులకు డుమ్మా కొడుతున్నారు. ఉత్తీర్ణతా శాతం తక్కువగా ఉంటున్నది. ఈ క్యాటగిరీలో స్కోర్ మెరుగవటం లేదు.
- ఎన్ఐఆర్ఎఫ్ ప్రమాణాలేమో విద్యార్థి, అధ్యాపక నిష్పత్తి 1:20గా ఉండాలంటుండగా, కాలేజీల్లో 1:100 చొప్పున ఉంటున్నారు.

ఈ వ్యత్యాసాన్ని సవరించేదెలా..?

**2025లో ఆరు కాలేజీలే..**

జాతీయంగా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌కు పోటీపడే కాలేజీల సంఖ్య పెరుగుతున్నది. గతంలో కాలేజీల సంఖ్య 3,500 మాత్రమే ఉండగా, ఇప్పుడది 8,500కు చేరింది. ర్యాంక్ రావడంతో కాలేజీల ప్రతిష్ఠ పెరుగుతున్నది. మెరుగైన ఫ్యాకల్టీ, ప్రతిభగల విద్యార్థులు కాలేజీలో చేరేందుకు పోటీపడతారు. ఏ కాలేజీ ఉత్తమమైనదో గుర్తించేందుకు ఈ ర్యాంకింగ్ దోహదపడుతుంది. టాప్ ర్యాంకింగ్ కాలేజీల్లో ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లు చేపట్టేందుకు కంపెనీలు పోటీపడతాయి. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్ కోసం 2025లో రాష్ట్రం నుంచి తక్కువ కాలేజీలు పోటీపడ్డాయి.

ACADEMIC | REFORMS **Governor says AI nowadays a necessity for academic survival, relevance**

# AI, quantum to enter curriculum, VCs told

RACHEL DAMMALA | DC
HYDERABAD, FEB. 19

Artificial intelligence and quantum technologies must move from research labs into everyday classrooms, vice-chancellors were told at Osmania University on Thursday, as over 100 university heads gathered to redraw the future of higher education.

The Central Zone Vice Chancellors' Meet 2025–26, hosted by Osmania University in collaboration with the Association of Indian Universities, opened at the Tagore Auditorium with a strong call for structural academic reform. The two-day conclave is built around the theme 'Creating AI- and Quantum-Enabled Higher Educational Institutions', placing advanced computing, governance reform and curriculum redesign at the centre of discussion.

Governor Jishnu Dev Varma said universities must not remain consumers of imported technologies. "Our institutions should become architects of indigenous AI solutions rooted in Indian ethics and values," he said, calling the AI-quantum convergence "a necessity for academic survival and relevance."

Vice-chancellor Kumar Molugaram urged academic leaders to move beyond conventional roles.



Governor Jishnu Dev Varma takes part in Central Zone Vice Chancellors' Meet 2025–26, hosted by Osmania University at Tagore Auditorium on Thursday.

Universities, he said, must transform from "knowledge transmitters" into "designers of intelligent systems," ensuring that AI literacy is embedded across disciplines and not limited to engineering streams. He added that technological ambition must be matched with cultural and ethical grounding.

Telangana Council of Higher Education chairman V. Balakista Reddy described the digital transition as inevitable. "The shift from conventional classrooms to AI-enabled ecosystems is no longer optional," he said, adding that Telangana aims to align universities with global industry needs while strengthening domestic research capacity.

Association of Indian Universities President Vinay Kumar Pathak said collective institutional effort would be key to building computational capacity at scale. Secretary general Pankaj Mittal observed that integrating AI into governance and pedagogy requires "regulatory clarity and shared frameworks."

Deliberations revolved around four pillars including curriculum integration of AI and quantum technologies, AI-assisted governance for transparent administration, promotion of indigenous research, and ethical regulation of emerging technologies. The meet will also serve as a preparatory platform ahead of the National Conference of Vice Chancellors. A special issue of University News was released during the inaugural session.

THE TIMES OF INDIA, HYDERABAD
FRIDAY, FEBRUARY 20, 2026

# Univs must become architects of indigenous AI solutions, says guv

TIMES NEWS NETWORK

**Hyderabad:** The intersection of AI and Quantum technology is not just a scientific milestone but a pedagogical necessity, said governor Jishnu Dev Varma after inaugurating the Central Zone Vice Chancellors' Meet 2025–26 at Osmania University on Thursday.

Stating that higher education must keep pace with rapid technological change, he said that: "Our universities must transition from being consumers of technology to becoming the architects of indigenous AI solutions that reflect Indian ethics and values."

The governor further said AI and quantum technologies would significantly influence governance, research and learning systems in the coming decades.

Rama Moorthy P




Governor Jishnu Dev Varma at the Vice Chancellors' Meet at OU on Thursday

The two-day meet, organised in collaboration with the Association of Indian Universities (AIU), brought together over 100 vice chancellors from Chhattisgarh, Madhya Pradesh, Maharashtra, Odisha, Telangana and Uttar Pradesh. The theme of the conference is "Creating AI- and Quantum-Enabled Higher Educational Institutions."

Professor Kumar Molugaram, vice-chancellor of the university, called upon academic leaders to move beyond conventional models of instruction and build institutional capacity in emerging technologies. Professor V Balakishta Reddy, chairman of the Telangana Council of Higher Education, said the state is continuously focusing on strengthening digital infrastructure across universities.

Meanwhile, a special issue of University News was also released during the session.

# కాబోయే వైద్యులకు.. ఫీజు గండాలు!

- చెల్లించాల్సింది నాలుగున్నరేళ్లకు.. కట్టించుకుంటోంది 5 ఏళ్లకు
- పలు ప్రైవేటు ఎంబీబీఎస్ కళాశాలల దందా
- లేకుంటే నాలుగో ఏడాది పరీక్ష ఫీజు చెల్లింపునకు అనుమతివ్వబోమని బెదిరింపు



ఈనాడు, హైదరాబాద్: ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ చదివే విద్యార్థులు మొత్తం నాలుగున్నర సంవత్సరాలకే (5 వాయిదాల్లో) ఫీజు చెల్లించాలి. దీనిపై రాష్ట్ర ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ) 2024లో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినా కొన్ని కళాశాలలు.. 5 సంవత్సరాలకు ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రైవేటు కళాశాలల్లో బీ కేటగిరీ కింద ఎంబీబీఎస్‌లో చేరితే వార్షిక ఫీజు రూ.12.5 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు చెల్లించాలి. సీ కేటగిరీ సీటు అయితే బీ కేటగిరీకి రెట్టింపు చెల్లించాలి. బీ కేటగిరీ విద్యార్థులు.. 5వ సంవత్సరంలో 6 నెలలకు రూ.6 నుంచి 7 లక్షల ఫీజు కట్టాల్సి ఉండగా.. ఏడాది మొత్తానికి (అదనంగా రూ.6 లక్షలకుపైగా) కట్టాల్సిందేనని ఆయా యాజమాన్యాలు వేధిస్తున్నాయి. ఐదో సంవత్సరం రుసుము మొత్తం మరో వారంలో కట్టేయాలని, అప్పుడే 4వ సంవత్సరం పరీక్ష రుసుము చెల్లించేందుకు అనుమతిస్తామని తెగేసి చెబుతున్నాయి. పలు ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ 4వ సంవత్సరం పూర్తిచేసుకోబోతున్న వందల మంది వైద్య విద్యార్థులు ఈ అదనపు మొత్తం చెల్లించలేక ఆవేదన చెందుతున్నారు. కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించారు.

## వర్సిటీ పేరు చెప్పి సొంత ఖాతాలో

■ కరీంనగర్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు వైద్య కళాశాలలో ఏటా లైబ్రరీ ఫీజు పేరుతో అదనంగా రూ.20 వేలు తీసుకుంటున్నారు. ఫీజుకు అదనంగా ఎలాంటి రుసుములు తీసుకోవద్దని జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌సీఎం) స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా.. అనేక కళాశాలలు లైబ్రరీ ఫీజును ఇష్టానుసారంగా తీసుకుంటున్నాయి.

■ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఓ ప్రైవేటు కళాశాలలో విద్యార్థులు యూనివర్సిటీకి చెల్లించే ఎగ్జామ్ ఫీజులోనూ అదనంగా వసూలు చేస్తున్నారు. నాలుగో సంవత్సరానికి కాళోజీ వర్సిటీ పరీక్ష రుసుము రూ.13,500 కాగా విద్యార్థుల నుంచి ఆ కళాశాల రూ.15 వేల చొప్పున వసూలు చేస్తోంది. మొదటి మూడు సంవత్సరాలకు పరీక్ష రుసుము రూ.8 వేలు కాగా అనేక కళాశాలల్లో అదనంగా రూ.2 వేలు వసూలు చేస్తున్నాయి.

■ పాలమూరు ప్రాంతంలోని ఓ వైద్య కళాశాలలో అధ్యాపకులు తరచూ కళాశాలకు వెళ్లకున్నా.. ఓ యాప్ ద్వారా రోజూ వెళ్లినట్టు అటెండెన్స్ నమోదు చేస్తున్నారని తెలిసింది. వరంగల్ ప్రాంతంలోని మరో కళాశాలలో అధ్యాపకుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. విద్యార్థులు ప్రశ్నిస్తే త్వరలో నియమిస్తామని సర్దిచెప్పారు.

■ ఇటీవల రాష్ట్ర వైద్య విద్య సంచాలక కార్యాలయం సుమారు 9 ప్రైవేటు వైద్య కళాశాలలకు నిబంధనల ఉల్లంఘనలపై నోటీసులు ఇచ్చింది. అయినా వాటిల్లో మార్పు రావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

### కోర్సులో చేరిన రెండు నెలల్లోనే రెండో ఏడాది ఫీజు

రాష్ట్రంలో 26 ప్రైవేటు వైద్య కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో ఒక్కో దాంట్లో 150 నుంచి 250 వరకు సీట్లు ఉన్నాయి. మొత్తంగా 6 వేల మందికిపైగా విద్యార్థులు వీటిల్లో ఎంబీబీఎస్ కోర్సు చేస్తున్నారు. కొన్ని కళాశాలల యాజమాన్యాలు అనేక నిబంధనలు ఉల్లంఘించి విద్యార్థుల నుంచి అనేక పేర్లతో అదనంగా రుసుములు వసూలు చేస్తున్నాయి. ప్రశ్నిస్తే.. ప్రాక్టికల్స్‌లో తక్కువ మార్కులు వేస్తామని, ఇతరరకాలుగా వేధిస్తున్నారు. విద్యార్థులు మొదటి సంవత్సరం రుసుము చెల్లించి కోర్సులో చేరిన రెండు నెలల్లోనే రెండో ఏడాది ఫీజు చెల్లించాలని, లేదా బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని కళాశాలలు ఒత్తిడి చేస్తున్నాయి. మొత్తం రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చెల్లించలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా కుదేలవుతున్నారు.

# 'ఇంటర్ హాల్‌టికెట్లలో తప్పులుంటే సవరించుకోవాలి'

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్మీడియట్ హాల్‌టికెట్లలో ఏమైనా తప్పులుంటే ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ల దృష్టికి తీసుకెళ్లి... సవరించుకోవాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సూచించారు. కాగా, హాల్‌టికెట్లను ఆయా కళాశాలల లాగిన్‌లో ఉంచిన విషయం తెలిసిందే. హాల్‌టికెట్లను ప్రిన్సిపాళ్ల నుంచి తీసుకొని.. అందులోని వివరాల్లో తప్పులుంటే సరిచేసుకోవాలని గురువారం ఆయన ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులు నమోదు చేసుకున్న మొబైల్ నంబర్లకు ఇంటర్ బోర్డు ఎస్ఎంఎస్ లింక్ పంపించబోతోందని, దాన్ని క్లిక్ చేసి హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. హాల్‌టికెట్లపై క్యూఆర్‌ను ముద్రించామని, దానివల్ల పరీక్షా కేంద్రాలను సులభంగా గుర్తించవచ్చన్నారు.

# ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమైంది. తొలి రోజే ఇంజినీరింగ్ విభాగానికి 1,950 మంది, అగ్రికల్చర్‌కు 1,430, రెండింటికి కలిపి ఐదుగురు.. మొత్తంగా 3,385 మంది దరఖాస్తు చేసుకున్నారు. 'మొదట వచ్చిన దరఖాస్తుల ఆధారంగా పరీక్షా కేంద్రాలను కేటాయిస్తాం. విద్యార్థులు తాము కోరుకున్న జోన్‌లోనే పరీక్ష రాయాలనుకుంటే త్వరగా దరఖాస్తు చేసుకోవడం మంచిది' అని ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి సూచించారు.

# దేశంలో కొత్త నినాదం 'జై విజ్ఞాన్..జై అనుసంధాన్'

- భారత విశ్వవిద్యాలయాల సమాఖ్య సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఈనాడు, హైదరాబాద్: కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సాంకేతికతలు ఉన్నత విద్యకు ఎంతో అవసరమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గురువారం ప్రారంభమైన భారత విశ్వవిద్యాలయాల సమాఖ్య సెంట్రల్ జోన్ సదస్సులో ఆయన ప్రసంగించారు. నైతికత, భారతీయ విలువలను ప్రతిబింబించేలా స్వదేశీ ఏఐ పరిష్కారాలను రూపొందించేందుకు విద్యాసంస్థలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో సాంకేతిక పరిమాణక్రమాన్ని గమనిస్తే...'జైజవాన్.. జైకిసాన్'లకు అదనంగా 'జై విజ్ఞాన్.. జై అనుసంధాన్'లు వచ్చాయని అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాయాల్లో ఆచార్యులు, విద్యార్థులు వేర్వేరుగా, సంయుక్తంగా నిర్వహిస్తున్న పరిశోధనల్లో.. మేక్ ఇన్ ఇండియా ఏఐ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే నిర్ణయం తీసుకున్నామని విశ్వవిద్యాలయాల సమాఖ్య అధ్యక్షుడు ప్రొఫెసర్ వినయ్ కుమార్ పాఠక్ తెలిపారు. తెలంగాణలో ఉన్నత విద్యా వ్యవస్థను ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపొందిస్తున్నామని, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కోర్సులు, పాఠ్యాంశాల్లో మార్పులు చేస్తున్నామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి తెలిపారు. ఓయూ వీసీ.. ప్రొ. కుమార్ మొలుగరం మాట్లాడుతూ.. ఓయూలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఏఐఎంఎల్‌ను ప్రారంభించామని, స్మార్ట్ సిటీలు, మేధో రవాణా వ్యవస్థలు, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన ప్రణాళికలకు ఇది జాతీయ హబ్‌గా నిలవనుందని వివరించారు. విశ్వవిద్యాలయాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి పంకజ్ మిత్తల్, హెచ్‌సీయూ వీసీ ప్రొఫెసర్ బీజేరావు, జేఎన్ఏఎఫ్ఏయూ వీసీ ప్రొఫెసర్ టి. గంగాధర్, చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, ఆరు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాలకు చెందిన 108 మంది వీసీలు సదస్సులో పాల్గొన్నారు.



సదస్సులో జ్యోతి వెలిగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో బాలకిష్టారెడ్డి, వినయ్ కుమార్ పాఠక్, కుమార్ మొలుగరం, పంకజ్ మిత్తల్

# జేఈఈ.. అడుగేస్తోంది అమ్మాయి

- మెయిన్ దరఖాస్తుల్లో ఏటా వారి సంఖ్య పెరుగుదల
- 20% సూపర్ న్యూమరరీ సీట్లు కేటాయించడమూ కారణమే




ఈనాడు, హైదరాబాద్: అమ్మాయైతే డాక్టర్.. అబ్బాయైతే ఇంజినీర్ అన్నది తెలుగు కుటుంబాల్లో చాలాఏళ్లుగా ఉన్న ఆలోచన. ఈ ధోరణి క్రమేణా మారుతోంది. అమ్మాయిలు సైతం జేఈఈ పరీక్షలంటే భయం లేదని నిరూపిస్తున్నారు. తాజా జేఈఈ మెయిన్ జనవరి పరీక్షలను పరిశీలిస్తే.. మొత్తం దరఖాస్తుల్లో 34.51% మంది వారివే కావడం విశేషం. కొన్నేళ్ల క్రితం ఈ పరీక్ష రాసేవారిలో యువతుల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. రాష్ట్రస్థాయిలో ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేసుకున్నా.. జేఈఈ మెయిన్‌కు మాత్రం దూరంగా ఉండేవారు. ఇంజినీరింగ్‌లో అమ్మాయిలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఎన్ఐటీలు, ఐఐటీల్లో ప్రత్యేకంగా 2018లో 14% సూపర్ న్యూమరరీ సీట్లు కేటాయించారు. 2020 నాటికి దాన్ని 20 శాతానికి పెంచారు. అప్పటి నుంచి వారి సంఖ్య క్రమేణా పెరుగుతోంది. అయితే టాప్-10 ర్యాంకులను దక్కించుకోవడంలో మాత్రం ఇంకా వెనుకబడే ఉన్నారని జేఈఈ శిక్షణ నిపుణులు చెబుతున్నారు. ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కూ పోటీపడే వారి సంఖ్యతోపాటు సీట్లు సాధించే వారిలోనూ అమ్మాయిల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది.

**జేఈఈ మెయిన్ తొలి విడతలో అమ్మాయిలు**

| సంవత్సరం | మొత్తం దరఖాస్తులు | అమ్మాయిలు |
|---|---|---|
| 2023 జనవరి | 8,60,064 | 2,77,456(32.25) |
| 2024 జనవరి | 12,31,874 | 4,06,920(33.03) |
| 2025 జనవరి | 13,11,544 | 4,43,622(33.82) |
| 2026 జనవరి | 13,55,293 | 4,67,817(34.51) |

# ఎంఏ ఏవియేషన్.. బీఏ డిఫెన్స్..

- వచ్చే విద్యా సంవత్సరం డిగ్రీ, పీజీల్లో కొత్త కోర్సులు
- ఉన్నత విద్యామండలి నిర్ణయం



ఈనాడు, హైదరాబాద్: డిమాండ్ ఉన్న కోర్సులను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు ఆదేశిస్తున్న నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం(2026-27) డిగ్రీతోపాటు పీజీలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీనిపై ఇప్పటికే ప్రైవేటు కళాశాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తులకు మార్చి 10 వరకు గడువు విధించింది. ఈ సారి కళాశాల విద్యాశాఖ దాదాపు 70 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అప్రెంటిస్‌షిప్ కోర్సులను ప్రవేశపెట్టాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. తాజాగా కొత్త కోర్సులను ప్రారంభించడంతోపాటు ఇప్పటికే ఉన్న కోర్సులను రద్దు చేసుకొని.. వాటి స్థానంలో మరో కోర్సును ప్రవేశపెట్టడానికి, మాధ్యమాన్ని మార్చుకోవడానికి దరఖాస్తులను ఆహ్వానించింది. 'ఏ కోర్సు ఎందుకు ప్రవేశపెడుతున్నాం, ఆ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎలా ఉన్నాయో కూడా విద్యార్థుల అవగాహన కోసం ఈసారి వెబ్‌సైట్‌లో వివరాలు పొందుపరుస్తాం' అని విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి తెలిపారు.

## డిగ్రీలో కొత్త కోర్సులు...

★ బీఏ(ఒక కోర్సు)- డిఫెన్స్, సెక్యూరిటీ, పొలిటికల్ సైన్స్.

★ బీకాం(4 కోర్సులు)- ఫిన్‌టెక్; బిజినెస్ ఇంటెలిజెన్స్ అండ్ ఎనలిటిక్స్; ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, ఫైనాన్స్, ఎకౌంట్స్; డిజిటల్ మార్కెటింగ్.

★ బీబీఏ(3 కోర్సులు)- ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్స్, ఏరోస్పేస్ మేనేజ్‌మెంట్; ఆంత్రప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ మేనేజ్‌మెంట్; రూరల్ మేనేజ్‌మెంట్.

★ బీఎస్సీ(2 కోర్సులు)- మల్టీ మీడియా డిజైన్ అండ్ యానిమేషన్; ఫుడ్ సెక్యూరిటీ, ఫుడ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్.

పీజీలో... ఎంఏ(2 కోర్సులు): ఏవియేషన్ మేనేజ్‌మెంట్; డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్.

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ • శుక్రవారం 20 ఫిబ్రవరి 2026

## ఎప్‌సెట్‌కు తొలి రోజు 4వేలకు పైగా దరఖాస్తులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఎప్‌సెట్) 2026కు దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. తొలి రోజైన గురువారం ఉదయం 11.30 గంటలకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కాగా రాత్రి 8.30 గంటల వరకు 4వేలకు మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించినట్లు సెట్ అధికారులు తెలిపారు. మొత్తం 4,062 దరఖాస్తుల్లో ఇంజనీరింగ్ 2,340, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ 1,716, రెండింటికీ (ఈ అండ్ ఏ) 6 దరఖాస్తులు వచ్చాయి.

## గరిష్ఠం 1.83 లక్షలు.. కనిష్ఠం 45 వేలు

### 70 ఇంజనీరింగ్ కాలేజీల్లో పాత ఫీజులే..19 కాలేజీల్లో తగ్గింపు

### హైకోర్టుకు ప్రతిపాదనను సమర్పించిన టీఎఫ్ఆర్‌సీ

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులపై కసరత్తు పూర్తయిన నేపథ్యంలో 2025-2028 విద్యాసంవత్సర ఫీజులపై తెలంగాణ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఎఫ్ఆర్‌సీ) తన ప్రతిపాదనను హైకోర్టుకు సమర్పించింది. న్యాయస్థానం అనుమతించాక కొత్త ఫీజులను ప్రభుత్వం ఖరారు చేయనుంది. 2022లో ఫీజులను సవరించినప్పుడు గండిపేటలోని సీబీఐటీ వార్షిక ఫీజు రూ.1.65లక్షలుగా ఉంది. ఇప్పుడు ఫీజును రూ.18వేలు పెంచడంతో రూ.1.83 లక్షలకు చేరింది. ఇప్పుడు రాష్ట్రంలో అత్యధిక ఫీజు ఇదే. ఇందులో నాలుగేళ్ల బీటెక్ పూర్తి చేయాలంటే ట్యూషన్ ఫీజుల రూపంలో రూ.7.32 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. హైదరాబాద్‌లోని వాసవి కాలేజీలో ఫీజు గతంలో రూ.1.40 లక్షలుండగా.. రూ.35 వేలు పెంచడంతో రూ.1.75లక్షలకు చేరింది. బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు కాలేజీ ఫీజు గతంలో రూ.1.30 లక్షలుండగా రూ.30,500 పెంచడంతో రూ.1,60,500కు చేరింది. షేక్‌పేటలోని జి.నారాయణమ్మ మహిళా కాలేజీ ఫీజు గతంలో రూ.లక్ష ఉండగా.. దీనిని ఏకంగా రూ.62వేలు పెంచడంతో ఇక్కడ వార్షిక ఫీజు రూ.1.62లక్షలకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 160 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలుండగా.. కొత్త ప్రతిపాదనల్లో ఏడు కాలేజీల్లో ఫీజు 1.50 లక్షలకుపైగా ఉంది. 28 కాలేజీల్లో రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల మధ్య ఉంది. 40 కాలేజీల్లో రూ.75వేలు-రూ.లక్ష మధ్య. 64 కాలేజీల్లో రూ.50 వేలు - రూ.లక్ష మధ్య ఉంది. 21 కాలేజీల్లో మాత్రం ఫీజు రూ.50వేల లోపు ఉంది. కొత్త ప్రతిపాదనల్లో కనిష్ఠ ఫీజు రూ.45 వేలుగా ఉంది. ఇది గతంలో రూ.35 వేలు ఉండేది. 70 ఇంజనీరింగ్ కాలేజీల్లో పాత ఫీజులు కొనసాగిస్తూ.. 19 కాలేజీలలో మాత్రం తగ్గిస్తూ టీఎఫ్ఆర్‌సీ ప్రతిపాదన చేసింది.



ఓయూలో జరుగుతున్న సెంట్రల్ జోన్ వైస్ చాన్సలర్ల సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### ఏఐ-క్వాంటంతో

## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

- సెంట్రల్ జోన్ వీసీల సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): ఏఐ-క్వాంటం కలయిక విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చెప్పారు. ఉన్నత విద్యారంగాన్ని ఏఐ, క్వాంటం సాంకేతికత దిశగా మలిచే లక్ష్యంతో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఆధ్వర్యంలో సెంట్రల్ జోన్ వైస్ చాన్సలర్ల సదస్సును ఆయన ఓయూలో ప్రారంభించారు. ఠాగూర్ ఆడిటోరియంలో 2రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 'ఏఐ, క్వాంటం టెక్నాలజీ ఆధారిత ఉన్నత విద్యాసంస్థల నిర్మాణం' అనే ఇతివృత్తంతో చర్చలు జరుపుతున్నారు. నైతిక విలువలను ప్రతిబింబించే 'మేడ్ ఇన్ ఇండియా' ఏఐ నమూనాలను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని జిష్ణుదేవ్ వర్మ నొక్కి చెప్పారు. తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వంద మందికి పైగా వీసీలు ఈ సదస్సుకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం । 20 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# భవిష్యత్ అంతా ఏఐదే

## ఏఐయూ సెంట్రల్ జోన్ వీసీల సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

సాక్షి, హైదరాబాద్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పైనే భవిష్యత్ ఆధారపడి ఉందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఏఐ వేగం శాస్త్రీయ పురోగతి మాత్రమే కాదని, నేటి తరానికి దీని ఉపయోగం ఎంతో ఉందన్నారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) నేతృత్వంలో సెంట్రల్ జోన్ వైస్ చాన్స్‌లర్ల సదస్సు ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా గురువారం ప్రారంభమైంది. గవర్నర్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ కాలానుగుణంగా వస్తున్న మార్పులను విశ్వవిద్యాలయాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఏఐ వేగానికి భారతీయ నైతికత, విలువలు తోడవ్వాలని, అంతర్జాతీయ సాంకేతికత వేగంతో మన యువత పోటీ పడాలని, అవసరమైన నైపుణ్య విలువలు పెంచేందుకు కృషి జరగాలన్నారు. ఈ దిశగా మేధో మథనం చేసేందుకు మేధావులు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ కోవిడ్ తర్వాత సాంకేతిక విప్లవం శరవేగంగా జరిగిందని, ఇప్పుడిది ప్రతీ వ్యక్తికీ నిత్యకృత్యమైందని తెలంగాణ ఉన్నత విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏఐ, క్వాంటం మయంగా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో బాలకిష్టారెడ్డి తదితరులు

ఇందుకు అవసరమైన రీతిలో ఉన్నత విద్య బోధన విధానాన్ని మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు, విద్యావేత్తలు కేవలం జ్ఞానాన్ని అందించేందుకే పరిమితం కాకూడదని, ఇంటెలిజెన్స్ ఆర్కిటెక్ట్‌గా మారాలన్నారు. విద్యార్థులను భావి సాంకేతికతకు సిద్ధం చేయాలని అధ్యాపకులను కోరారు. ఉస్మానియాలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్‌ను స్మార్ట్ సిటీలు, మేధో రవాణా వ్యవస్థలు, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాల కోసం జాతీయ స్థాయి హబ్‌గా పునర్వ్యవస్థీకరిస్తున్నట్టు తెలిపారు. రేపటి తరాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఏఐ ఆధారిత పరిశోధనలు అవసరమని ఏఐయూ అధ్యక్షుడు ప్రొఫెసర్ వినయ్‌కుమార్ పాఠక్ అన్నారు. ఏఐ సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, ఈ దిశగా సదస్సు దిశా నిర్దేశం చేస్తుందన్న ఆశాభావం ఏఐయూ సెక్రటరీ జనరల్ డాక్టర్ పంకజ్ మిత్తల్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ న్యూస్ ప్రత్యేక సంచికను గవర్నర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి, వివిధ విభాగాల డీన్లు, ప్రిన్సిపాల్స్, డైరెక్టర్లు, అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈఏపీసెట్ దరఖాస్తులు షురూ..

## తొలిరోజు 3385 దరఖాస్తులు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్)కు దరఖాస్తుల ప్రక్రియ గురువారం నుంచి మొదలైంది. ఎక్కడా ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్తలతో సాఫ్ట్‌వేర్ రూపొందించారు. తొలి రోజు మొత్తం 3,385 ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చినట్టు సెట్ కన్వీనర్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఇందులో 1,950 ఇంజనీరింగ్ విభాగానికి, 1,430 అగ్రి, ఫార్మాకు, ఐదు రెండు విభాగాలకు కలిపి వచ్చినట్టు తెలిపారు.

ఆంధ్రప్రభ
హైదరాబాద్
శుక్రవారం 20-2-2026

# ఈఏపీసెట్‌కు తొలిరోజు దరఖాస్తుల వెల్లువ

- **ఇంజనీరింగ్‌కు 1,950, అగ్రికల్చర్ ఫార్మసీకి అందిన 1,430 దరఖాస్తులు**

**హైదరాబాద్,ఆంధ్రప్రభబ్యూరో:** ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ (ఈఏపీ సెట్) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు తొలి రోజే దరఖాస్తులు వెల్లువెత్తాయి. జేఎన్టీయూ నిర్వహిస్తున్న ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్షకు సంబం ధించిన దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభించారు. గురువారం ఉదయం 11-30 గంటలకు దరఖాస్తుల స్వీకరణ కు సంబంధించిన వెబ్ సైట్ ను ఈఏపి సెట్ అధికారులు అందుబాటులోకి తీసుకు రాగా, సాయంత్రం 5-30 గంటల వరకు 3,385 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని ఉమ్మడి ప్రవేశ పరీక్ష కన్వీనర్, జేఎన్టీయూ రెక్టార్ ఆచార్య విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్‌కు 1,950 మంది, అగ్రికల్చర్, ఫార్మసీకి 1,430,ఇంజనీరింగ్, ఎగ్రికల్చర్, ఫార్మసీకి 5 మొత్తం 3,385 దరఖాస్తులు తొలిరోజు వచ్చాయని చెప్పారు. గురువారం మంచి రోజు కావడం, మూడం వెళ్లిపోవడంతో తొలిరోజునే ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని విజయకుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 20, ఫిబ్రవరి 2026

# మొదటిరోజు ఎప్‌సెట్‌కు 3,385 దరఖాస్తులు

**ఇంజినీరింగ్‌కు 1,950..**

**అగ్రికల్చర్, ఫార్మసీకి 1,430**

**ఎప్‌సెట్ కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఈఏపి(ఎప్) సెట్-2026కి సంబంధించి మొదటి రోజు 3385 దరఖాస్తులు వచ్చాయి. గురువారం నుంచి ఆన్‌లైన్‌లో ఎప్ సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో మొదటి రోజు సాయంత్రం 5 గంటల వరకు 3,385 దరఖాస్తులు వచ్చినట్టు ఎప్‌సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ కె విజయకుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు 1950 ఇంజనీరింగ్ దరఖాస్తులు రాగా, అగ్రికల్చర్, ఫార్మసీకి 1430 దరఖాస్తులు వచ్చినట్టు తెలి పారు. రెం డింటికి కలిపి మొదటి 5 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ నెల 14న నోటిఫికేషన్ జారీ చేయగా.. గురువారం నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 10వేలతో పరీక్షకు రెండు రోజుల ముందు వరకు అనగా.. మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 500 కాగా.. ఇతరులకు రూ. 900గా నిర్ణయించారు. రెండు పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 1000 కాగా, ఇతరులకు రూ. 1800గా నిర్ణయించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. రూ. 250 అపరాధ రుసుంతో ఏప్రిల్ 10 వరకు, రూ. 500తో ఏప్రిల్ 15 వరకు, రూ. 2500తో ఏప్రిల్ 20 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో ఏప్రిల్ 24 వరకు స్వీకరించనుండగా.. అపరాధ రుసుం రూ. 10వేలతో మే 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అగ్రికల్చర్ పరీక్షలను మే 4, 5 తేదిల్లో నిర్వహించనుండగా.. మే 9 నుంచి 11 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు.

# స్వదేశీ ఏఐ రూపకర్తలుగా వర్సిటీలు ఎదగాలి

## ఏఐయు సెంట్రల్ జోన్ విసిల సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** సాంకేతిక విప్లవ యుగంలో భారత విశ్వవిద్యాలయాలు కేవలం వినియోగదారులుగా కాకుండా స్వదేశీ ఆవిష్కరణల కేంద్రాలుగా ఎదగాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పిలుపు నిచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన సెంట్రల్ జోన్ వైస్‌ఛాన్సలర్ల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒయు చరిత్రాత్మక ఠాగూర్ ఆడిటోరి యంలో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయు), సహకారంతో నిర్వహిస్తున్న రెండో సెంట్రల్ జోన్ వైస్‌ఛాన్సలర్ల సదస్సు 2025-26 గురువారం ఘనంగా ప్రారంభమైంది. 'ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీల కలయిక కేవలం శాస్త్రీయ పురోగతికే పరిమితం కాదని, ఇది విద్యావ్యవస్థలో సమగ్ర మార్పులకు దారితీసే శక్తిగా నిలుస్తుంది' అని గవర్నర్ పేర్కొన్నారు. భవిష్యత్ ప్రపంచ పోటీలో నిలవాలంటే భారత ఉన్నత విద్యా సంస్థలు నైతిక విలువల ఆధారంగా స్వదేశీ ఏఐ పరిష్కారాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. 'సాంకేతికత సమాజంలోని చివరి వ్యక్తికీ అందుబాటులోకి రావాలంటే విశ్వవిద్యాలయాలు సమాజంతో అనుసంధానమై పనిచేయాలని సూచించారు. వికాసం అందరికీ చేరాలని, సాంకేతిక పురోగతి సమానత్వాన్ని పెంపొందించాలి' అని స్పష్టం చేశారు. ఏఐ ఆధారిత పరిశోధనలు, క్వాంటం సాంకేతికతలపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా దేశ అభివృద్ధి లక్ష్యాలు వేగవంతం అవుతాయని గవర్నర్ పేర్కొన్నారు. విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడంలో విశ్వవిద్యాలయాల పాత్ర కీలకమని అన్నారు. ఒయు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం స్వాగతోపన్యాసంలో విద్యార్థులను భావి సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత విద్యను ఏఐ, క్వాంటమ్ ఆధారిత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఓ.యూ రిజిస్ట్రార్ ప్రొ. గడ్డం నరేష్‌రెడ్డితో పాటు వివిధ విభాగాల డీన్స్, ప్రిన్సిపాల్స్, డైరెక్టర్లు, అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

**విద్యలో కృత్రిమ మేధ వినియోగం - కొత్త దిశగా అడుగులు**

విద్యా రంగంలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించేందుకు కార్య క్రమాన్ని ప్రకటించింది. విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సు ఎఐపై అవగాహన పెంపొందించడం, పరిశోధనలను ప్రోత్స హించడం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. పారదర్శకతకు ప్రాధాన్యమనే ప్రధాన కార్యక్రమంలో భాగం గా విద్యలో ఎఐ, ఇతర సాంకేతిక పద్ధతుల వినియోగంపై టెక్నాలజీ ఆధారిత చర్చలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు ప్రత్యేక కోర్సులు పారదర్శకమైన విశ్వవిద్యాలయ పరిపాలనలో భాగంగా ఎఐ సంబంధిత ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టే దిశగా చర్యలు ప్రారంభించారు. స్వదేశీ పరిష్కారాల ప్రోత్సాహం, 'మేక్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను ప్రోత్స హిస్తూ స్వదేశీ సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. గోప్యతా హక్కులను కాపాడే విధంగా ఫ్రేమ్‌వర్క్ రూపొందించనున్నట్లు వెల్లడించారు.

నవతెలంగాణ

శుక్రవారం 20 ఫిబ్రవరి 2026

# వర్సిటీలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## ఆ ఫలాలు చివరి వ్యక్తి వరకు అందాలి : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

- ఉస్మానియాలో ఘనంగా ప్రారంభమైన ఏఐయూ సెంట్రల్ జోన్ వీసీల సదస్సు
- ఏఐ, క్వాంటం టెక్నాలజీ ఆధారిత ఉన్నత విద్యపై విస్తృత చర్చలు



నవతెలంగాణ-ఉస్మానియా యూనివర్సిటీ

వర్సిటీలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. భారత ఉన్నత విద్యా రంగంలో సాంకేతిక ఆధారిత విప్లవా త్మక మార్పులకు ఓయూ వేదికగా నిలిచింది. ఓయూ ఠాగూర్ ఆడిటో రియంలో గురువారం అసోసియేషన్...15లో

# వర్సిటీలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో "సెంట్రల్ జోన్ వైస్ ఛాన్సలర్ల సదస్సు 2025-26"ను గవర్నర్ ఘనంగా ప్రారంభించారు. "ఏఐ, క్వాంటం టెక్నాలజీ ఆధారిత ఉన్నత విద్యా సంస్థల నిర్మాణం" ప్రధాన అంశంగా రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ సదస్సుకు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి 100 మందికి పైగా వైస్ ఛాన్సలర్లు హాజరయ్యారు. ఏఐయూ ప్రతినిధులతో పాటు ఏఐసీటీఈ, ఎన్ఏఏసీ, ఐసీఏఆర్ వంటి జాతీయ స్థాయి సంస్థల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటం టెక్నాలజీల కలయిక శాస్త్రీయ పురోగతికే పరిమితం కాకుండా నేటి విద్యా వ్యవస్థకు అత్యవసరమని అన్నారు. విశ్వవిద్యాలయాలు కేవలం సాంకేతిక వినియోగదారులుగా కాకుండా, భారతీయ విలువలను ప్రతిబింబించే స్వదేశీ ఏఐ పరిష్కారాల రూపకర్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సాంకేతిక ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు అందించాలని సూచించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉన్నత విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏఐ, క్వాంటం మయంగా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో యూనివర్సిటీల పనితీరు అద్భుతంగా ఉందన్నారు. తమ హయాంలో ఉన్నత విద్యామండలి చేపట్టిన విద్యా, ఉపాధి పరమైన సంస్కరణలు వివరించారు. ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం స్వాగతోపన్యాసం చేస్తూ విద్యార్థులను భావి సాంకేతికతకు సిద్ధం చేయాలని ఆకాంక్షించారు. విద్యావేత్తలు కేవలం జ్ఞానాన్ని అందించేవారిగా కాకుండా 'ఇంటెలిజెన్స్ ఆర్కిటెక్ట్స్'గా మారాలని ఆయన సూచించారు.

శుక్రవారం | హైదరాబాద్
20.02.2026
www.v6velugu.com

ప్రభాత **వెలుగు**

# డిగ్రీ కాలేజీ పోస్టుల భర్తీకి కొత్త రూల్స్

- అకడమిక్ స్కోరుకు 50, పరీక్షకు 40, ఇంటర్వ్యూకు 10 మార్కులు
- అసిస్టెంట్ ప్రొఫెసర్, లైబ్రేరియన్, పీడీ నియామకాలకు గైడ్‌లైన్స్
- టీజీపీఎస్సీ ద్వారానే రిక్రూట్‌మెంట్.. ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని సర్కారు డిగ్రీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ (డీఎల్), లైబ్రేరియన్, ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను ఖరారు చేసింది. గతంలో ఉన్న గందరగోళాన్ని తొలగిస్తూ, కోర్టు కేసులకు తావులేకుండా ఉండేలా ఎంపిక ప్రక్రియపై గైడ్ లైన్స్ ను విడుదల చేస్తూ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. టీజీపీఎస్సీ ద్వారానే ఈ నియామకాలు చేపట్టనున్నారు.

**ఎంపిక ప్రక్రియ ఇలా..**

కొత్త జీవో ప్రకారం.. ఎంపిక ప్రక్రియను మొత్తం మూడు భాగాలుగా విభజించారు. అభ్యర్థుల ప్రతిభను 100 మార్కులకు లెక్కగట్టి ఫైనల్ సెలక్షన్ చేస్తారు. అయితే, గతంలో కేవలం రాత పరీక్షకే వంద శాతం మార్కులు ఉండేవి. కానీ, ఈసారి దీన్ని మార్చారు. అకడమిక్ స్కోర్ కు అభ్యర్థి గత విద్యారికార్డుల ఆధారంగా గరిష్టంగా 50 శాతం వెయిటేజీ ఇస్తారు. సబ్జెక్టు నైపుణ్యాన్ని పరీక్షించేందుకు నిర్వహించే రాత పరీక్షకు 40 శాతం వెయిటేజీ ఉంటుంది. వ్యక్తిగత ఇంటర్వ్యూకు 10 శాతం మార్కులు కేటాయించారు. టీజీపీఎస్సీ నిర్వహించే ఈ రాత పరీక్షలో మొత్తం 150 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. దీనికి రెండున్నర టైమ్ ఇస్తారు. రాత పరీక్షలో క్వాలిఫై కావాలంటే ఓసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 40 శాతం, బీసీలకు 35 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 30 శాతం కనీస మార్కులు రావాల్సి ఉంటుంది.

**1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు**

రాత పరీక్షలో వచ్చిన మార్కులు 40% వెయిటేజీ, అకడమిక్ స్కోర్ 50% వెయిటేజీ కలిపి మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు. దీని ఆధారంగా ప్రతి కేటగిరీలో ఒక్కో పోస్టుకు ఐదుగురు అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు ఎంపిక చేస్తారు. చివరగా రాత పరీక్ష, అకడమిక్ స్కోర్, ఇంటర్వ్యూ మార్కులన్నీ కలిపి రిజర్వేషన్ల ప్రకారం తుది జాబితాను ప్రకటిస్తారు.

**యూజీసీ నిబంధనల ప్రకారమే..**

ఈ నియామకాలన్నీ యూజీసీ - 2018 రెగ్యులేషన్స్, తర్వాతి సవరణల ప్రకారమే జరుగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇంటర్వ్యూల నిర్వహణ కోసం టీజీపీఎస్సీ చైర్మన్ లేదా వారి ప్రతినిధి అధ్యక్షతన, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్, ముగ్గురు సబ్జెక్టు నిపుణులతో కూడిన సెలక్షన్ కమిటీ ఉంటుంది. కోర్టు వివాదాలు రాకుండా ఉండేందుకే ఈ సమగ్ర ఉత్తర్వులు ఇచ్చినట్లు ప్రభుత్వం పేర్కొంది.

# డిగ్రీలో ఏవియేషన్, డిఫెన్స్ కోర్సులు

- మారుతున్న కాలానికి తగ్గట్టు కొత్త సబ్జెక్టులు
- వచ్చే ఏడాది దోస్త్‌లో 11 కొత్త కోర్సులు ఎంట్రీ
- జాబ్ ఓరియెంటెడ్ కోర్సులకు టీజీసీహెచ్ఈ ప్రాధాన్యం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని డిగ్రీ విద్యార్థులకు ఇకపై జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటి వరకున్న ట్రెడిషనల్ కోర్సులతో పాటు ఇండస్ట్రీ అవసరాలకు తగ్గట్టుగా ఏవియేషన్, డిఫెన్స్, ఫిన్ టెక్ వంటి విభాగాల్లో సరికొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ) నిర్ణయించింది. వచ్చే 2026- 27 విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సులు అమలులోకి రానున్నాయి. స్టేట్‌లోని డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ద్వారా సీట్లను భర్తీ చేస్తున్నారు. బకెట్ సిస్టమ్ రావడంతో వందలాది సబ్జెక్టులు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే మారుతున్న కాలానికి తగ్గట్టుగా కొత్త కోర్సులను తీసుకొస్తూనే, అడ్మిషన్లు లేని కోర్సులనూ ఎత్తేసేందుకు టీజీసీహెచ్ఈ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా డిగ్రీలో 11 కొత్త కోర్సులు, పీజీలో రెండు కోర్సులను తీసుకురానున్నది. ముఖ్యంగా ఏవియేషన్, డిఫెన్స్ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేలా వీటిని రూపొందించారు.

**కొత్త కోర్సులు ఇవే..**

ఏవియేషన్‌లో బీబీఏ ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్స్, ఎయిర్‌స్పేస్ మేనేజ్‌మెంట్ కోర్సుతో పాటు పీజీ స్థాయిలో ఎంఏ ఏవియేషన్ మేనేజ్‌మెంట్ అందుబాటులోకి రానుంది. మరోపక్క డిఫెన్స్ లో బీఏ డిఫెన్స్, సెక్యూరిటీ, పొలిటికల్ సైన్స్, ఎంఏ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ కోర్సులను ప్రవేశపెడుతున్నారు. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ కేటగిరీలో బీకామ్ ఫిన్ టెక్, బిజినెస్ ఇంటెలిజెన్స్ అండ్ అనలిటిక్స్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ ఫైనాన్స్ అకౌంట్స్, బీకామ్ ఇకామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్ కోర్సులు రానున్నాయి. వీటితో పాటు బీబీఏ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, బీఎస్సీ మల్టీమీడియా డిజైన్ అండ్ యానిమేషన్, బీఎస్సీ ఫుడ్ సెక్యూరిటీ అండ్ ఫుడ్ టెక్నాలజీ, బీబీఏ రూరల్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులకు పర్మిషన్ ఇచ్చారు.

**కొత్త కోర్సులకు నోటిఫికేషన్ విడుదల**

రాష్ట్రంలోని ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో కొత్త యూజీ, పీజీ కోర్సుల మంజూరు, కోర్సుల మార్పులు, మీడియం మార్పులకు సంబంధించి టీజీసీహెచ్ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు టీజీసీహెచ్ఈ సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్ తెలిపారు. కాలేజీలు మార్చి 9వ తేదీ వరకు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుని, మార్చి 10కల్లా కార్యాలయంలో సమర్పించాలన్నారు.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
20.02.2026
www.v6velugu.com

## కార్పొరేట్ సంస్థలకు సీఎస్సార్‌లాగే..

# వర్సిటీలకు ఈఎస్సార్

### ఎడ్యుకేషన్‌పై సోషల్ రెస్పాన్సిబిలిటీ తీస్కోవాలి: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

- కేవలం డిగ్రీలు ఇచ్చే కేంద్రాలుగా యూనివర్సిటీలు మిగిలిపోవద్దు
- టెక్నాలజీ అందిపుచ్చుకున్నవాళ్లే ప్రపంచాన్ని శాసిస్తారు
- 'ఏఐ ఫర్ ఆల్' అనే నినాదంతో ముందుకు సాగాలి
- ఓయూలో ఏఐయూ వైస్ చాన్స్‌లర్ల సదస్సులో స్పీచ్


ఓయూలో జరిగిన ఏఐయూ వీసీల సదస్సులో జిష్ణుదేవ్ వర్మ, బాలకిష్టారెడ్డి, కుమార్ తదితరులు

**హైదరాబాద్, వెలుగు:** కార్పొరేట్ సంస్థలకు 'సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)' ఉన్నట్లే, విద్యాసంస్థలకు కూడా 'ఈఎస్ఆర్(ఎడ్యుకేషనల్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)' ఉండాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. విద్యా సంస్థలు కేవలం డిగ్రీలు ఇచ్చే కేంద్రాలుగా కాకుండా, సమాజానికి తిరిగి ఎంతో కొంత సాయం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. డిజిటల్ ఇండియా, నేషనల్ క్వాంటమ్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల స్ఫూర్తితో.. తెలంగాణలోని విద్యాసంస్థలు పరిశోధనల్లో ముందుండాలని కోరారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో 'సెంట్రల్ జోన్ వైస్ చాన్స్ లర్ల సదస్సు 2025-26' ప్రారంభమైంది. 'ఏఐ, క్వాంటమ్‌ఎనేబుల్డ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్' అనే థీమ్‌తో జరుగుతున్న ఈ రెండ్రోజుల సదస్సుకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సహా 6 రాష్ట్రాల నుంచి 100 మందికి పైగా వీసీలు హాజరై భవిష్యత్ విద్యా విధానంపై చర్చించారు. సదస్సును ప్రారంభించిన అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. టెక్నాలజీ అనేది సమాజంలో అంతరాలను పెంచేదిగా కాకుండా, అందరినీ కలుపుకుపోయేలా ఉండాలని అన్నారు. టెక్నాలజీనిఅందిపుచ్చుకున్నవాళ్లే ప్రపంచాన్ని నడిపిస్తారని చెప్పారు. 'ప్రస్తుతం మనం 5వ పారిశ్రామిక విప్లవంలో ఉన్నాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ యుగంలో మన విద్యాసంస్థలు కేవలం డిగ్రీలు ఇచ్చే కేంద్రాలుగా మిగిలిపోకూడదు' అని సూచించారు.

**చిన్న నగరాలే ఆదర్శం..**

దేశంలో ఆవిష్కరణలు కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాలేదని గవర్నర్ గుర్తుచేశారు. టైర్2, టైర్3 నగరాల నుంచి ఎక్కువ పేటెంట్లు ఫైల్ అవుతున్నాని, ఇది మంచి పరిణామమని పేర్కొన్నారు. జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ అనే నినాదానికి ప్రధాని మోదీ 'జై అనుసంధాన్'ను జోడించారని తెలిపారు. మన వర్సిటీలు పరిశోధనలకు ఇంజన్లుగా మారాలని పిలుపునిచ్చారు. మనం విదేశీ టెక్నాలజీని కొనుక్కొనే వాళ్లుగా కాకుండా, మనమే ప్రొడక్ట్స్ తయారు చేసే స్థాయికి ఎదగాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కొందరి సొత్తు కాకూడదని, 'ఏఐ ఫర్ ఆల్' అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, జాతీయ భావం పెంపొందించేలా విద్యా బోధన ఉండాలని వీసీలకు గవర్నర్ సూచించారు.

### ప్రపంచం 'టెక్నో- పోలార్'గా మారుతోంది: ప్రొ. బాలకిష్టారెడ్డి

గతంలో ప్రపంచం బైపోలార్, యూనిపోలార్‌గా ఉండేదని, కానీ భవిష్యత్తు మాత్రం 'టెక్నో–పోలార్'గా మారబోతోందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి అన్నారు. టెక్నాలజీ మనిషికి సౌకర్యాలు పెంచిన మాట వాస్తవమే అయినా.. అది ప్రభుత్వాల సార్వభౌమత్వానికే సవాల్ విసురుతోందని చెప్పారు. సైబర్ క్రైమ్ లాంటి నేరాలకు దేశాల సరిహద్దులు ఉండబోవని, ఇక్కడే కూర్చొని వేరే దేశంలో నేరం చేయొచ్చని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను ప్రభావితం చేసిన అంశాల్లో గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, డిజిటైజేషన్‌తో పాటు ఇప్పుడు 'కొవిడైజేషన్' కూడా చేరిందని చెప్పారు. సామాన్యుడి గుమ్మం వరకు నాణ్యమైన విద్యను తక్కువ ఖర్చుతో అందించడమే టీజీసీహెచ్ఈ లక్ష్యమని స్పష్టం చేశారు.

**ఓయూ ఏఐ సెంటర్.. ఇక నేషనల్ హబ్: వీసీ కుమార్ మొలుగరం**

ఉస్మానియా యూనివర్సిటీలోని 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్'ను విస్తరిస్తున్నట్లు ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ప్రకటించారు. ఇకపై ఈ సెంటర్ స్మార్ట్ సిటీలు, రవాణా, హెల్త్ కేర్ సిస్టమ్స్ కోసం పని చేసే జాతీయ స్థాయి హబ్‌గా మారుతుందన్నారు. ఇండియా ఏఐ మిషన్, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా.. విద్యార్థులను కేవలం పట్టభద్రులుగా కాకుండా 'ఇంటెలిజెన్స్ ఆర్కిటెక్ట్'లుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. రేపటి తరం గ్లోబల్ లీడర్లుగా ఎదగాలంటే ఏఐ ఆధారిత పరిశోధనలే కీలకమని ఏఐయూ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ వినయ్ కుమార్ పాఠక్ అన్నారు. నైతిక విలువలతో కూడిన టెక్నాలజీని బోధనలో ఎలా వాడాలో ఈ సదస్సు దిశానిర్దేశం చేస్తుందని ఏఐయూ సెక్రటరీ జనరల్ డాక్టర్ పంకజ్ మిట్టల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం నరేశ్ రెడ్డి, వివిధ వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

మన తెలంగాణ
శుక్రవారం 20, ఫిబ్రవరి 2026

# ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం

## తొలి రోజు 3,385 దరఖాస్తులు

**మనతెలంగాణ**/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టిజిఎప్‌సెట్(ఎప్‌సెట్) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. తొలిరోజు సాయంత్రం 3,385 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, ఇంజనీరింగ్ విభాగానికి 1,950 మంది, అగ్రి, ఫార్మా విభాగాలకు 1,430 మంది, రెండింటికీ ఐదు గురు దరఖాస్తు చేసుకున్నట్లు ఎప్‌సెట్ కన్వీనర్ విజయ్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఏప్రిల్ 4 వరకు విద్యార్థులు ఫీజు చెల్లించవచ్చు. ఈసారి సెట్‌ల దరఖాస్తు ఫీజుల్లో ఎటువంటి మార్పు లేదు. మే 4,5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు, మే 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

THE NEW INDIAN EXPRESS
HYDERABAD
TELANGANA
FRIDAY 20.02.2026

# AI, quantum integration a pedagogical necessity: Guv

EXPRESS NEWS SERVICE
@ Hyderabad

"THE intersection of AI and quantum technology is not just a scientific milestone but a pedagogical necessity. Our universities must transition from being consumers of technology to becoming the architects of indigenous AI solutions that reflect Indian ethics and values," Governor Jishnu Dev Varma said while speaking during the inaugural session of the Central Zone Vice Chancellors' Meet 2025-26 on Thursday.

Osmania University, in collaboration with the Association of Indian Universities, hosted the inaugural session of the Central Zone Vice Chancellors' Meet 2025–26, bringing together over 100 vice chancellors from Chhattisgarh, Madhya Pradesh, Maharashtra, Odisha, Telangana and Uttar Pradesh.

> **By focusing on AI-driven research today, we are ensuring that the leaders of tomorrow's India are equipped with the computational intelligence required to lead on a global stage**
>
> Prof Vinay Kumar Pathak, president of AIU

The two-day conclave focused on the theme 'Creating AI and Quantum-Enabled Higher Educational Institutions'. During the conference, dignitaries deliberated on integrating AI and quantum technologies into mainstream learning, leveraging AI for transparent administration, promoting 'Made in India' AI products, and establishing global standards for responsible technology use.

The Governor underscored the urgency of integrating emerging technologies into higher education and emphasised the state's commitment to fostering innovation-driven academic ecosystems. Vice Chancellor of Osmania University Prof Kumar Molugaram announced the strategic repositioning of the university's Centre of Excellence in Artificial Intelligence and Machine Learning (CoE-AIML) as an institutional hub for Artificial Intelligence applications in smart cities, intelligent transportation, reliable healthcare systems and scalable infrastructure. The centre is envisioned as a national academic and technology resource platform to support government bodies, public sector units and inter-university collaborations.

Prof V Balakishta Reddy, Chairman of the Telangana Council of Higher Education (TGCHE), said the transition from traditional classrooms to AI- and Quantum-enabled ecosystems is no longer optional.

# ఎప్‌సెట్ దరఖాస్తుల్లో పొరపాట్లు

- బైపీసీ వారు ఇంజనీరింగ్‌కు,
- ఎంపీసీ వారు అగ్రికల్చర్‌కు అప్లై చేస్తున్న వైనం
- అప్రమత్తం చేసిన అధికారులు
- 52 మంది పేర్లలోనూ అచ్చుతప్పులు
- రెండ్రోజుల్లో 11వేలకు చేరువైన అప్లికేషన్లు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): టీజీ ఎప్‌సెట్-2026 దరఖాస్తు ప్రక్రియలో అభ్యర్థులు తడబడుతున్నారు. అధికారులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ దరఖాస్తు సమయంలో తప్పిదాలు చేస్తున్నారు. ముఖ్యంగా పరీక్షా విభాగం ఎంపికలో గందరగోళానికి గురవుతున్నారు. 11 మంది బైపీసీ అభ్యర్థులు పొరపాటున ఇంజనీరింగ్‌కు దరఖాస్తు చేయగా, మరో ఏడుగురు ఎంపీసీ అభ్యర్థులు అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాన్ని ఎంచుకున్నారు. బ్యాక్‌ఎండ్ టెక్నాలజీ ద్వారా ఈ తప్పులను పసిగట్టిన హెల్ప్‌లైన్ సిబ్బంది, వెంటనే సదరు అభ్యర్థులకు ఫోన్ చేసి వివరాలు సరిదిద్దుకోవాలని సూచించారు. ఎప్‌సెట్‌కు రెండు రోజుల్లోనే సుమారు 10,924 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ఇంజనీరింగ్ విభాగానికి 6,800 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 4,111 మంది దరఖాస్తు చేయగా, రెండు పరీక్షలకు కలిపి మరో 13 మంది దరఖాస్తులు సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, సుమారు 52 మంది అభ్యర్థులు తమ పేర్లు, మొబైల్ నంబర్లు, ఈ-మెయిల్ ఐడీలను సరిగా నమోదు చేయడంలో విఫలమయ్యారు. ముఖ్యంగా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సిలబస్ చదివిన విద్యార్థులు తమ వివరాలను మాన్యువల్‌గా ఎంటర్ చేసే క్రమంలో తప్పులు దొర్లినట్లు అధికారులు గుర్తించారు. మరోవైపు, ఇంటర్నెట్ సెంటర్లకు వెళ్లి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అక్కడి నిర్వాహకుల పొరపాట్ల వల్ల తమ వివరాలు తప్పుగా నమోదయ్యాయని ఎప్‌సెట్ కార్యాలయానికి వచ్చి వాపోయారు. కాగా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించేముందు వివరాలన్నీ సరిగా ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని సెట్ కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి సూచించారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, శనివారం 21 ఫిబ్రవరి 2026

# ఫీజుల పిడుగు

## ట్యూషన్ ఫీజుల పెంపునకు రంగం సిద్ధం




- రీయింబర్స్‌మెంట్ మాత్రం పెంచని కాంగ్రెస్ సర్కార్
- పెరిగిన ఫీజులు బీసీ వర్గాల జేబు నుంచి కట్టాల్సిందే
- నష్టపోనున్న బీసీ విద్యార్థులు
- ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీలో భరించలేని పరిస్థితులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): పలు ప్రొఫెషనల్ కోర్సుల ఫీజులు భారీగా పెరుగబోతున్నాయి. ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ వంటి కోర్సులు మరింత ఖరీదైనవి కాబోతున్నాయి. బీసీ వర్గాలకు చెందిన విద్యార్థుల జేబులకు చిల్లులు పడబోతున్నాయి. ఇంజినీరింగ్ ట్యూషన్ ఫీజులకు కోతపెట్టిన సర్కార్.. మిగతా కోర్సుల ఫీజులను భారీగా పెంచబోతున్నది. 2025-28 (మూడు విద్యా సంవత్సరాల) ట్యూషన్ ఫీజుల ఫైల్ ప్రస్తుతం సర్కార్ పరిశీలనలో ఉంది. సీఎం ఆమోదమే తరువాయి అన్నట్టుగా పరిస్థితులున్నాయి. ఇదే జరిగితే ప్రొఫెషనల్ కోర్సుల ఫీజులు అమాంతం పెరుగనున్నాయి. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ సిఫారసుల ఆధారంగా ఫీజులను ఖరారుచేయనున్నది.

### ఇదీ పరిస్థితి..

- 120 ఫార్మసీ కాలేజీలకు 50 కాలేజీల్లో ఫీజులు భారీగా పెరుగబోతున్నాయి. అత్యల్ప ఫీజు రూ. 45వేలకు చేరింది.
- ఏడు కాలేజీల్లో ఫీజులు రూ.లక్ష దాటనున్నాయి. అత్యధికంగా గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్‌ల ఫీజు ఏడాదికి రూ. 1.21 లక్షలుగా ఉంది.
- ఎంబీఏ కోర్సు ఫీజులు సైతం భారీగా పెరుగబోతున్నాయి. సీబీఐటీ, భవన్స్ వివేకానంద కాలేజ్ ఆఫ్ సైన్స్‌ల్లో అత్యధికంగా రూ. 1.23లక్షల ఫీజులను టీఏఎఫ్ఆర్సీ సిఫారసుచేసింది. 9 ఎంబీఏ కాలేజీల్లో ఫీజు లక్షదాటింది.
- ఎంసీఏ ప్రోగ్రామ్ ఫీజు సైతం రూ. 1.23లక్షలకు పెంచారు. ఇది వరకు 1.10లక్షలుంటే ఏకంగా రూ. 23వేలు పెంచారు. ఈ కోర్సులో ఏకంగా 49 కాలేజీల్లో ఫీజులు పెంచారు.

### రీయింబర్స్‌మెంట్ నిర్వీర్యం..

పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలుస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కాంగ్రెస్ సర్కార్ నిర్వీర్యం చేస్తున్నది. ఉన్నత చదువులు చదువుకుందామనుకున్న వారి ఆశలను అడియాశలు చేస్తున్నది. రీయింబర్స్‌మెంట్ కింద అందిస్తున్న మొత్తాన్ని సర్కార్ పెంచడం లేదు. కానీ మరోవైపు ఇంజినీరింగ్, పార్మసీ, ఎంబీఏ వంటి కోర్సుల ఫీజులను మాత్రం అమాంతం పెంచుతున్నది. అటు నయా పైసా అదనంగా ఇవ్వకపోగా, మరోవైపు ఫీజుల మోత మోగిస్తున్నది. ఎడాపెడా పెంచి సర్కార్ చేతులు దులుపుకుంటున్నది. ఫలితంగా ఈ భారం తల్లిదండ్రులపై పడుతున్నది. రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూడా సర్కార్ విడుదల చేయడంలేదు. ఈ విద్యాసంవత్సరంతో కలిపితే బకాయిల మొత్తం రూ. 12,500 కోట్లు అవుతుంది.

### బీసీలకు సర్కార్ ఇచ్చేది 35వేలే..

బీసీ విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ కింద సర్కార్ కేవలం రూ. 35వేలు మాత్రమే ఇస్తున్నది. మిగిలిన మొత్తాన్ని విద్యార్థి జేబులో నుంచి చెల్లించుకోవాల్సిందే. ఉదాహరణకు రూ. లక్ష ఫీజున్న కాలేజీల్లో విద్యార్థి చేరితే సర్కార్ రూ. 35వేలు ఇవ్వనుండగా, విద్యార్థి సొంతంగా రూ. 65వేలు కట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఎంబీఏ కోర్సులో చేరే బీసీ విద్యార్థి 1.23లక్షల ఫీజున్న కాలేజీలో సీటు వస్తే.. రూ. 88వేలు అదనంగా కట్టాల్సిన పరిస్థితులున్నాయి. బీసీ విద్యార్థులకు ఇచ్చే రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని పెంచాలని బీసీ సంఘాలు కోరుతున్నాయి.

## ఎప్‌సెట్ దరఖాస్తులు నింపడంలో తప్పులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ -2026 ఆన్‌లైన్ దరఖాస్తులను పూరించడంలో విద్యార్థులు తప్పుల మీద తప్పులు చేస్తున్నారు. ఒక ఆప్షన్‌కు బదులు మరో ఆప్షన్ ఎంపిక చేసుకుంటున్నారు. తొలి రెండు రోజుల్లోనే దాదాపు 100 మంది వరకు విద్యార్థులు దరఖాస్తులను తప్పుగా పూరించారు. ఈ మేరకు దరఖాస్తులను పూరించే సమయంలో తొందరపాటు పనికిరాదని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

శనివారం | హైదరాబాద్
21.02.2026
www.v6velugu.com
ప్రభాత
వెలుగు

## బైపీసీ స్టూడెంట్లు

# ఇంజినీరింగ్‌కు అప్లయ్ చేసిన్రు

- ఎంపీసీ వాళ్లు అగ్రికల్చర్‌కు టిక్ పెట్టిన్రు
- ఎప్‌సెట్ అప్లికేషన్లలో ఆగమాగం
- కన్‌ఫ్యూజ్ అవుతున్న అభ్యర్థులు

**హైదరాబాద్, వెలుగు:** టీజీ ఎప్ సెట్ అప్లికేషన్ల ప్రక్రియలో స్టూడెంట్లు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. ఇంటర్ లో తాము చదివిన గ్రూప్ కు, ఎప్ సెట్ లో రాసే ఎగ్జామ్ కు సంబంధం లేకుండా ఆప్షన్లు ఇస్తున్నారు. ఇప్పటివరకూ వచ్చిన దరఖాస్తుల్లో బైపీసీ విద్యార్థులు అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీం ఎంచుకోవాల్సి ఉండగా.. పొరపాటున 'ఇంజనీరింగ్' స్ట్రీమ్ కు అప్లై చేశారు. ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తుల్లో 11 మంది బైపీసీ స్టూడెంట్లు ఈ తప్పు చేసినట్లు అధికారులు గుర్తించారు. మరోవైపు ఎంపీసీ విద్యార్థులు కూడా ఏడుగురు ఇంజనీరింగ్‌కు బదులు 'అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ'కి అప్లై చేశారు. ఎన్నిసార్లు చెబుతున్నా అభ్యర్థులు తప్పులు చేస్తూనే ఉన్నారని ఈఏప్ సెట్ కన్వీనర్ డాక్టర్ కె.విజయ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పర్సనల్ డీటెయిల్స్ ఎంటర్ చేయడంలో స్టూడెంట్లు అయోమయానికి గురికావొద్దని ఆయన సూచించారు. ఇప్పటివరకు వచ్చిన వాటిలో 52 అప్లికేషన్లలో అక్షర దోషాలు ఉన్నట్లు కన్వీనర్ తెలిపారు. అయితే, విద్యార్థి పేరు, డేటాఫ్ బర్త్ , మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ, రిజర్వేషన్ క్యాటగిరీ (క్యాస్ట్) తదితర వాటిని తప్పుగా ఎంటర్ చేస్తున్నారని వివరించారు. అయితే, 'ఫైనల్ సబ్మిట్' కొట్టే ముందే ప్రివ్యూలో అన్ని వివరాలు సరిచూసుకోవాలని, లేదంటే హాల్ టికెట్లు వచ్చేటప్పుడు ఇబ్బంది అవుతుందని ఆయన హెచ్చరించారు.



### 10 వేలు దాటిన అప్లికేషన్లు..

**రాష్ట్రంలో టీజీ ఎప్ సెట్–2026 దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. రెండో రోజు శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు మొత్తం 10,924 దరఖాస్తులు వచ్చినట్లు కన్వీనర్ డాక్టర్ కె.విజయ కుమార్ రెడ్డి తెలిపారు. దీనిలో ఇంజినీరింగ్ స్ట్రీంకు అత్యధికంగా 6,800 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి 4,111 మంది అప్లై చేసుకోగా.. రెండింటికి కలిపి 13 మంది దరఖాస్తు చేశారు.**

ఆంధ్రప్రభ

హైదరాబాద్

శనివారం 21 - 2 - 2026

# డిగ్రీలో ఏవియేషన్, డిఫెన్స్ కోర్సులు

- ఉపాధి లక్ష్యంగా 11 కొత్త కోర్సులకు టీజీసీహెచ్ఈ పచ్చజెండా
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమల్లోకి..
- దోస్త్ ద్వారా ప్రవేశాలు.. కాలేజీల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ**: రాష్ట్రంలోని డిగ్రీ విద్యార్థుల కోసం ఉన్నత విద్యా మండలి ( టీజీసీహెచ్ఈ) విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. కేవలం సంప్రదాయ కోర్సులకే పరిమితం కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా, పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తుంది. ఇందులో భాగంగా డిగ్రీ స్థాయిలో ఏవియేషన్, డిఫెన్స్, ఫిన్ టెక్ వంటి వినూత్న విభాగాల్లో 11 కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. ఈ కొత్త కోర్సులు 2026-27 విద్యా సంవత్సరం నుండి అమ ల్లోకి రానున్నాయి. ప్రస్తుతం ఉన్న ట్రెడిషనల్ కోర్సుల్లో అడ్మిషన్లు



తగ్గడం, వాటి వల్ల ఆశించిన స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించకపోవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అడ్మిషన్లు లేని పాత కోర్సుల స్థానంలో, యువతకు వెంటనే ఉపాధి కల్పించే ఏవియేషన్, డిఫెన్స్ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ఈ కొత్త సిలబస్‌ను రూపొం దించారు. ఈ సీట్లను కూడా రాష్ట్రస్థాయి దోస్త్ ఆన్‌లైన్ సర్వీసెస్ ద్వారానే భర్తీ చేయనున్నారు.

**కొత్తగా రానున్న కోర్సులు ఇవే..**

మొత్తం 11 యూజీ (డిగ్రీ), రెండు పీజీ కోర్సులను టీజీసీహెచ్ఈ ఆమోదించింది. ఏవియేషన్ రంగంలో బీబీఏ ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్స్, ఎయిర్‌స్పేస్ మేనేజ్‌మెంట్. పీజీ స్థాయిలో ఎంబీఏ ఏవియేషన్ మేనేజ్‌మెంట్ ఉన్నాయి. డిఫెన్స్ రంగంలో బీఏ డిఫెన్స్, సెక్యూరిటీ, పొలిటికల్ సైన్స్. పీజీలో ఎంఏ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ ఉన్నాయి. ఇక బీకామ్ ఫిన్ టెక్, బిజినెస్ ఇంటెలిజెన్స్ అండ్ అనలిటిక్స్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ ఫైనాన్స్ అకౌంట్స్, బీకామ్ ఈ-కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్. బీబీఏ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, బీఎస్సీ మల్టీమీడియా డిజైన్ అండ్ యానిమేషన్, బీఎస్సీ ఫుడ్ సెక్యూరిటీ అండ్ టెక్నాలజీ, బీబీఏ రూరల్ మేనేజ్‌మెంట్ కోర్సులున్నాయి.

**నోటిఫికేషన్ విడుదల-వచ్చే నెల 9న చివరి తేది**

రాష్ట్రంలోని ప్రైవేట్, ఎయిడెడ్, అన్-ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల్లో ఈ కొత్త కోర్సుల మంజూరు కోసం టీజీసీహెచ్ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. కొత్త కోర్సులతో పాటు మీడియం మార్పులు, అదనపు సీట్ల కేటాయింపు కోసం కాలేజీలు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. ఆసక్తి గల కళాశాలలు వచ్చే నెల 9వ తేదీలోపు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, 10వ తేదీ కల్లా సంబంధిత పత్రాలను కార్యాలయంలో సమర్పించాలని పేర్కొంది.

# దేశంలో 32 ఫేక్ యూనివర్సిటీలు

## జాబితా విడుదల చేసిన యూజీసీ

న్యూఢిల్లీ: దేశంలో అర్హత లేని ఫేక్ యూనివర్సిటీలు 32 ఉన్నట్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తించింది. ఆ యూనివర్సిటీల జాబితాను శనివారం తాజాగా విడుదల చేసింది. వీటిలో చదివే, చదవాలనుకొనే విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పనిచేసే యూజీసీ దేశంలో కొనసాగుతున్న యూనివర్సిటీల అర్హతలపై సమీక్ష చేస్తుంది. యూజీసీ చట్టం ప్రకారం అర్హత లేని యూనివర్సిటీలు ఇచ్చే డిగ్రీలు, పీజీలు చెల్లవు. తాజా జాబితా ప్రకారం ఏపీలోని గుంటూరులో ఉన్న క్రిస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖపట్నంలోని బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియాలు నకిలీవి. రాష్ట్రాల వారీగా చూస్తే ఢిల్లీలో




12, యూపీలో 4, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లో రెండు చొప్పు నకిలీ యూనివర్సిటీలు ఉన్నట్టు తేలింది.

# సెట్ ఎగ్జామ్స్‌పై అవగాహనకు హెల్ప్‌లైన్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : ఎప్‌సెట్, పీజీఈసెట్, ఈసెట్ వంటి ప్రైవేట్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు సెట్ పరీక్షలకు దరఖాస్తులు చేసుకోవడానికి కావాల్సిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జేఎన్‌టీయూలోని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నిర్ణయించింది. అందుకోసం ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇలాంటి ప్రవేశ పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి? పరీక్షలకు ఏ విధంగా దరఖాస్తులు చేసుకోవాలి? కౌన్సెలింగ్‌కు ఎలా హాజరు కావాలి, ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఫోరం ఆధ్వర్యంలో హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేశామని ఫోరం నాయకులు తెలిపారు. వివరాల కోసం దిలీప్ 7801009838, రాహుల్‌నాయక్ 9392868221 ఫోన్ నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

ఆంధ్రజ్యోతి

# 12 రాష్ట్రాల్లో 32 నకిలీ వర్సిటీలు

## ఢిల్లీలో 12, ఏపీలో 2.. యూజీసీ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 32 నకిలీ యూనివర్సిటీలున్నాయని, ఇవి ఇచ్చే డిగ్రీలు చెల్లవని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) వెల్లడించింది. ఢిల్లీలో అత్యధికంగా 12 నకిలీ యూనివర్సిటీలున్నాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో రెండు నకిలీ వర్సిటీలున్నాయని, గుంటూరులోని కాకుమానువారి తోటలో క్రైస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖపట్నంలోని ఎన్జీవోస్ కాలనీలో బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా పేర్లతో ఇవి ఉన్నాయని యూజీసీ తెలిపింది. ఈ వర్సిటీలపై చర్యలు తీసుకోవాలని ఆయా రాష్ట్రాలను కోరింది.



Prof V Balakista Reddy, Chairman, Telangana Council of Higher Education (TGCHE) and Prof N Venkateshwarlu, Dean & Head, Faculty of Law at the inauguration ceremony of the new building of Bhaskar Law College on Saturday

CITY
DECCAN CHRONICLE | HYDERABAD | SUNDAY | 22 FEBRUARY 2026

# 4 PROFS GET LANGUAGE AWARD FOR '26

**DC CORRESPONDENT**
**HYDERABAD, FEB. 21**

Mother tongue is not merely a medium of communication but a mirror of a nation's history and values, said Prof. V. Balakista Reddy, chairman of the Telangana Council of Higher Education, while presenting Language Proficiency Excellence Awards here on Saturday. The awards were conferred at a seminar organised by the Telangana Intellectual Forum at Indira Priyadarshini Government Degree College for Women, Nampally, to mark International Mother Language Day. Four geads of departments selected this year for the awards included Prof. Pillalamarri Ramulu of the Telugu department of the University of Hyderabad; Prof. Chandra Mukherjee, Principal, Indira Priyadarshini Government Women's College, affiliated to Osmania University, for Hindi; Prof. Sonba Salve, dean, School of English Literary Studies, English and Foreign Languages University; and Prof. Musarrat Jahan, head, Urdu department, Maulana Azad National Urdu University.

THE HINDU
Hyderabad
Sunday, February 22, 2026
HYDERABAD

# Academic learning and industry skills go hand in hand: TGCHE chief

**The Hindu Bureau**
HYDERABAD

Telangana State Council of Higher Education (TGCHE) Chairman V. Balakista Reddy stressed that the country's youth must combine academic learning with industry-relevant skills, digital literacy and problem-solving to bridge the education-employment gap.

Speaking at the IndiaSkills Competition 2025-26 - South Regional Competition here, he described IndiaSkills as a movement transforming potential into performance and praised Sector Skill Councils and industry partners for mentoring participants.

Affirming Telangana's commitment to skill empowerment, Mr. Reddy said the government has modernised ITIs, Industry 4.0 programmes, curriculum reforms and inclusive workforce initiatives.

IndiaSkills Competition 2025-26, part of India's largest national skills competition framework, is organised by the National Skill Development Corporation under the Ministry of Skill Development and Entrepreneurship.

# డిగ్రీలు సరిపోవు.. నైపుణ్యాలు పెంచుకోండి

- ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగ అవకాశాల కోసం డిగ్రీలు సరిపోవనీ, పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలు పెంచుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి సూచించారు. శనివారం ఆయన కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ నిర్వహించిన ఇండియా స్కిల్స్ కాంపిటేషన్ 2025-26 దక్షిణ ప్రాంతీయ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ అవగాహన, అనుకూలన శక్తి, సమస్య పరిష్కార సామర్థ్యం అవసరమని స్పష్టం చేశారు. ఈ పోటీలు క్రమశిక్షణ, నైపుణ్యం, సృజనాత్మకత, ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమ నాయకులు, విద్యావేత్తలు, సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్, శిక్షకులు పాల్గొన్నారు.

వార్త, హైదరాబాద్, ఆదివారం 22, ఫిబ్రవరి 2026

# 12 రాష్ట్రాల్లో 32 బోగస్ యూనివర్సిటీలు!

## జాబితా విడుదలచేసిన వర్సిటీ గ్రాంట్స్ కమిషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** దేశంలోని 12 రాష్ట్రాల్లో మొత్తం 32 బోగస్ యూనివర్సిటీలున్నట్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) ప్రకటించింది. ఈ వర్సిటీలపై విద్యార్థులు, తల్లితండ్రులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఈ వర్సిటీలను యుజిసి చట్టంపరిధిలో గుర్తింపు ఇవ్వలేదని, డిగ్రీలు ప్రధానంచేసేందుకు వీటికి ఎటువంటి అర్హతలు లేవని వెల్లడించింది. వీటినుంచి ఎలాంటి డిగ్రీలు పొందినా వారిని అనర్హులుగానే పరిగణించడం జరుగుతుందని, ఇతర అధికార ప్రయోజనాలకుకానీ, ఉపాధికోసం కానీ ఈ డిగ్రీలు చెల్లుబాటు కావని హెచ్చరించింది. ఈరాష్ట్రాల్లో ఢిల్లీ అగ్రగామిగా ఉంది. మొత్తం 12 నకిలీ వర్సిటీలున్నాయి. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్ లో నాలుగు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు, కర్ణాటకలో రెండు, కేరళలో రెండు, మహారాష్ట్ర, పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్‌లలోరెండేసి చొప్పున ఉన్నాయి. అరుణాచల్‌ప్రదేశ్, హర్యానా, జార్ఖండ్, రాజస్థాన్‌లలో ఒక్కొక్కటిచొప్పున బోగస్ యూనివర్సిటీలున్నట్లుయూజిసి వెల్లడించింది. వెబ్‌సైట్‌లోనే ఈ వర్సిటీల పూర్తి వివరాలు వెల్లడించినట్లు తెలిపింది. విద్యార్థులు, తల్లితండ్రులను మభ్యపెట్టేవిధంగా గొప్పగొప్ప పేర్లతో ఇవి ఉన్నాయని వివరించింది. పార్లమెంటు, రాష్ట్ర చట్టాల ద్వారా ఏర్పడినవి మాత్రమేవర్సిటీలుగా చెల్లుబాటవుతాయని, అవిమాత్రమే డిగ్రీలు, సర్టిఫికేట్లు ఇచ్చేందుకు అర్హత ఉందని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో క్రిస్ట్‌న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, బైబిల్‌ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా, అరుణాచల్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్‌మెడిసిన్, హర్యానాలో మజిక్ అండ్ ఆర్ట్ వర్సిటీ, జార్ఖండ్‌లో దక్ష వర్సిటీ, కర్ణాటకలో సర్వభారతీయ శిక్షా పీఠ్, గ్లోబల్ హ్యూమన్ పీస్ వర్సిటీలున్నాయి. కేరళలో కూడా ఇంటర్నేషనల్ ఇస్లామిక్ యూనివర్సిటీ ఆఫ్ ఫ్రెటిక్‌మెడిసిన్, సెయింట్ జాన్స్ వర్సిటీలు బోగస్‌గా నిలిచాయి.

ఆంధ్రప్రభ

హైదరాబాద్

ఆదివారం 22 - 2 - 2026

# కేవలం డిగ్రీలతోనే ఉద్యోగాలు రావు

- నైపుణ్యమే యువతకు అసలైన ఆయుధం
- టీజీసీహెచ్ఈ ఛైర్మన్ ప్రొ. వీ బాలకిష్టారెడ్డి

**నందిగామ, (రంగారెడ్డిజిల్లా)ఆంధ్రప్రభ:** మారుతున్న కాలానికి అనుగుణంగా యువత కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, పరిశ్రమల అవసరాలకు తగట్టుగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి (టీజీసీహెచ్ఈ) ఛైర్మన్ ప్రొ. వి. బాలకిష్టారెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధి కన్హా శాంతివనంలో 'ఇండియా స్కిల్స్ 2025-26 దక్షిణ ప్రాంతీయ' పోటీలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 24 వరకు నాలుగు రోజులపాటు ఈ పోటీలు జరగనున్నాయి. దక్షిణ ప్రాంతీయ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (ఎంఎస్‌డీఈ), నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డీసీ) సంయుక్త ఆధ్వర్యంలో అతిపెద్ద నైపుణ్య పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన భారత్ నేడు కీలక దశలో ఉందన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశాన్ని కేవలం శ్రామిక శక్తిగా కాకుండా అపారమైన నైపుణ్య శక్తిగా గుర్తిస్తున్నాయని పేర్కొన్నారు. డిజిటల్ అవగాహన, సమస్య పరిష్కార సామర్థ్యం, నిరంతరం నేర్చుకునే తపన ఉండాలని స్పష్టం చేశారు. ఇండియా స్కిల్స్ పోటీలు ఒక ఈవెంట్ మాత్రమే కాదని, యువతలోని సృజనాత్మకతను వెలికితీసే ఒక గొప్ప ఉద్యమమని ఆయన అభివర్ణించారు.

ఈనాడు సోమవారం ఫిబ్రవరి 23, 2026

## డీమ్డ్ వర్సిటీలుగా

# మారేందుకు ప్రయత్నాలు

- ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాల ఏర్పాట్లు
- కొత్తగా దరఖాస్తు చేసేందుకు మరికొన్ని సన్నాహాలు




ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను అంచనా వేస్తున్న పలు ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు డీమ్డ్ విశ్వవిద్యాలయాలుగా మారేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. యూజీసీకి కొన్ని కళాశాలలు ఇప్పటికే దరఖాస్తు చేసుకొని, తనిఖీలు పూర్తయి, అనుమతుల కోసం ఎదురుచూస్తుండగా.. మరికొన్ని తనిఖీల ప్రక్రియ కోసం వేచిచూస్తున్నాయి. ఇంకొన్ని కళాశాలలు దరఖాస్తు చేసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. సుమారు 15 కళాశాలలు డీమ్డ్ బాట పట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయని కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి. డీమ్డ్‌కు అవకాశం లేని వారు తమ కళాశాలలను ప్రైవేటు వర్సిటీలుగా మార్చుకోవాలని భావిస్తున్నారు. రాష్ట్రంలో 150కి పైగా ఇంజినీరింగ్ కళాశాలలుండగా వాటిల్లో దాదాపు 30 కళాశాలల వరకు డీమ్డ్ వర్సిటీగా మారేందుకు అర్హత కలిగి ఉన్నాయి. ఇప్పటికే నారాయణమ్మ, కేఎంఐటీ, గోకరాజు, వాగ్దేవి(వరంగల్), మరో కళాశాల దరఖాస్తు చేయడంతో కొద్ది నెలల క్రితమే యూజీసీ బృందాలు సందర్శించి, కేంద్రానికి నివేదికలు అందించాయి. లెటర్ ఆఫ్ ఇంటెంట్(ఎల్ఓఐ) కోసం ఆ కళాశాలలు ఎదురుచూస్తున్నాయి. గీతాంజలి, వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి, ఎస్, కిట్స్(వరంగల్)తో పాటు మరికొన్ని దరఖాస్తు చేసి ఉన్నందున యూజీసీ బృందాల సందర్శన పూర్తికావాల్సి ఉంది.

### ఎందుకీ నిర్ణయం..

గత మూడేళ్లుగా ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు ప్రభుత్వాల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందటం లేదు. దాదాపు రూ.3 వేల కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉంది. కొన్ని కళాశాలలకు అవి రూ.100 కోట్లు దాటాయి. అదే డీమ్డ్ వర్సిటీలుగా మారితే ఈ బకాయిల సమస్య, ఏటా వర్సిటీల తనిఖీలు ఉండవని, మార్కెట్ డిమాండ్‌ను బట్టి ఏ కోర్సు కావాలంటే దాన్ని ప్రవేశపెట్టుకోవచ్చన్నది కళాశాలల భావన. ఇటీవల 2025-28 బ్లాక్ పీరియడ్‌కు ఫీజులు చూసి కళాశాలలు షాక్ తిన్నాయి. వచ్చే మూడేళ్ల బ్లాక్ పీరియడ్‌కు(2028-2031)కు ఈ ప్రభుత్వ హయాంలోనే ఫీజులను నిర్ణయిస్తారు. అంటే భవిష్యత్తులోనూ ఫీజులు పెరిగే పరిస్థితి కనిపించడం లేదని యాజమాన్యాలు అంచనా వేస్తున్నాయి. దానికితోడు బోధనా రుసుములు విడుదల కావడం లేదని చెబుతున్నాయి. 'పరిస్థితులు ఇక ఇప్పటిలా కొనసాగితే కళాశాల మూతపడటం ఖాయం. అందుకే యూజీసీకి దరఖాస్తు చేసేందుకు నివేదిక తయారు చేసుకుంటున్నాం' అని కళాశాల యజమాని ఒకరు తెలిపారు.

# నేడు 'టీజీపీజీఈసీఈటీ' నోటిఫికేషన్ విడుదల

ఈనాడు, హైదరాబాద్: జేఎన్‌టీయూ నిర్వహించే టీజీపీజీఈసీఈటీ-2026 (రాష్ట్ర పోస్టు గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) నోటిఫికేషన్ సోమవారం విడుదల కానుంది. ఎంటెక్, ఎంఫార్మసీ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించేందుకు ఈ నెల 27 నుంచి అవకాశం కల్పించారు. ఈ మేరకు కన్వీనర్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

సోమవారం । 23 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# టీజీ ఐసెట్ కోసం టి-సాట్ స్పెషల్ డిజిటల్ లెసన్స్

సాక్షి, హైదరాబాద్: పలు పోటీ పరీక్షలకు డిజిటల్ లెసన్స్ అందిస్తున్న టి-సాట్ నెట్‌వర్క్.. తెలంగాణ ఐసెట్-2026కు సైతం డిజిటల్ లెసన్స్ అందిస్తోందని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుంచి వాటికి సంబంధించిన ప్రసారాలు మొదలవుతాయన్నారు. ఎనలిటికల్ ఎబిలిటీ, మ్యాథమెటిక్స్, కమ్యూనికేషన్ ఎబిలిటీ తదితర సబ్జెక్టులపై రోజుకు రెండు సబ్జెక్టుల చొప్పున ప్రసారం చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యా చానల్‌లో ఉదయం 5 నుంచి 6 గంటల వరకు, నిపుణ చానల్‌లో సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు డిజిటల్ లెసన్స్ ప్రసారం అవుతాయని సీఈవో వివరించారు. డిజిటల్ పాఠాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • సోమవారం 23 ఫిబ్రవరి 2026

## ఐసెట్ కోసం టీ-సాట్ డిజిటల్ ప్రసారాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఐసెట్- 2026 పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం డిజిటల్ ప్రసారాలు అందించేందుకు టీ-సాట్ నెట్‌వర్క్ సిద్ధమైంది. ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్‌కు సంబంధించిన పాఠ్యాంశాల ప్రసారం సోమవారం (23వ తేదీ) నుంచి ప్రారంభమవుతుందని టీ-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఎనలిటిక్ ఎబిలిటీ, మ్యాథమెటిక్స్, కమ్యూనికేషన్ ఎబిలిటీ తదితర సబ్జెక్టులపై రోజుకు రెండు సబ్జెక్టుల చొప్పున ప్రసారం చేయనున్నామని, విద్యా చానల్‌లో ఉదయం 5 నుంచి 6 గంటల వరకు, నిపుణ చానల్‌లో సాయంత్రం 5-6 గంటల వరకు పాఠాలు ప్రసారమతాయని తెలిపారు.

మన తెలంగాణ
సోమవారం 23, ఫిబ్రవరి 2026

# నేడు పిజిఇసెట్ నోటిఫికేషన్

## 27 నుంచి దరఖాస్తులు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఎం.టెక్, ఎం.ఫార్మసీ, ఎం.ఆర్క్ ప్రవేశాలకు నిర్వహించే టిజి పిజిఇసెట్ నోటిఫికేషన్ సోమవారం వెలువడ నున్నంది. ఈ నెల 27 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణ ప్రా రంభం కానున్నది. మే 28,31 తేదీలలో పిజిఇసెట్ పరీక్షలు జరుగనున్నాయి.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, సోమవారం 23 ఫిబ్రవరి 2026

# నేడు పీజీఈసెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నమస్తే తెలంగాణ) : ఎంఈ/ఎంటెక్, ఎంఫార్మసీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పీజీఈసెట్ నోటిఫికేషన్ సోమవారం విడుదల కానున్నది. జేఎన్టీయూహెచ్ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నది. అయితే దరఖాస్తుల స్వీకరణ మాత్రం ఈ నెల 27 నుంచి ప్రారంభమవుతుందని పీజీఈసెట్ కన్వీనర్, జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం ఉదయం 11:30గంటల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. వివరాలకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

వార్త, హైదరాబాద్, సోమవారం 23, ఫిబ్రవరి 2026

# నేటి నుంచి ఎడ్‌సెట్-2026 దరఖాస్తుల స్వీకరణ

## ఏప్రిల్ 18 తుది గడువు.. మే 12న పరీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఈడి కాలేజీల్లో చేరడానికి నిర్వహించే ఎడ్‌సెట్-2026కి సంబంధించిన దరఖాస్తులను నేటి (సోమవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబం ధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 20న జారీ చేశారు. నేటి నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఏప్రిల్ 18 దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు. అపరాధ రుసుం రూ. 250తో ఏప్రిల్ 22 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తు ఫీజు రూ. 750గా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాం గులకు రూ. 550గా నిర్ణయించారు. మే 12న రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌ను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనుండగా.. రెండో సెషన్‌ను సాయంత్రం 2 గంటల నుంచి 4గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి
- హాజరుకానున్న 9.97 లక్షల మంది విద్యార్థులు
- ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

### ఒక్కో గురుకులానికి రూ.50 కోట్లు

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల రూపు రేఖలు మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి ఎస్.కృష్ణ ఆదిత్య వెల్లడించారు. మౌలిక వసతులు కల్పించేందుకు ఒక్కో విద్యాసంస్థకు సుమారు రూ.50 కోట్లు కేటాయించే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. గురుకులాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడమే లక్ష్యంగా మార్పులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# మే 12న ఎడ్‌సెట్

- నేటి నుంచి ఏప్రిల్ 15 దాకా దరఖాస్తులు

హనుమకొండ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): టీజీ ఎడ్‌సెట్-2026 షెడ్యూల్ విడుదలైంది. మే నెల 12న ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 4గంటల వరకు రెండో సెషన్ పరీక్ష ఉంటుంది. పరీక్ష నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 16 పట్టణాల్లో 58 సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న టీజీ ఎడ్‌సెట్-2026 షెడ్యూల్‌ను వీసీ ప్రతాప్ రెడ్డి సోమవారం ఇక్కడ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎడ్‌సెట్ వెబ్‌సైట్‌ను ఆయన ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎడ్‌సెట్-2026 కోసం మంగళవారం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుంది. దరఖాస్తు ఫీజు ఓసీలు, బీసీలకు రూ.750.. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.550గా నిర్ణయించారు. దరఖాస్తులకు ఏప్రిల్ 15 చివరి తేదీ. అపరాధ రుసుము రూ.250తో ఏప్రిల్ 22 వరకు, రూ.500తో ఆ నెల 27వరకు, రూ.1000తో ఆ నెల 30 వరకు, రూ.5వేల రుసుముతో మే8వ తేదీ వరకు దరఖాస్తు చేయొచ్చు. మే 9 నుంచి వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

మంగళవారం । 24 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ఉన్నత విద్యలో నైపుణ్యం

## ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి



సాక్షి, హైదరాబాద్ : నైపుణ్యంతో కూడిన విద్యను అందించేందుకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి సిద్ధంగా ఉందని మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన ఇండియా స్కిల్ కాంపిటీషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌డీసీ(నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ముఖ్య కార్యనిర్వహణ అధికారి అరుణ్‌కుమార్ పిళ్లైతో ప్రత్యేకంగా సమావేశమై, తెలంగాణ విశ్వవిద్యాలయాలలో నైపుణ్య కార్యక్రమాలను విస్తరించే అంశంపై చర్చించారు. రంగాల వారీ స్కిల్ కౌన్సిళ్లతో భాగస్వామ్యం, ఇంటర్న్‌షిప్–అప్రెంటిస్‌షిప్ వ్యవస్థలను బలోపేతం చేయడం, డిగ్రీ కోర్సుల్లో పరిశ్రమ గుర్తింపు పొందిన స్కిల్ సర్టిఫికేషన్లను అనుసంధానం చేయడం, జాతీయ–అంతర్జాతీయ స్కిల్ పోటీల్లో విద్యార్థులు పాల్గొనడం వంటి అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను సర్దుబాటు చేయడం ద్వారా విద్యార్థుల ఉపాధి అవకాశాలు మరియు ఆంట్రప్రెన్యూర్‌షిప్ సామర్థ్యాలు పెరుగుతాయని బాలకిష్టారెడ్డి అన్నారు.

# టీజీఎడ్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ షురూ

కేయూ క్యాంపస్: టీజీఎడ్‌సెట్–2026 ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ సోమవారం ప్రారంభమైంది. ఈ మేరకు రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌ను ఎడ్‌సెట్ చైర్మన్, కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, ఎడ్‌సెట్ కన్వీనర్, కేయూ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ ఆచార్య బి.వెంకట్రామ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దరఖాస్తు రుసుము, దరఖాస్తు సమర్పణ గడువు, ప్రాథమిక 'కీ' తదితర వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పరిధిలో ఉన్న 208 బీఈడీ కళాశాలల్లో 17,500 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సమావేశంలో విద్యాకళాశాల డీన్ రాంనాథకిషన్, విద్యాకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఎడ్‌సెట్ ప్రవేశపరీక్ష వివరాలు..

**దరఖాస్తు ఫీజు:** రూ. 750 (ఓసీ, బీసీ అభ్యర్థులకు), రూ. 550 (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ)

**దరఖాస్తు గడువు:** ఏప్రిల్ 15 వరకు (ఫైన్ లేకుండా), ఏప్రిల్ 27 దాకా (రూ. 500 ఫైన్‌తో), ఏప్రిల్ 30 దాకా (రూ. వెయ్యి ఫైన్‌తో), మే 9 వరకు (రూ. 5 వేల ఫైన్)

**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ తేదీ:** మే 9

**ప్రవేశపరీక్ష:** మే 12న రెండు విడతల్లో (ఉదయం 10 నుంచి 12 వరకు), (మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు)

**'కీ', ఫలితాల తేదీ:** మే 15న ప్రాథమిక 'కీ', మే 30న ఫలితాలు

మన తెలంగాణ
మంగళవారం 24, ఫిబ్రవరి 2026

# టీజి ఇడి సెట్ షెడ్యూల్ విడుదల

- కాకతీయ విశ్వవిద్యాలయం విసి ప్రతాప్ రెడ్డి ప్రకటన



**మన తెలంగాణ/హన్మకొండ** : రాష్ట్రవ్యాప్తంగా 2026 విద్యా సంవత్సరానికి బి.ఈడి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించబడనున్న టీజీ ఈడి సెట్ 2026 పూర్తి షెడ్యూల్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. టీజీ ఈడి సెట్ 2026 చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సోమవారం విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సెమినార్ హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 20న నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఓసి, బీసీ అభ్యర్థులు రూ. 750పరీక్షా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, ఎస్సి,ఎస్టీ,పిచ్ అభ్యర్థులు రూ. 550 చెల్లించి దరఖాస్తు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుల సమర్పణకు ఏప్రిల్ 15వ తేదీ చివరి గడువుగా నిర్ణయించారు. రూ. 250 అపరాధ రుసుముతో ఏప్రిల్ 22 వరకు, మరోసారి రూ. 250 అపరాధ రుసుముతో ఏప్రిల్ 27 వరకు, రూ. 1000/ అపరాధ రుసుముతో ఏప్రిల్ 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, మే 2వ తేదీ నుండి దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మే 4వ తేదీన పరీక్షా కేంద్రాల కేటాయింపు జరుగుతుందని, రూ. 5000 అపరాధ రుసుముతో మే 8,9 తేదీల్లో ప్రత్యేక అవకాశాన్ని కల్పించనున్నట్లు చెప్పారు. హాల్ టికెట్లు కూడా మే 9 నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష మే 12న రెండు సెషన్లలో పరీక్ష ఉంటుందని, మొదటి సెషన్ ఉదయం 10 గంటలకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2 గంటలకు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 15న ప్రాథమిక కీ విడుదల చేస్తారని, మే 17వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారని, తుది ఫలితాలు మే 30న ప్రకటించడం జరుగుతుందని వీసీ వివరించారు. అనంతరం టీజీ ఈడీ సెట్2026 అధికారిక వెబ్‌సైట్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య ఎన్. రామనాథ కిషన్, ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కెయులో చికెన్ కోసం గొడవ

## పరస్పరం కర్రలతో కొట్టుకున్న విద్యార్థులు

**మన తెలంగాణ/హైదరాబాద్** : హన్మకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఆదివారం లంచ్ తర్వాత చికెన్ మిగిలిపోయింది. ఈ చికెన్ పంపకాలలో రెండు గ్రూపుల మధ్య గొడవ తీవ్ర ఘర్షణకు దారి తీసింది. విద్యార్థులు పరస్పరం కర్రలతో దాడి చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఎంబిఏ ఫస్టియర్, ఎకనమిక్స్ ఫస్టియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. మాటా మాటా పెరిగి కర్రలతో దాడి చేసుకునే వరకు వెళ్లింది. కొందరు వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వినలేదు. ఈ ఘటన ఆదివారం రాత్రి జరిగినట్లుగా తెలుస్తోంది. పలువురికి స్వల్ప గాయాలైనట్లుగా సమాచారం.

ఈనాడు మంగళవారం ఫిబ్రవరి 24, 2026

# మే 12న ఎడ్‌సెట్

భీమారం, న్యూస్‌టుడే: టీజీ ఎడ్‌సెట్ షెడ్యూల్ ఖరారు చేసినట్లు ఎడ్‌సెట్ ఛైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి, కన్వీనర్ ఆచార్య వెంకట్రాంరెడ్డి తెలిపారు. సోమవారం వరంగల్‌లోని వర్సిటీ కామర్స్ విభాగ సెమినార్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో షెడ్యూల్ వివరాలను తెలియజేశారు. సోమవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని.. ఏప్రిల్ 15 చివరి తేదీగా నిర్ణయించామని చెప్పారు. రూ.250 అపరాధ రుసుముతో ఏప్రిల్ 22 వరకు, రూ.1,000 అపరాధ రుసుముతో 30 వరకు స్వీకరిస్తామన్నారు. మే 8, 9 తేదీల్లో రూ.5 వేల అపరాధ రుసుముతో దరఖాస్తుకు ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తామన్నారు. 12న రెండు సెషన్లలో పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. మే 15న ప్రాథమిక కీ విడుదల చేస్తామని, 17 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. మే 30న ఫలితాలు ప్రకటిస్తామన్నారు. మరిన్ని వివరాలకు టీజీ ఎడ్‌సెట్-2026 వెబ్‌సైట్ చూడాలన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, మంగళవారం 24 ఫిబ్రవరి 2026

# కేయూలో చికెన్ లొల్లి

- ఎంబీఏ, ఎకనామిక్స్ విద్యార్థుల మధ్య ఘర్షణ
- కర్రలతో దాడి చేసుకున్న విద్యార్థులు
- పలువురు విద్యార్థులకు తీవ్రగాయాలు
- రణరంగంగా జ్యోతిరావుపూలే న్యూపీజీ మెస్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 23: కాకతీయ యూనివర్సిటీలో ఎంబీఏ, ఎకనామిక్స్ ఫస్ట్ఇయర్ విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో చికెన్ కోసం కొట్టుకోవడంతో కేయూ రణరంగంగా మారింది. వివరాల్లోకి వెళితే.. వర్సిటీలోని జ్యోతిరావుపూలే న్యూపీజీ హాస్టల్‌లో ఎంబీఏ, ఎకనామిక్స్, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ విభాగాల విద్యార్థులు ఉంటున్నారు. భోజనాలు వడ్డించేందుకు ప్రతినెలా ఒక్కో కమిటీని విద్యార్థులు ఎన్నుకుంటారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం ఎకనామిక్స్‌కు చెందిన విద్యార్థులు చికెన్ వడ్డించే క్రమంలో వివాదం నెలకొన్నది. తమకు చికెన్ వేయకుండా ఎకనామిక్స్ విద్యార్థులు దాచిపెట్టుకున్నారని ఎంబీఏ విద్యార్థులు ఆరోపించారు. దీంతో వారిమధ్య ఘర్షణ నెలకొంది. ఈ ఘటనలో ఓ విద్యార్థి తలపగిలి తీవ్ర రక్తస్రావం కాగా, మరో విద్యార్థి చేయి విరిగింది. ఓ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శితోపాటు ఇతర నాయకులు హాస్టల్‌కు వచ్చి దాడికి పాల్పడినట్లు బాధిత విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేయూ పోలీసులు చేరుకుని క్షతగాత్రులను ఎంజీఎం దవాఖానకు తరలించారు. బయటి వ్యక్తులు యూనివర్సిటీ మెస్‌లోకి వచ్చి తినడం వల్ల ఘర్షణలు జరుగుతున్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. వర్సిటీ అధికారుల నిర్లక్ష్యంతోపాటు జాయింట్ డైరెక్టర్లు పట్టించుకోకపోవడంతో కేయూలో గొడవలు నిత్యకృత్యమవుతున్నాయని వాపోతున్నారు. ఈ ఘటనలో వర్సిటీ అధికారులు సీరియస్‌గా ఉన్నట్టు తెలిసింది. గొడవకు పాల్పడిన విద్యార్థులకు నోటీసులు జారీ చేసి సస్పెండ్ చేయనున్నట్టు సమాచారం.



కేయూ జ్యోతిరావుపూలే న్యూపీజీ హాస్టల్ మెస్ ఆవరణలో విద్యార్థుల మధ్య వాగ్వాదం

# పీజీఈసెట్‌లోనూ 'పది వేల' ఫైన్‌తో దరఖాస్తు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): ఎంఈ/ఎంటెక్, ఎం ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ పీజీఈసెట్ నోటిఫికేషన్‌ను జేఎన్టీయూహెచ్ సోమవారం విడుదల చేసింది. నిరుడు చివరగా రూ. 5వేల ఫైన్‌తో దరఖాస్తుకు అవకాశమివ్వగా, ఈ సారి రూ. 10వేల ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసే వీలు కల్పించారు. పరీక్షకు రెండు రోజుల ముందు వరకు అవకాశం ఉంటుందని పీజీఈసెట్ కన్వీనర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. వివరాలకు https://pgecet. tgche. ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

# ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 23 : టీజీ ఎడ్‌సెట్-2026 షెడ్యూల్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. టీజీ ఎడ్‌సెట్-2026 చైర్మన్, కేయూ వైస్ చాన్సలర్ ప్రతాప్‌రెడ్డి, కన్వీనర్ వెంకట్రామిరెడ్డి టీజీ ఎడ్‌సెట్-2026 అధికారిక వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 23 నుంచి ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. మే 2 నుంచి దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులు, మే 4న పరీక్ష కేంద్రాల కేటాయింపు చేయనున్నారు. హాల్ టికెట్లు మే 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష మే 12న ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు రెండు సెషన్లలో నిర్వహిస్తారు. మే 15న ప్రాథమిక కీ విడుదల, మే 17 వరకు అభ్యంతరాల స్వీకరణ, మే 30న తుది ఫలితాలు ప్రకటిస్తారు. 16 నగరాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# TGCHE chairman highlights Telangana's Skill Vision at India Skills South Meet

HANS NEWS SERVICE
HYDERABAD

PROF V Balakista Reddy, Chairman of the Telangana Council of Higher Education (TGCHE), on Monday participated in the India Skill Competition 2025-26 South Regional Meet held on February 21-23 at Pearl Ground. The event was organised by the National Skill Development Corporation (NSDC) under the Ministry of Skill Development and Entrepreneurship.



Prof V Balakista Reddy attends the India Skill Competition 2025–26 South Regional Meet in Hyderabad and holds discussions with NSDC CEO and Sector Skill Councils on expanding skill programmes

Prof Reddy attended the opening ceremony and later interacted with participants, appreciating their technical excellence and innovative projects showcased at the competition. He held focused discussions with NSDC CEO Arun Kumar Pillai on expanding sector-specific skill programmes in Telangana universities. The talks centred on strengthening internships, embedding industry-recognised certifications within degree programmes, and enabling students to participate in national and international skill contests.

On the sidelines, Prof Reddy met CEOs of multiple Sector Skill Councils, including healthcare, electronics, tourism, infrastructure, sports, beauty & wellness, and green jobs, seeking their support for the Rising Telangana 2047 Skilling Initiative. He also engaged with NSDC's CSR and Academy divisions to explore collaborative projects under Future Skills programmes.

Reaffirming TGCHE's commitment, Prof Reddy said aligning curricula with industry needs is vital to enhance employability and entrepreneurial capacity.

He stressed that bridging academic knowledge with practical skills will prepare students for emerging technologies, advanced manufacturing, digital services, and green jobs.

TGCHE's initiatives aim to position Telangana as a premier Skill Hub, integrating higher education with industry-driven skilling ecosystems and future-ready competencies, he added.

# TGCHE offers free IIT Madras certification for SC and ST students and teachers

- Free online training in soft skills, entrepreneurship, and career counselling
- Exclusively for SC/ST students, professionals, and teachers
- Certification issued by IIT Madras Pravartak Innovation Hub

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) has announced a major initiative to support inclusive learning by encouraging SC/ST students and teachers to enrol in free online certification programmes offered by IIT Madras Pravartak Innovation Hub.

On Monday, Prof V Balakista Reddy, Chairman of TGCHE, invited students and faculty across the state to actively participate in these programmes, which are designed to enhance employability, leadership, and entrepreneurial skills among youth while strengthening the professional competencies of teachers. He emphasised that such capacity-building initiatives are vital for empowering marginalised communities with advanced skills and confidence.

For students, two courses are being offered: a 30-hour Soft Skills Training and Certification covering resume preparation, communication, interview readiness, placement orientation, and personality development; and a 20-hour Entrepreneurship Development Certification focusing on innovation, business planning, and transforming students into job creators.

For teachers, a 20-hour Career Counsellor Certification Course will provide structured training in career guidance, psychometric assessments, and professional growth strategies.

The programmes begin on February 28, 2026, will be conducted online, and are open to SC/ST diploma, undergraduate, postgraduate students, working professionals, and teachers. Successful participants will receive certification from IIT Madras Pravartak.


Prof. Reddy urged all universities, autonomous colleges, and government and private institutions in Telangana to circulate the information widely to ensure maximum participation. He noted that the initiative aligns with the vision of equitable higher education by equipping students and teachers with industry-relevant skills, entrepreneurial capabilities, and structured career guidance.

Eligible candidates can register through the official links provided by IIT Madras Pravartak. This initiative is expected to significantly boost career readiness and professional growth among SC/ST communities in Telangana.

నవతెలంగాణ
మంగళవారం 24 ఫిబ్రవరి 2026

# ప్రముఖ స్కిల్ హబ్‌గా తెలంగాణ

- ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి




**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

తెలంగాణను దేశంలోనే ప్రముఖ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఇండియా స్కిల్ పోటీలను సందర్శించి, విద్యార్థుల సాంకేతిక ప్రతిభను, వృత్తిపర నైపుణ్యాలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్కిల్ సంస్థలతో భాగస్వామ్యాలను బలోపేతం చేస్తూ, ఉన్నత విద్యను పరిశ్రమ ఆధారిత నైపుణ్య వ్యవస్థలతో అనుసంధానం చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎన్ఎస్డీసీ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి అరుణ్ కుమార్ పిళ్లైతో సమావేశమై తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో నైపుణ్య కార్యక్రమాలను విస్తరించే అంశంపై చర్చించారు.

ప్రభాత
వెలుగు
మంగళవారం | హైదరాబాద్
24.02.2026
www.v6velugu.com

# రేపటి నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

## ఫస్టియర్, సెకండియర్ కలిపి అటెండ్ కానున్న 9.97 లక్షల మంది స్టూడెంట్లు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో బుధవారం నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 18 వరకూ జరిగే ఈ ఎగ్జామ్స్‌కు రాష్ట్రవ్యాప్తంగా 9.97 లక్షల మంది విద్యార్థులు అటెండ్ కానున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఇంటర్ బోర్డు సెక్రెటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. పరీక్షలకు సంబంధించిన వివరాలను సోమవారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఈ ఏడాది ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ కలిపి మొత్తం 9,97,075 మంది స్టూడెంట్స్ పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు గంట ముందే అంటే.. ఉదయం 8 గంటల వరకు సెంటర్లకు చేరుకోవాలని కృష్ణ ఆదిత్య సూచించారు. అయితే ట్రాఫిక్, ఇతర కారణాల వల్ల ఆలస్యమైతే విద్యార్థులు నష్టపోకూడదన్న ఉద్దేశంతో.. పరీక్ష ప్రారంభం అయ్యాక 5 నిమిషాల వరకు అనుమతించనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,495 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రతి సెంటర్‌లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని బోర్డు కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించామన్నారు. పరీక్షల నిర్వహణకు 28,500 మంది ఇన్విజిలేటర్లను నియమించామని, కాపీయింగ్‌ను అరికట్టేందుకు 75 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 200 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయని చెప్పారు. ప్రతి ఎగ్జామ్ సెంటర్‌లో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌ను నియమించినట్టు తెలిపారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచామన్నారు.

**ఫీజుల కోసం వేధిస్తే కఠిన చర్యలు..**

ఫీజులు కట్టలేదనే సాకుతో ప్రైవేట్ కాలేజీల మేనేజ్‌మెంట్లు హాల్ టికెట్లు ఇవ్వకుండా స్టూడెంట్స్‌ను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కృష్ణ ఆదిత్య హెచ్చరించారు. ఒకవేళ కాలేజీలో హాల్ టికెట్ ఇవ్వకపోయినా విద్యార్థులు ఆందోళన చెందవద్దని, నేరుగా బోర్డు వెబ్‌సైట్ tgbie.cgg.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఆన్‌లైన్ హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా పరీక్షకు అనుమతిస్తామని, ఈ మేరకు చీఫ్ సూపరింటెండెంట్లకు ఆదేశాలిచ్చామని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించబోమని తేల్చి చెప్పారు.




**ఇంటర్ ఎగ్జామ్స్ వివరాలు**

| | |
|---|---|
| మొత్తం విద్యార్థులు 9,97,075 | ఫస్ట్ ఇయర్ 4,89,126 |
| సెకండ్ ఇయర్ 5,07,949 | ఇన్విజిలేటర్లు 28,500 |
| పరీక్షా కేంద్రాలు 1,495 | |

**తేదీలు: ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు**

**సమస్యలుంటే కంట్రోల్ రూం నెంబర్‌కు కాల్ చేయండి..**

విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి, ఆందోళనకు గురికావొద్దని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కృష్ణ ఆదిత్య సూచించారు. ఏవైనా సమస్యలుంటే బోర్డు కంట్రోల్ రూమ్ నెంబర్ 040-24655027 కు కాల్ చేయాలని తెలిపారు. దీంతోపాటు విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు 'టెలి-మానస్' సేవలను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చిందన్నారు. మానసిక ఒత్తిడి అనిపిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి కౌన్సిలింగ్ తీసుకోవచ్చని కృష్ణ ఆదిత్య సూచించారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేందుకు అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖను కోరినట్లు ఆయన వెల్లడించారు.

**ఇంటర్ స్టూడెంట్ల వివరాలు**

| జెండర్ | ఫస్టియర్ (జనరల్) | వొకేషనల్ | సెకండియర్ (జనరల్) | ఒకేషనల్ | మొత్తం |
|---|---|---|---|---|---|
| బాయ్స్ | 2,17,428 | 22,586 | 2,31,471 | 22,429 | 4,93,914 |
| గర్ల్స్ | 2,24,437 | 24,675 | 2,30,850 | 23,199 | 5,03,161 |
| మొత్తం | 4,41,865 | 47,261 | 4,62,321 | 45,628 | 9,97,075 |



# మే 12న ఎడ్‌సెట్

- ఫైన్ లేకుండా ఏప్రిల్ 15 వరకు దరఖాస్తుకు అవకాశం

**కేయూ క్యాంపస్, వెలుగు:** బీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'టీజీ ఎడ్‌సెట్-2026' నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు సోమవారం కాకతీయ యూనివర్సిటీ సెనెట్ హాలులో ఎడ్‌సెట్ చైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి పరీక్షా షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మే 12న రాష్ట్రవ్యాప్తంగా 16 కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. మంగళవారం నుంచే ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులు రూ.550, ఓసీ, బీసీలు రూ.750 ఎంట్రన్స్ ఎగ్జామ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, ఆ తర్వాత రూ.250 ఫైన్‌తో ఏప్రిల్ 27, రూ.వెయ్యి ఫైన్‌తో ఏప్రిల్ 30 వరకు అప్లై చేసుకోవచ్చని వెల్లడించారు. రూ.5 వేల ఫైన్‌తో మే 8, 9 తేదీల్లో కూడా అప్లై చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నట్టు వివరించారు.

మన తెలంగాణ
బుధవారం 25, ఫిబ్రవరి 2026

# డిగ్రీలో కొత్త కోర్సులకు ఎఐ ట్యూటర్?

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి డిగ్రీలో అందుబాటులోకి రానున్న కొత్త కోర్సులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ) ట్యూటర్స్ విధానాన్ని తీసుకువచ్చే అంశాన్ని ఉన్నత విద్యామండలి పరిశీలిస్తోంది. డిగ్రీలో డిఫెన్స్, ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్స్, ఏరోస్పేస్ మేనేజ్‌మెంట్, ఎంటర్‌ప్రీన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ మేనేజ్‌మెంట్, రూరల్ మేనేజ్‌మెంట్ వంటి ఉపాధి అవకాశాలు ఉండే కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నాయి. అయితే కొత్త కోర్సులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో ట్యూటర్ విధానం తీసుకురావాలని భావిస్తున్నారు.

ప్రభాత వెలుగు
బుధవారం | హైదరాబాద్
25.02.2026
www.v6velugu.com

# నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా ఐటీఐలు

- శిక్షణ, మౌలిక వసతులను ఆధునీకరిస్తున్నాం: వివేక్ వెంకటస్వామి
- కన్హ శాంతి వనంలో 'ఇండియా స్కిల్స్ కాంపిటీషన్' ముగింపు
- విద్యార్థులకు మెడల్స్ అందజేసిన కార్మిక శాఖ మంత్రి

**షాద్ నగర్, వెలుగు:** రాష్ట్రంలో ఐటీఐలు, శిక్షణా మౌలిక వసతులను ఆధునీకరించడానికి కృషి చేస్తున్నామని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారుస్తున్నామని చెప్పారు. ఆధునిక యంత్రాలు, డిజిటల్ పరికరాలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళికలు అందిస్తున్నామని వెల్లడించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హ శాంతి వనంలో ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ 2025-2026 ముగింపు కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకట స్వామి, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ క్రాంతి వెస్లీ చీఫ్ గెస్టులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 3డీ డిజిటల్, యాడిటివ్ మాన్యు ఫ్యాక్చరింగ్, ఆటోనామస్ మొబైల్ రోబోటిక్, బ్యూటీథెరపీ, బ్రిక్ లేయింగ్, కేబినెట్ మేకింగ్, కార్పెంటరీ రంగాలలో స్కిల్స్ కాంపిటీషన్ లో గెలిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ.. సౌత్ ఇండియా పోటీలు మొత్తం 63 నైపుణ్య విభాగాల్లో జరిగాయని.. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, ఏపీకి చెందిన 350కి పైగా పోటీదారులు ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. ముఖ్యంగా పురుషాధిక్యంగా భావించే కేబినెట్ మేకింగ్, కార్పెంట్రీ, ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్స్, ప్లంబింగ్, హీటింగ్ వంటి రంగాల్లో 20 మంది మహిళలు పోటీ పడడం సామాజిక మార్పుకు నిదర్శనమన్నారు. హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్ రంగాలలో గ్లోబల్ కేంద్రంగా ఉందని.. అందుకే ఏఐ రోబోటిక్స్, మెకాట్రానిక్స్, డేటా అనలిటిక్స్, గ్రీన్ టెక్నాలజీస్ వంటి రంగాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నామని తెలిపారు.

# కొత్త కోర్సులకు 'ఏఐ' ట్యూటర్లు!

- ప్రత్యేకంగా యాప్ రెడీ చేసే ప్లాన్
- ఐఐటీ మద్రాస్‌తో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చర్చలు
- ఇంజనీరింగ్, ఆర్ట్స్, కామర్స్ అన్నింటిలోనూ ఏఐ పాఠాలు
- వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచే అమలు



**హైదరాబాద్, వెలుగు:** మారుతున్న టెక్నాలజీకి తగ్గట్టు మన స్టూడెంట్లను అప్‌డేట్ చేసేందుకు తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ) సరికొత్త ప్రయోగానికి సిద్ధమైంది. రాష్ట్రంలోని కాలేజీల్లో ఇకపై లెక్చరర్లతోనే కాదు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తోనూ పాఠాలు చెప్పించేందుకు రెడీ అవుతోంది. కొత్త కోర్సుల్లో ఏఐ ట్యూటర్ల ద్వారా క్లాసులు నిర్వహించాలని భావిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా యాప్ ను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ కోర్సులన్నీ సంప్రదాయ సిలబస్ లోనే కొనసాగుతున్నాయి. కొన్ని సబ్జెక్టులను అప్‌డేట్ చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదని విద్యా శాఖ భావిస్తోంది. దీంతో విద్యార్థులకు టెక్నాలజీని మరింత చేరువ చేసేందుకు టీజీసీహెచ్ఈ చర్యలు ప్రారంభించింది. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పుల దృష్ట్యా, కొత్తగా ప్రవేశపెడుతున్న కోర్సులకు సంబంధించిన బోధనలో ఏఐని భాగస్వామ్యం చేయాలని భావిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా రూపొందించే యాప్ ద్వారా విద్యార్థులకు క్లాసులు చెప్పించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. విద్యార్థులకు సబ్జెక్టుపరంగా సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, క్లిష్టమైన అంశాలను సులభంగా వివరించేలా ఏఐ ట్యూటర్లను తీర్చిదిద్దనున్నారు.

**అన్ని కోర్సుల్లోనూ ఏఐ**

ఇప్పటిదాకా ఇంజినీరింగ్ చదివే వాళ్లకే ఏఐ అనే విధానానికి స్వస్తి పలకనున్నది. ఏఐ అక్రాస్ కరికులం పేరుతో డిగ్రీ, పీజీ చదివే ఆర్ట్స్, కామర్స్, సైన్స్, అగ్రికల్చర్, లా స్టూడెంట్లకు కూడా ఏఐ సాయంతో పాఠాలు చెప్పనున్నారు. ప్రతి కోర్సులోనూ ఏఐకి సంబంధించిన చాప్టర్లను చేరుస్తారు. మన వర్సిటీలను కేవలం పాఠాలు చెప్పే సెంటర్లుగానే కాకుండా.. వ్యవసాయం, హెల్త్, వాతావరణం వంటి సమస్యలకు పరిష్కారం చూపే ఇన్నొవేషన్ హబ్‌లుగా మారాలన్నది కౌన్సిల్ ఆలోచన. దీనికోసం వర్సిటీల్లోనే ప్రత్యేకంగా ఏఐ రీసెర్చ్ పార్కులు, ల్యాబ్‌లు ఏర్పాటు చేసి స్టు డెంట్లను ప్రాక్టికల్ నాలెడ్జ్ వైపు మళ్లించేలా యోచిస్తున్నారు.

**విజన్ 2047లో భాగంగానే**

విజన్ 2047లో భాగంగా తెలంగాణను నాలెడ్జ్ ఎకానమీలో టాప్‌గా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఏఐ ట్యూటర్ల అంశాన్ని పరిశీలిస్తున్నాం. వచ్చే ఏడాది నుంచే ఈ కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పటికే ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతోనూ ప్రిలిమినరీ చర్చలు జరిపాం. సర్కారు ఆదేశాలకు అనుగుణంగా ముందుకు పోతాం.

**- ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, టీజీసీహెచ్ఈ చైర్మన్**

**రూరల్ స్టూడెంట్లకు మేలు**

గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఏఐ ట్యూటర్లు పెద్ద దిక్కు కానున్నాయి. క్లాసులో పాఠం అర్థం కాకపోయినా, డౌట్స్ ఉన్నా ప్రత్యేక యాప్ ద్వారా క్లియర్ చేసుకోవచ్చని అధికారులు చెప్తున్నారు. స్టూడెంట్ ఏ సబ్జెక్టులో వీక్‌గా ఉన్నాడో కనిపెట్టి, వాళ్లకు అర్థమయ్యేలా పర్సనల్ ట్యూటర్ లాగా ఈ ఏఐ యాప్ పాఠాలు వివరిస్తుంది.

# పరీక్ష ఓ ఆట గెలుపు మన బాట!

పరీక్షలంటే పాస్, ఫెయిల్ లెక్కలు కాదు...
జీవన్మరణ సమస్యగా చూస్తున్న రోజులివి.
తల్లిదండ్రుల ఆశలు, టీచర్ల టార్గెట్లు...
రసి విద్యార్థి మెదడును ప్రెషర్ కుక్కర్‌లా మార్చేస్తున్నాయి.
లితం.. నిద్ర లేని రాత్రులు, తెలియని భయాలు.
అయితే 'పరీక్ష అనేది ఒక ఆట మాత్రమే..
సరైన ప్రణాళిక ఉంటే ఒత్తిడిని చిత్తు చేసి
విజయాన్ని అలవోకగా సాధించొచ్చు' అంటున్నారు
తిరుపతి రుయాలో మానసిక వైద్యులు డాక్టర్ మానస.
పరీక్షల్లో రాణించాలంటే విద్యార్థులు,
తల్లిదండ్రులు తక్షణం పాటించాల్సిన సూచనలు ఇవిగో..

ప్రస్తుతం 14 నుంచి 18 ఏళ్ల మధ్య వయసున్న ిల్లల్లో (తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు) సుమారు 30 నుంచి 40 శాతం మంది తీవ్రమైన ఆందోళనతో బాధపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం తల్లిదండ్రులు, టీచర్లు విధిస్తున్న అవాస్తవిక లక్ష్యాలే. 'నీకు ర్యాంకు రావాలి.. లేకపోతే వేస్ట్' అనే మాటలు పిల్లలను మానసికంగా కుంగదీస్తున్నాయి. దీనివల్ల పిల్లలు పరీక్షలంటేనే భయపడిపోతున్నారు. పరీక్ష గదిలోకి వెళ్లగానే చదివిందంతా మర్చిపోవడం, గుండెదడ లాంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ ధోరణిని మార్చాల్సింది తల్లిదండ్రులే...



**● 7డే- రూల్:** పరీక్షల కోసం గంటల తరబడి చదవడం కాదు.. 'స్మార్ట్'గా చదవడం ముఖ్యం. సరైన ప్రణాళిక, వ్యూహం ఉంటే సులువుగా విజయాన్ని చేరుకోవచ్చు. రెండు నెలల టైం టేబుల్ ఒకేసారి వేసుకుంటే ఎవరూ పాటించలేరు. కేవలం ఒక వారం (సోమవారం నుంచి శనివారం వరకు) షెడ్యూల్ వేసుకోండి. అందులో కష్టమైన సబ్జెక్టును (గణితం లేదా సైన్స్) ఎంచుకోండి. ఆ టార్గెట్ పూర్తయ్యాకే.. తర్వాత వారం ప్లాన్ చేయండి..

**● నిద్రే మీ బలం:** ఏడాదంతా చదివి, పరీక్ష ముందు రోజు నిద్రపోకపోతే బ్రెయిన్ మొరాయిస్తుంది. కనీసం 7- 8 గంటల నిద్ర తప్పనిసరి. నిద్రలోనే మన బ్రెయిన్ రిపేర్ అవుతుంది.

**● పొమిడారో టెక్నిక్:** గంటల తరబడి చదవడం కాదు.. 25 నిమిషాలు చదివితే.. 5 నిమిషాల బ్రేక్ తీసుకోవాలి. సుదీర్ఘంగా చదివాక, 15 నుంచి 20 నిమిషాలు విరామం ఇవ్వాలి. దీనివల్ల ఎక్కువ సేపు ఏకాగ్రత ఉంటుంది.

**● గుర్తుంచుకోడానికో మార్గం:** 'నాకు గుర్తుండటం లేదు' అని భయపడేవారి కోసం ఒక టెక్నిక్ ఉంది. చదివిన దాన్ని ఫ్లో-చార్ట్ రూపంలో లేదా కీ పాయింట్ల రూపంలో పేపర్‌పై పెట్టండి. సినిమా చూసినట్లు కాకుండా, రాస్తూ.. చదివితే మెదడులో నిక్షిప్తం అవుతుంది.

## అమ్మా, నాన్నా.. మీకోసం!

**పిల్లలు పరీక్షల్లో గెలవాలంటే.. ముందు ఇంట్లో వాతావరణం బాగుండాలి. వారిలో స్థైర్యం పెంచేలా తల్లిదండ్రులే ఊతం ఇవ్వాలి.**

**● ఆ ప్రశ్న అడగొద్దు:** సాయంత్రం ఇంటికి రాగానే 'ఈరోజు ఎన్ని పాఠాలు చదివావ్' అని అడ గకండి. 'ఈరోజు స్కూల్లో ఎలా గడిచింది.? ఫ్రెండ్స్‌తో ఆడుకున్నావా..? భోజనం చేశావా..?' అ అడగండి.. దీనివల్ల వారికి 'మా అమ్మానాన్నలకు చదువు కంటే నేనే ముఖ్యం' అనే భరోసా వస్తుంది.

**● పోలిక వద్దు:** పక్కింటి పిల్లలతో మీవాళ్లను పో కండి. ప్రతి విద్యార్థీ యూనిక్ అని గుర్తుంచుకోండి.

**● జీవితంలో గెలవాలి:** మార్కులు జీవితాన్ని ని యించలేవు. కేవలం సీటు కోసమే పనికొస్తాయి త జీవితంలో గెలిచేందుకు కాదు. ఫెయిలైనా పర్లేదు, మళ్లీ రాసుకోవచ్చు అనే ధైర్యాన్ని పిల్లలకు ఇవ్వండి. ఓటమి దరిచేరకుండా ఊతమివ్వండి.. ఆ ధైర్యమే వారిని విజేతలుగా నిలబెడుతుంది.

**చివరిగా.. పరీక్ష అనేది మీ సామర్థ్యాన్ని కొలి సాధనం మాత్రమే.. అదే మీ జీవితం కాదని గుర్తుంచుకోండి.. ఆల్ ది బెస్ట్..!**

-ఈనాడు డిజిటల్, తిరుపతి

# ఉన్నతవిద్యకు ఐర్లాండ్ పిలుస్తోంది

- ఇంజినీరింగ్.. డిగ్రీ విద్యార్థులకు ఆహ్వానం
- చదువు పూర్తయ్యాక రెండేళ్లు ఉండేందుకు అవకాశం

ఈనాడు, హైదరాబాద్

ఇంజినీరింగ్, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులను తమ దేశంలో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఐర్లాండ్ పిలుస్తోంది. ఐర్లాండ్ దేశం ప్రజాసేవ సంస్కరణ, డిజిటలైజేషన్ శాఖల మంత్రి జాక్ చాంబర్స్ నేతృత్వంలో ప్రతినిధి బృందం ఇటీవల జేఎన్‌టీయూ హైదరాబాద్‌ను సందర్శించింది. జేఎన్‌టీయూ పరిపాలనా విభాగం అధికారులు, ఆచార్యులు, విద్యార్థులతో మంత్రి జాక్, ప్రతినిధులు మాట్లాడారు. తమ దేశంలో ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు అక్కడే అంకుర సంస్థలను ప్రారంభించేందుకు ప్రోత్సాహమందిస్తామంటూ తెలిపారు.

## అమెరికా పరిస్థితుల నేపథ్యంలో..

అమెరికాలో ఇంజినీరింగ్, ఉన్నత విద్యకు ప్రస్తుత పరిస్థితులు అనుకూలించకపోవడంతో దక్షిణాది రాష్ట్రాల నుంచి ఏటా అమెరికాకు వెళ్తున్న విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఈ నేపథ్యంలో ఐర్లాండ్ దేశం తమ విద్యాసంస్థల్లో విదేశీ విద్యార్థులు చదువుకునేందుకు, వాణిజ్య బంధాలను పెంచుకునేందుకు నిర్ణయించింది. అందుకే రెండు నెలల్లో ముగ్గురు ఐరిష్ మంత్రులు భారత్‌లో పర్యటించారు. దీంతో పాటు భారత్, ఐర్లాండ్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు విద్యా భాగస్వామ్యాలను కొనసాగించనుంది. 30 ఏళ్లలో లక్షమంది భారతీయులు అక్కడ స్థిరపడడంతో పాటు.. అక్కడి సంస్థల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారు గుర్తుచేస్తున్నారు.

## ఉపకారవేతనాలు.. ప్రోత్సాహకాలు..

ఉన్నతవిద్యను అభ్యసించే విద్యార్థులకు ఐర్లాండ్ ప్రభుత్వం ప్రామాణిక రుసుం నిర్ధారించింది. ఇక్కడి విద్యార్థులకు ఇంజినీరింగ్, డిగ్రీలో మార్కుల ఆధారంగా ఉపకారవేతనాలను ఐరిష్ ప్రభుత్వం అందిస్తోంది. పోస్ట్‌గ్రాడ్యుయేట్ వీసా ఉన్న విద్యార్థులు ఐర్లాండ్‌లో వివిధ సంస్థల్లో ఇంటర్న్‌షిప్ చేసేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశాలున్నాయి. ఇంతే కాదు.. విద్యార్థుల ట్యూషన్ ఫీజులు సరళంగా ఉండనున్నాయి. ఇంటర్న్‌షిప్‌లు పొందిన వారు ఆయా సంస్థల్లోనే ఉద్యోగాలు చేసేందుకు అవకాశముంది. రెండేళ్ల పాటు ఉపాధి అవకాశాలు వెతుక్కునేందుకు వెసులుబాటు ఉంది.

## ఇతర దేశాలతో పోలిస్తే మేలే

అమెరికా, ఐరోపా, జపాన్, జర్మనీ దేశాలతో పోలిస్తే ఐర్లాండ్‌లో ఉన్నత విద్యను అభ్యసించడం ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు మేలే. విదేశాల్లో ఎంఎస్ చదివేందుకు వెళ్లే మన విద్యార్థులు తప్పనిసరిగా స్థానిక భాషను నేర్చుకోవాలి. తమ దేశంలో ఇంజినీరింగ్, డిగ్రీలో ఎంఎస్ చదివేందుకు వచ్చే వారు ఇంగ్లిష్ నేర్చుకుంటే సరిపోతుందని ఐరిష్ ప్రభుత్వ మంత్రి జాక్ చాంబర్స్ చెప్పడాన్ని మన విద్యార్థులు గమనించాలి.

– జి.నరసింహారెడ్డి, ప్రిన్సిపల్, జేఎన్‌టీయూ

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

# వర్సిటీల్లో భారీగా ఖాళీలు

- 2,125 అధ్యాపక పోస్టులు ఖాళీ
- పడిపోతున్న వర్సిటీల ప్రమాణాలు
- పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్
- ఆగ్రహం వ్యక్తంచేస్తున్న విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ) : ఉస్మానియా యూనివర్సిటీ మొదలు జేఎన్‌టీయూ వరకు అన్ని యూనివర్సిటీల్లో నాణ్యమైన విద్య కొరవడుతున్నది. పరిశోధనలు పడకేస్తున్నాయి. వర్సిటీల్లో భారీగా ఖాళీలు పేరుకుపోవడమే అందుకు కారణం. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) మార్గదర్శకాల ప్రకారం యూనివర్సిటీల్లో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వంటి కీలక పోస్టులతోపాటు డిపార్ట్‌మెంట్లవారీగా టీచింగ్ పోస్టులు తప్పకుండా భర్తీ చేయాలి. కానీ అన్ని యూనివర్సిటీలు యూజీసీ మార్గదర్శకాలను విస్మరిస్తున్నాయి. అందుకు కాంగ్రెస్ సర్కార్‌నే దోషి అంటూ.. పలు వర్సిటీల వైస్ చాన్స్‌లర్లు, మాజీ వైస్ చాన్స్‌లర్లు, సీనియర్ ప్రొఫెసర్లు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత వర్సిటీలకు ఆయువుపట్టైన అధ్యాపక పోస్టులు భర్తీ చేయలేదు. పరిశోధనలు చేసే విద్యార్థులకు సబ్జెక్టులవారీగా గైడ్ల(సీనియర్ ప్రొఫెసర్ల) కొరత తీవ్రంగా ఉంది. దీంతో పరిశోధనలు ముందుకు సాగడం లేదు. మరోపక్క వర్సిటీల అభివృద్ధి కోసం నిధులు ఇస్తామన్న హామీలను కాంగ్రెస్ సర్కార్ విస్మరించిందని అధికారులతోపాటు విద్యార్థి, అధ్యాపక సంఘాల నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి సీఎం రేవంత్ ఇస్తానన్న రూ.1,000 కోట్లల్లో ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రాలేదు అని, పైగా ఆయా బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల కింద ఉన్న నిధులను సర్కార్ కాజేయాలని చూస్తుందని వాపోతున్నారు. సంబంధించిన నిధులు ఎన్ని ఉన్నాయో? ఆ లెక్క చెప్పాలని సర్కార్ వీసీలను ఆదేశించినట్టు సమాచారం.

## వర్సిటీల్లో ప్రస్తుత ఖాళీలు

11 యూనివర్సిటీల్లో కలిపి ఇప్పటివరకు మొత్తం 2,878 పోస్టులు మంజూరు చేశారు. వాటిలో 753 పోస్టుల్లో అధ్యాపకులను నియమించగా, దాదాపు 2,125పైగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో కాంట్రాక్ట్, గెస్టు, పార్టుటైమ్ అధ్యాపకులతోనే విద్యాబోధన చేపడుతున్నారు. ఓయూలోనే ఖాళీలు అధికంగా ఉన్నాయి . ఈ వర్సిటీలో ప్రస్తుతం 936 పోస్టులు ఖాళీగా ఉంటే, కాకతీయలో 332, జేఎన్‌టీయూలో 266, ఆర్జీయూకేటీలో 127, పాలమూరులో 117 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో విద్యాబోధన కుంటుపడుతున్నదని అధ్యాపకులు, విద్యార్థులు వాపోతున్నారు.

శుక్రవారం । 27 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com



# పార్ట్‌టైం అధ్యాపకులతోనే పాఠాలు!

- ఓయూలో పీహెచ్‌డీ గైడ్‌షిప్ ప్రొఫెసర్ల కొరత
- ప్రవేశాల్లో నియామకాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం



**ఉస్మానియా యూనివర్సిటీ:** ఓయూలో అధ్యాపక ఖాళీలను ఏటా పార్ట్‌టైం లెక్చరర్ల (పీటీఎల్స్) భర్తీతోనే సరి పెడుతున్నారు. కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకులు కేవలం బోధనకు మాత్రమే అర్హులు. పర్మనెంట్ అధ్యాపకులకు మాత్రమే పీహెచ్‌డీ గైడ్‌షిప్ ఉన్నందున పరిశోధక విద్యార్థుల సంఖ్య 5 వేల నుంచి వేయికి పడిపోయింది. ఓయూలో 14 ఏళ్లుగా నియామకాలు చేపట్టకపోవడంతో రిటైర్మెంట్లతో పర్మనెంట్ అధ్యాపకుల సంఖ్య 1300 నుంచి 362కు తగ్గింది. దీంతో పీహెచ్‌డీ గైడ్‌షిప్ (పర్యవేక్షులు)కు తీవ్రమైన అధ్యాపకుల కొరత ఏర్పడింది. అధ్యాపకుల కొరతతో పీహెచ్‌డీ ప్రవేశాలకు రెండేళ్లుగా ఆలస్యమవుతుంది. ఓయూలో అధ్యాపకుల పరిస్థితి తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం నియామకాలు చేపట్టకుండా కాలయాపన చేస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### కాంట్రాక్టు, పార్ట్‌టైం వారే అధికం..

ఓయూలో పర్మనెంట్ అధ్యాపకుల సంఖ్య కన్నా కాంట్రాక్టు, పార్ట్‌టైం అధ్యాపకుల సంఖ్యే అధికంగా ఉంది. ఖాళీ అవుతున్న అధ్యాపకుల పోస్టుల్లో 2014 సంవత్సరం వరకు కాంట్రాక్టు అధ్యాపకులతో, ప్రస్తుతం పార్ట్‌టైం లెక్చరర్లతో భర్తీ చేస్తున్నారు. కాంట్రాక్టు అధ్యాపకులు 320 మంది ఉండగా పీటీఎల్స్ సంఖ్య 500కి చేరింది. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వర్సిటీల్లో 1200 కాంట్రాక్టు అధ్యాపకులు, 900 పీటీఎల్స్ ఉన్నట్లు తెలంగాణ వర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుల డా.పరుశురామ్ తెలిపారు. తక్కువ వేతనానికి కాంట్రాక్టు అధ్యాపకులు, పీటీఎల్స్ వస్తునందున పర్మనెంట్ అధ్యాపకుల నియామకాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. పీటీఎల్స్, కాంట్రాక్టు అధ్యాపకులకు పీహెచ్‌డీ గైడ్‌షిప్ లేకపోవడంతో వర్సిటీలో పరిశోధనలు పడకేశాయి.

### వేతన భారంతోనే బ్రేక్

వేతన భారంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఓయూలో పర్మనెంట్ అధ్యాపక ఉద్యోగాలను భర్తీ చేయడం లేదు. ప్రస్తుతం ప్రతి నెల ఓయూ ఉద్యోగుల వేతనం, విశ్రాంత ఉద్యోగుల పింఛన్లకు రూ.50 కోట్లను చెల్లిస్తున్నారు. ఖాళీగా ఉన్న పర్మనెంట్ అధ్యాపక నియామకాలు చేపడితే నెలకు వేతనాలకు సుమారు రూ.100 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. యూజీసీ 2016 అమలు చేసిన 7వ పే కమిషన్ ప్రకారం పర్మనెంట్ అధ్యాపకులకు లక్షల్లో వేతనం చెల్లిస్తున్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.1.10 లక్షలు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు 1.80 లక్షలు, ప్రొఫెసర్‌కు రూ.3 లక్షలు, సీనియర్ ప్రొఫెసర్‌కు రూ.3.30 లక్షల వేతనాన్ని చెల్లిస్తున్నారు. పదేళ్లకు ఒకసారి పెరిగే పే కమిషన్‌తో ఈ ఏడాది (2026)లో అమలుకానున్న 8వ పే కమిషన్‌తో చేస్తే వర్సిటీల అధ్యాపకుల వేతనాల పెరుగుతాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై మరింత ఆర్థిక భారం పడే అవకాశం ఉన్నందున పర్మనెంట్ నియామకాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు.

శనివారం । 28 । ఫిబ్రవరి । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# నివేదికపై నిప్పులు!

- రాష్ట్ర విద్యా కమిషన్ నివేదికపై టీచర్లు, నిరుద్యోగ యువత నుంచి వ్యతిరేకత
- ఉపాధ్యాయులకు జీతాలెక్కువన్న వ్యాఖ్యపై నిరసన.. ఎప్ సెట్ ఎత్తివేయాలనడంపై వ్యతిరేకత
- కార్పొరేట్ కాలేజీలకు మేలు చేయడమేనన్న విమర్శలు.. క్షమాపణ చెప్పాలంటున్న టీచర్లు
- లేకుంటే ఆందోళనకు సిద్ధమంటూ హెచ్చరిక

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర విద్యా కమిషన్ నివేదిక అన్ని వర్గాల్లోనూ కలకలం రేపుతోంది. టీచర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నిరుద్యోగులుమండిపడుతుండగా, విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు. విద్యావిధాన రూపకల్పనకు విద్యా కమిషన్ ప్రభుత్వానికి కొన్ని సిఫార్సులు చేసింది. ఇందుకు సంబంధించిన నివేదికను గురువారం సీఎంకు సమర్పించింది. ఇందులోని వివరాలను కమిషన్ చైర్మన్ మురళి అదే రోజు మీడియాకు వెల్లడించారు. ఇందులో టీచర్లకు వేత నాలు ఎక్కువగా ఉన్నాయని, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షను ఎత్తివేయాలని, ఇంటర్ బోర్డు స్థాయిలోనూ పరీక్షలు ఉండాలని, టీచర్ల నియామక విధానం మార్చాలని పేర్కొన్నా రు. ఈ అంశాలన్నీ ఆయా వర్గాల్లో వ్యతిరేకతకు దారి తీశాయి.

## ఆ సిఫార్సులు ఎవరి కోసం?

విద్యా కమిషన్ సభ్యులు కొన్ని నెలలుగా వివిధ వర్గాలతో చర్చించారు. పలు జిల్లాలు తిరిగారు. విదేశాలకూ వెళ్లారు. ఈ నేపథ్యంలోనే నివేదిక రూపొందించినట్టు చెబుతున్నారు.




- ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి కేంద్ర స్థాయిలో జేఈఈ నిర్వహిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ఎప్ సెట్ చేపడుతున్నారు. విద్యా కమిషన్ రాష్ట్ర ఎప్‌సెట్‌ను ఎత్తివేయాలని సూచించింది. ఇంటర్ మార్కుల ఆధారంగానే ఇంజనీరింగ్ సీటు ఇవ్వాలని ప్రతిపాదించింది. గతంలో ఎంసెట్‌కు ఇంటర్ మార్కుల్లో 40 శాతం వెయిటేజీ తీసుకునేవారు. క్రమంగా దీనిని ఎత్తివేశారు. ఇంటర్ మార్కులే ప్రామాణికం కావడంతో కార్పొరేట్ కాలేజీ విద్యార్థులకు ఎక్కువ సీట్లు వస్తున్నాయి. అట్టడుగు మారుమూల విద్యార్థులు నష్టపోతున్నారు. అనేక అధ్యయనాల తర్వాత ఈ విధానాన్ని మార్చారు. ఇప్పుడు ఇంటర్ మార్కులను ప్రామాణికంగా తీసుకోవాలనే విధానంపై విద్యార్థులు మండిపడుతున్నారు. ఈ సిఫార్సులు కార్పొరేట్ కాలేజీలకు వత్తాసు పలికేలా ఉన్నాయని ఆరోపిస్తున్నారు. ఇంటర్‌లో రెండో ఏడాదే పరీక్షలు నిర్వహించాలనే సిఫార్సు కూడా కలకలం రేపింది. ఇది నాణ్యతను దెబ్బతీసే చర్యగా విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. కమిషన్ ఎదుట ఆందోళనకు విద్యార్థి సంఘాలు సిద్ధమవుతున్నాయి.
- టీచర్స్ నియామక ప్రక్రియపై సిఫార్సులూ గందరగోళానికి దారి తీస్తున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను డీఎడ్ అర్హతతో నియమిస్తారు. ఈ పోస్టులకూ బీఎడ్ అర్హత పెట్టాలన్న సిఫార్సులపై వ్యతిరేకత వస్తోంది.

## టీచర్స్ సంఘాల వ్యతిరేకత

- మార్కెట్ ప్రమాణాలతో టీచర్ల వేతనాలు ఎక్కువగా ఉన్నాయని విద్యా కమిషన్ వ్యాఖ్యానించడం దారుణమని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ అన్నారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని చెప్పారు.
- తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో గ్రామాల్లో స్కూళ్లను మూసివేసే దిశగా కమిషన్ సిఫార్సులున్నా యని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు మట్టపల్లి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి పటోళ్ల చంద్రశేఖర్ తెలిపారు.
- అసంబద్ధ నిర్ణయాలతో కూడిన సిఫార్సుల వెనుక ఏ శక్తులున్నాయో అన్న అనుమానం కలుగుతోందని, ఉపాధ్యాయులను చులకన చేసేలా సిఫార్సులున్నాయని ఆర్‌యూపీపీ టీఎస్ అధ్యక్షుడు సి జగదీశ్, ప్రధాన కార్యదర్శి ములుకనూరి శంకర్ అన్నారు.
- విద్యా కమిషన్ హద్దు మీరి వ్యవహరించిందని, టీచర్లకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థపై అధ్యయనం చేసే కనీస అర్హత కమిషన్ కోల్పోయిందన్నారు.

# విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలేరి?:హరీశ్‌రావు

- తెలంగాణ విద్యా భవిష్యత్తు మార్చే శక్తి ఈ కమిటీకి ఉందా అని ప్రశ్న




సాక్షి, హైదరాబాద్: విద్యావేత్తలు లేకుండా కమిటీ వేసి విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కు తుందని బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పాఠశాల, కాలేజీ, యూనివర్సిటీ స్థాయి లో విద్యార్థులకు పాఠాలు బోధించిన అనుభవం ఉన్న విద్యావేత్తలెవరూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో లేరన్నారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగాల్లో పనిచేసిన ఇద్దరు ప్రొఫెసర్లు మినహా విద్యా రంగంలో పీహెచ్‌డీ చేసిన వారు, సిలబస్ తయారీలో పాలుపంచుకున్న వారు, సైన్స్ సబ్జెక్టుపై పట్టు ఉన్న వారెవరూ ఈ కమిటీలో లేరని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిటీ చైర్మన్‌గా ఇంజనీరింగ్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని నియమించారన్నారు. పాలన అనుభవం ఉన్నత మాత్రాన పిల్లల మనస్తత్వం, పాఠాలు చెప్పే విధానం మీద పూర్తి అవగాహన ఉన్నట్లేనా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యా రంగం భవిష్యత్తును మార్చే అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందా అని సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, పిల్లల మనస్తత్వ నిపుణులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్‌కు వచ్చిందని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించేలా రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను హరీశ్‌రావు ఖండించారు.

నమస్తే తెలంగాణ
E-PAPER

# వర్సిటీలకు వంద రోజుల యాక్షన్ ప్లాన్


హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ వర్సిటీల్లో అకాడమిక్, రీసెర్చ్ ప్రమాణాల పెంపునకు సర్కార్ కొత్త దిశను నిర్దేశం చేసింది. అన్ని వర్సిటీలకు వంద రోజుల యాక్షన్‌ప్లాన్‌ను లక్ష్యంగా నిర్దేశించింది. బుధవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించిన వీసీల కాన్ఫరెన్స్‌లో ఈ వంద రోజుల యాక్షన్‌ప్లాన్‌పై చర్చించారు. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, సాంకేతిక, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ దోత్రే తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



సాక్షి

# వంద రోజుల కార్యాచరణ

- ఉన్నత విద్యలో ప్రవేశాలు పెంచడంపై సర్కారు దృష్టి
- ర్యాంకుల సాధనకు ప్రతి కాలేజీ చొరవ చూపేలా చేయాలి
- వీసీలకు విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా సూచన




**ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సమావేశమైన యోగితా రాణా, బాలకిష్టారెడ్డి, వీసీలు**

**సాక్షి, హైదరాబాద్:** ఉన్నత విద్యలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు కృషి చేయాలని విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అధికారులకు సూచించారు. ఈ దిశగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను ముందుకు తెచ్చారు. ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి నేతృత్వంలో బుధవారం ఉన్నత స్థాయి అధికారుల సమావేశం జరిగింది. పలు యూనివర్సిటీల వీసీలు కూడా పాల్గొన్నారు. డిగ్రీ కోర్సుల్లో తగ్గుతున్న ప్రవేశాలు, మధ్యలో విద్యను మానేస్తున్న విద్యార్థుల పరిస్థితి, నైపుణ్యం కొరత, కోర్సుల్లో కొత్తదనం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ లోపాలను అధిగమించే దిశగా వంద రోజుల్లో బృహత్తర కార్యాచరణకు ఏ విధంగా సిద్ధమవుతారో నివేదిక ఇవ్వాలని యోగితా రాణా కోరారు. నాణ్యత ప్రమాణాలకు గీటురాయిగా చెప్పుకునే జాతీయ ర్యాంకుల సాధనకు ప్రతి కాలేజీ చొరవ చూపేలా చూడాలని వీసీలకు సూచించారు. వంద రోజుల ప్రణాళికలో సమయ పాలన, ఉన్నత విద్యలో మంచి ఫలితాల సాధనకు చర్యలు, సంస్కరణలకు పెద్ద పీట వేయాలని చెప్పారు.

## డిజిటల్ విద్యకు ప్రాధాన్యం: బాలకిష్టారెడ్డి

వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని చోట్ల డిజిటల్ విద్యకు ప్రాధాన్యమివ్వాలని, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సూచించారు. యూనివర్సిటీలు పాలన సామర్థ్యం పెంచుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేట్లు ఉపాధి అవకాశాలు పెంచుకునే దిశగా నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలని కోరారు. సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన ఈ సందర్భంగా వంద రోజుల ఫ్రేమ్‌వర్క్‌ను వివరించారు. పారిశ్రామిక భాగస్వామ్యంతో ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేయాలని, ఏఐ ఆధారిత కేరీర్ ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలో లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఉమ్మడి గ్రాడ్యుయేట్ ప్రమాణాల రూపకల్పన, పరిశోధనా సౌకర్యాల ఏర్పాటు, అధ్యాపక శిక్షణ కార్యక్రమాలు, ఏకీకృత ఇంటర్న్‌షిప్ గ్రిడ్ ఏర్పాటు, పరిశోధన మిషన్ ఏర్పాటును ఇందులో చేర్చారు. కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ఎస్కే మహమూద్, పలు వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

# ప్రపంచస్థాయిలో పోటీ పడేలా ప్రభుత్వ ప్రోత్సాహం

- విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

విశ్వవిద్యాలయాలు విద్యాపరమైన శ్రేష్టతను, ప్రపంచస్థాయి పోటీతత్వాన్ని సాధించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా తెలిపారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అధ్యక్షతన బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రైజింగ్ తెలంగాణ - 2027, వికసిత్ భారత్ - 2047 లక్ష్యాలకు అనుగుణంగా వీటిని సాధించాలని సూచించారు. కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మాట్లాడుతూ ఉమ్మడి 100 రోజుల ఫ్రేమ్ వర్క్ ను వివరిచారు. ఫలితాల ఆధారిత విధానాన్ని అనుసరించాలని కోరారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఉన్నత విద్యను ఆలోచన స్థాయి నుంచి అమలు స్థాయికి తీసుకెళ్లడమే ప్రణాళిక ఉద్దేశమని తెలిపారు. సమావేశంలో ఈ కార్యాచరణ ప్రణాళికను మిషన్ మోడ్‌లో అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్-1 ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం, వైస్ చైర్మెన్-2 ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్‌తో పాటు వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు పాల్గొన్నారు.

# వర్సిటీల్లో క్వాలిటీ పెరగాల్సిందే..

○ వీసీల మీటింగ్‌లో
**విద్యా శాఖ సెక్రటరీ యోగితా రాణా, మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి**

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో యూనివర్సిటీల రూపురేఖలు మార్చేందుకు, చదువుల క్వాలిటీ పెంచేందుకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఫోకస్ పెట్టింది. దీనికి అనుగుణంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను తెరపైకి తెచ్చింది. బుధవారం హైదరాబాద్‌లో టీజీసీహెచ్ఈ ఆఫీసులో వీసీల సమావేశం జరిగింది. దీనికి కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, విద్యా శాఖ సెక్రటరీ యోగితా రాణా, కళాశాల విద్యా శాఖ సెక్రటరీ శ్రీదేవసేన తదితరులు పాల్గొని, వర్సిటీలకు దిశానిర్దేశం చేశారు. ముందుగా అన్ని యూనివర్సిటీలు తాము చేసే ప్లాన్‌ను ప్రజెంట్ చేశారు. ఈ సందర్భంగా యోగితా రాణా వంద రోజుల ప్లాన్‌పై వివరించారు. స్టూడెంట్లు ప్రపంచ స్థాయి కాంపిటీషన్‌ను తట్టుకునేలా ఉండాలని, అందుకే 'ఫ్యూచర్ రెడీ తెలంగాణ2047' లక్ష్యంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. దీని కోసం అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. కేవలం సిలబస్ పూర్తి చేయడం మాత్రమే కాదని, స్టూడెంట్లలో సబ్జెక్ట్ నాలెడ్జ్ పెరగాలని స్పష్టం చేశారు. ఈ 100 రోజుల ప్లాన్‌ను ఒక మిషన్ మోడ్‌లో అమలు చేయాలని ఆదేశించారు. పాత కాలం పద్ధతులు పక్కనబెట్టి, క్లాసుల్లో లేటెస్ట్ టెక్నాలజీ వాడాలని ఆమె సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్, హైబ్రిడ్ లెర్నింగ్ మెథడ్స్ వాడి పాఠాలు చెప్పాలని తెలిపారు. డిగ్రీ చదివే ప్రతి స్టూడెంట్ కచ్చితంగా ఇంటర్న్‌షిప్ చేసేలా 'యూనిఫైడ్ ఇంటర్న్‌షిప్ గ్రిడ్'ను




ఏర్పాటు చేయాలని, దీంతో చదువు అయిపోగానే సలభంగా జాబ్ వస్తుందని వెల్లడించారు..

**అడ్మిషన్లు పెంచాలి: బాలకిష్టారెడ్డి**

వచ్చే విద్యా సంవత్సరం నాటికి వర్సిటీల్లో అడ్మిషన్లు పెంచడం, స్టూడెంట్ల డ్రాపౌట్స్ తగ్గించడం పైనే ప్రధానంగా దృష్టి పెట్టామని టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. రీసెర్చ్ కోసం 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయడంతో పాటు కార్పొరేట్ కంపెనీల సాయం తీసుకునేలా ప్లాన్ చేస్తున్నామని చెప్పారు. అన్ని యూనివర్సిటీల్లో ఒకేసారి అడ్మిషన్లు.. పరీక్షలు ఉండేలా కామన్ క్యాలెండర్ అమలు చేయాలని నిర్ణయించారు.

# వర్సిటీల్లో ర్యాంకింగ్ మెరుగుదలకు

# 100 రోజుల ప్రణాళిక

## • ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు, నాణ్యత, ర్యాంకింగ్‌ల మెరుగుదలకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను మిషన్ మోడ్‌లో అమలు చేయాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ. బాల కిష్టారెడ్డి (టీజీసీహెచ్ఈ) నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు సమన్వయంతో పనిచేసి, 2026-27 విద్యా సంవత్సరానికి పూర్తి స్థాయి అకడమిక్, పరిపాలనా సన్నద్ధతను సాధించాలని టీజీసీహెచ్ఈ ఛైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నమోదు, విద్యార్థుల నిలకడ, విద్యా నాణ్యత, జాతీయ-అంతర్జాతీయ ర్యాంకింగ్‌ల మెరుగుదలకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రధాన లక్ష్యమన్నారు. ఉన్నత విద్యను ఆలోచన స్థాయి నుంచి అమలు స్థాయికి తీసుకువెళ్లడమే ఈ ప్రణాళిక ఉద్దేశమని స్పష్టం చేశారు.

# Review on 100-Day Action Plan for improving Enrolment

## Retention, Quality & Rankings in State Universities




**HYDERABAD**

Prof. V. Balakista Reddy, Chairman, Telangana Council of Higher Education (TGCHE), while welcoming the gathering at the Vice-Chancellors' Meeting elaborated on the 100-Day Action Plan for improving Enrolment, Retention, Quality & Rankings of Higher Education in Telangana. He emphasizedthe need for coordinated and time-bound action by universities to ensure complete academic and regulatory preparedness for the Academic Year 2026–27. He underscored that the initiative seeks to institutionalize strategic planning, strengthen quality assurance mechanisms, enhance infrastructure and digital readiness, and foster innovation with meaningful societal impact. Chairman further stated that the 100-Day Action Plan is intended to move higher education in Telangana "from intent to implementation," focusing on quality, relevance, governance efficiency, research output, and graduate employability. He called upon Vice-Chancellors to exercise strong academic leadership, ensure effective monitoring, and translate plans into measurable outcomes.

Dr. Yogita Rana, IAS, Secretary to Government, Education Department, Government of Telangana, given opening remarks and directions to the Vice-Chancellors of Telangana State Universities on implementation of the 100- Day Action Plan for Higher Education and to provide strategic direction for institutional development. She, emphasized the importance of time-bound, measurable, and result-oriented reforms in higher education. further underlined the Government's commitment to supporting universities in achieving academic excellence, administrative efficiency, and global competitiveness, in alignment with Rising Telangana 2047.

Smt. A. Sri Devasena, IAS, Commissioner for Collegiate and Technical Education, outlined the common 100-Day Framework aimed at ensuring academic, administrative, and regulatory preparedness across institutions. She emphasized a unified, outcome-driven approach to streamline key academic processes and enable a smooth start to the Academic Year 2026–27.

During the meeting, the Vice-Chancellors presented their respective 100 Days Action Plans, detailing institutional priorities, baseline status, proposed reforms, timelines, and expected outcomes. The presentations facilitated the sharing and explanation of best practices adopted by universities, including initiatives towards establishing Centres of Excellence. These deliberations were followed by in-depth discussions on common challenges, opportunities for collaboration, and the support required from the Government to ensure effective and time-bound implementation.

Further, Vice-Chancellors were encouraged to submit baseline institutional reports, align curricula with clearly defined learning outcomes, strengthen faculty capacity through participation in MOOCs and hybrid faculty development programmes, and adopt AI-enabled teaching-learning tools and digital pedagogies. They were also advised to participate in shared laboratory networks, undertake mission-mode research initiatives, and actively collaborate with industry through internships and apprenticeships. Universities were urged to strengthen Placement Cells as Career Excellence Centres by leveraging digital and AI-based tools to enhance student employability and global placement opportunities.

